వరంగల్ వార్త
వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు
గురువారం 3, ఏప్రిల్ 2025 | 16 పేజీలు



## లాఠీ చార్జిని ఖండిస్తూ మంత్రి ఇల్లు ముట్టడి



2లో..





2 లో..

## బూటకపు ఎన్‌కౌంటర్‌లు
# మానుకోవాలి

కామ్రేడ్ రేణుక, సుధీర్‌లను పట్టుకుని హతమార్చారు దండకారణ్య స్పెషల్ జోనల్ కమిటీ ప్రతినిధి వికల్ప్

జగనామ , ప్రభాతవార్త : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆపరేషన్ కగార్‌లో భాగంగా దండకారణ్యంలోని ఆదివాసీలపై ముప్పేట దాడి చేస్తున్నారని అమాయక ప్రజలను ఎన్‌కౌంటర్ చేసి ఎదురుకాల్పుల్లో హతమైనట్లు ప్రచారం చేస్తున్నారని జనవరి 25న కామ్రేడ్ సుధీర్‌ను, మార్చి 31న కామ్రేడ్ రేణుక నిరాయుధులుగా చేసి హత్య చేశారని దండకారణ్య స్పెషల్ జోనల్ కమిటీ ప్రతినిధి వికల్ప్ పేరిట పత్రికలకు విడుదల చేసిన లేఖలో పేర్కొన్నారు. దండేవాత, బీజాపూర్ జిల్లా సరిహద్దులోని ఇంద్రావతి నడిఒడ్డున మార్చి 31న జరిగిన ఎన్‌కౌంటర్‌లో దండకారణ్య స్పెషల్ జోనల్ కమిటీ సభ్యురాలు కామ్రేడ్ రేణుక అలియాస్ భాను, అలియాస్ చైతే ఎన్‌కౌంటర్‌లో చనిపోయారని పోలీసు ఉన్నతాధికారులు విడుదల చేసిన ప్రకటన అవాస్తవమని, నిజానికి రేణుక అనారోగ్య కారణంగా బైరంఘడ్ పోలీసుస్టేషన్ పరిధిలోని బెల్నార్ గ్రామంలో ఓ ఇంట్లో ఒంటరిగా ఉన్న విషయాన్ని తెలుసుకున్న భద్రతా బలగాలు తెల్లవారుజామున 4 గంటలకు చైతీ ఉన్న నివాసాన్ని చుట్టుముట్టి అదుపులోకి తీసుకున్నారని, ఆమెను తెలంగాణ - ఛత్తీస్‌ఘడ్ రాష్ట్రాలకు చెందిన ఇంటెలిజెన్స్ వర్గాలు 3 గంటల పాటు విచారించి మరుసటి రోజు ఉదయం ఇంద్రావతినది ఒడ్డుకు తీసుకుని వెళ్ళి ..



## ప్రజా సంక్షేమమే
# ప్రభుత్వ లక్ష్యం..

పేదలకు సన్నబియ్యం అందించడమే ప్రభుత్వ లక్ష్యం
పేద ప్రజలు లకు సంతోషకరమైన విషయం.
చల్వాయి, గోవిందరావుపేట, గ్రామాలలో సన్నబియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించిన మంత్రి.
రాష్ట్ర పంచాయితీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క.

గోవిందరావుపేట ప్రభాతవార్త : బుధవారం చల్వాయి, గోవిందరావుపేట, పసర గ్రామాలలో ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని, పేదలకు సన్నబియ్యం అందించడమే ప్రభుత్వ లక్ష్యమని, పేద ప్రజలకు సంతోషకరమైన విషయమని మంత్రి సీతక్క అన్నారు. రాష్ట్రంలోని ప్రతి నిరుపేద కుటుంబం కడుపు నిండా సన్న బియ్యంతో భోజనం చేయడం లక్ష్యంగా చేపట్టిన సన్న బియ్యం పథకాన్ని రాష్ట్ర పంచాయితీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క, జిల్లా కలెక్టర్ దివాకర టి ఎస్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవి చందర్ లతో కలిసి ప్రారంభించారు.

2 లో..

## మెడిక(క్రి)ల్ షాపులపై
# నిఘా కరువైందా..?



2 లో..

అధికారుల అండదండలతోనే మెడికల్ దందానా..!
ఒకవైపు మెడికల్ దందా.. మరోవైపు ఆర్ఎంపీల హవా..?
జిల్లాలోని మారుమూల ప్రాంతాల్లో ఆర్ఎంపీలే డాక్టర్లుగా చలమణీ
ఆర్ఎంపీల వద్దనే మెడికల్(మందులు),సూది బుడ్లా..?
వైద్యం, మందులు, సూదుల పేరుతో..వేలల్లో వసూళ్ళు..?
అసలు మెడికల్ దందా,ఆర్ఎంపీలకు సంభందం ఏమిటి..
జిల్లా డ్రగ్ అధికారులు తనిఖీలు, సూచనలు, చర్యలేవి ?
మెడికల్ దందాపై ఆందోళన చెందుతున్న ప్రజలు

నెల్లికుదురు, ఏప్రిల్ 2, ప్రభాతవార్త : మనిషి ప్రాణానికి వెల కట్టలేము, ప్రాణానికి మించింది లేదు, అందుకే మనిషి ప్రాణానికి ఇచ్చిన ప్రాముఖ్యత మరేదానికి ఇవ్వరు, అందుకు రోగం ప్రాణం మీదికి వచ్చిందంటే అది ఎంతైనా ఫరావలేదు, ఎంత ఖర్చైనా ఫరవాలేదు అంటారు తప్ప,ఈ మెడిసిన్క్ ఇంతా అవుతుందా..! అంతవుతుందా..? అనే ఆలోచనకు పోనేపోడు... సరిగ్గా ఇక్కడే మెడికల్ మాఫియాతో మెడికల్ షాపులు వారి ఇష్టానుసారంగా ధరలను వేస్తూ, అనంతరం అందులోనుండి కొంత డిస్కౌంట్ ఇస్తున్నట్లు చేస్తు రోగి మందులకోసం వచ్చినుండి డాక్టర్ల ప్రిస్క్రిప్షన్లు దానికి అనుగుణంగా మెడికల్ షాపుల్లో మందుల విక్రయాలలో పీల్చి పిప్పిచేస్తున్నాయని జిల్లాలోని సామాన్య ప్రజలనుండి ఆరోపనలు వస్తున్నాయి.

## గన్‌డౌన్‌కు
# మావోయిస్టులు సిద్ధం



2లో..

సానుకూల వాతావరణం కల్పించాలి
కాల్పుల విరమణకు విరామం ప్రకటిస్తాం..
బలగాలను బ్యారల్ కే పరిమితం చేయాలి
కొత్త క్యాంపుల నిర్మాణాలను నిలిపివేయాలి
కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించాలి
మావోయిస్టు కేంద్ర కమిటీ అధికార ప్రతినిధి అభయ్ పేరిట పత్రికలకు సంచలన లేఖ విడుదల

ములుగు క్రైమ్, (ప్రభాతవార్త ) : దండకారణ్యంలో మావోయిస్టుల ఏరివేత లక్ష్యంగా 15 నెలల కాలంలో కేంద్ర రాష్ట్ర బలగాలు విశృత కూబింగ్ చేస్తూ నక్సల్స్ ఏరివేత కు ఉపక్రమించాయి. 2026 మార్చి 30 కల్లా నక్సల్స్..

# లాఠీ చార్జిని ఖండిస్తూ మంత్రి ఇల్లు ముట్టడి

విద్యార్థి సంఘాల నాయకులకు, పోలీసులకు మధ్య తీవ్ర తోపులాట

విద్యార్థులను అక్రమంగా అరెస్టు చేసి సుబేదారి పోలీస్ స్టేషన్ కి తరలించి, నిర్బంధించిన పోలీసులు

రాష్ట్ర ప్రభుత్వం హెచ్.సి.యు. భూములను వేలం వేసే ఆలోచనను రాష్ట్రప్రభుత్వం విరమించుకోవాలి

**ప్రభాతవార్త, హన్మకొండ బ్యూరో :** బుధవారం ఉదయం హైదరాబాదులోని సెంట్రల్ యూనివర్సిటీ విద్యార్థుల పై పోలీసులు జరిపిన లాటి చార్జీలు నిరసిస్తూ కాకతీయ యూనివర్సిటీ విద్యార్థి సంఘాలు బుధవారం హనుమకొండ లోని రాంనగర్ లో గల మంత్రి కొండా సురేఖ ఇల్లు ముట్టడి చేశారు. పోలీసు వలయాన్ని ఛేదించుకొని విద్యార్థులు కొండా సురేఖ ఇంటి గేటు ముందు కూర్చొని రాష్ట్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా పెద్ద పెట్టున నినాదాలు చేశారు. ఈ క్రమంలో పోలీసులకు. విద్యార్థి సంఘ నాయకులకు తీవ్ర వాగ్వాదం తోపులాట జరిగింది. విద్యార్థులను పోలీసులు బలవంతంగా వ్యాన్లలో ఎక్కించి సుబేదారి పోలీస్ స్టేషన్ తరలించారు. ఈసందర్భంగా విద్యార్థి సంఘాల నాయకులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం హెచ్.సి.యు. విద్యార్థుల పట్ల కర్కశంగా, అత్యంత పాశవీకంగా వ్యవహరిస్తూ, అక్రమ లాఠీ చార్జీలకు పాల్పడిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యార్థులపై లాఠీ ఛార్జి కి పాల్పడిన పోలీసులను వెంటనే సస్పెండ్ చేయాలన్నారు. హెచ్.సి.యు. భూములను కార్పొరేట్, పెట్టుబడిదారులకు అప్పగించే చర్యలను రాష్ట్ర ప్రభుత్వం విరమించుకోవాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం హెచ్‌సియూలో చెట్లను నరికి వేస్తూ పర్యావరణాన్ని దెబ్బతీసే చర్యలను విరమించుకోవాలని అన్నారు. ప్రభుత్వ భూములను, విశ్వవిద్యాలయాల భూములను పరిరక్షించాల్సిన ప్రభుత్వమే వాటిని తెగ నమ్మాలని చూడటం కంచే చేను మేసిన చందంగా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం పునరాలోచన చేసి, భవిష్యత్ విద్యార్థుల ప్రయోజనాలకు, యూనివర్సిటీలో పరిశోధనల అభివృద్ధికి, నాణ్యమైన ప్రయోగశాలల నిర్మాణానికి ఉపయోగపడే భూములను వేలం వేసే పద్ధతులను విడనాడాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కాకతీయ యూనివర్సిటీ విద్యార్థి సంఘాల నాయకులు బి.నరసింహారావు (పి.డి.ఎస్.యు) భాషబోయిన సంతోష్ (ఏఐఎస్ఎఫ్)మొగిలి వెంకట్ రెడ్డి (పి.డి.ఎస్.యు), కే.శ్రావణ్ (డి.ఎస్.ఏ) మాలోత్ రాజేష్ (యుఎస్ఎఫ్ఐ) మద్రి మహేష్ (పి.డి.ఎస్.యు) మంద నరేష్ (ఏ.బి.ఎస్.ఫ్) ఎల్తూరి సాయికుమార్ (ఎస్.ఎస్. యు) కుమ్మరి శ్రీనాథ్ (ఎమ్.ఎస్.ఎఫ్), శివ నాస్తిక్ బిఎస్ఎఫ్, పాల్గొన్నారు. విద్యార్థి సంఘల నాయకుల అక్రమ అరెస్ట్ అయినవారిలో మొగిలి వెంకటరెడ్డి, బి నరసింహారావు, భాష బోయిన సంతోష్, మాలో రాజేష్, కే.శ్రావణ్, మద్రి మహేష్,కె. శ్రీనాథ్, ఇ.సాయి, వంశీ, శివ, సి.హెచ్. వినయ్ లను సుబేదారి పోలీస్ స్టేషన్లో అరెస్టు చేసి నిర్బంధించారు.






# బూటకపు ఎన్‌కౌంటర్‌లు మానుకోవాలి

మొదటిపేజీ తరువాయి

దారుణంగా హతమార్చి ఎన్‌కౌంటర్ అనే కట్టుకథ అల్లి అక్కడ ఇన్‌సాస్‌రైఫిల్, మందుగుండి సామాగ్రి, ఇతర వస్తువులను పెట్టి ఎన్‌కౌంటర్ కథ అల్లారని అన్నారు. కామ్రేడ్ గుమ్మడివెళ్ళి రేణుక జనగామ జిల్లా దేవరప్పుల మండలం కడివెండి గ్రామం కాగా... ఎల్ఎల్‌బీ పూర్తి చేసి తిరుపతిలో న్యాయవాది వృత్తిని సైతం చేపట్టి ఉద్యమం పట్ల ఆకర్షితురాలై పార్టీలో చేరారన్నారు. దాదాపు 35 యేండ్లు విప్లవోద్యమంలో పలు క్రియాశీలక పాత్రలు పోషించి పార్టీకు వెన్నుదన్నుగా ఉంటూ పీడిత ప్రజల కోసం పోరాడిన వీరవనిత అని కొనియాడారు. తాను కలలు కన్న సమాజ స్థాపనకు కట్టుపడి పనిచేసిన ఆమెకు విప్లవజోహార్లు అర్పిస్తున్నామని అన్నారు. అదేవిధంగా మార్చి 25న సీనియర్ కామ్రేడ్ ఇంద్రావరి ఏరియా కమిటీ సభ్యులు లంకేశ్వర సారయ్య అలియాస్ సుధీర్‌తో పాటు బొడ్గా గ్రామంలోని కొంతమంది గ్రామస్తులను అదుపులోకి తీసుకుని విచారించి విచారణ అనంతరం సుధీర్‌తో పాటు మరో ఇద్దరు గ్రామస్తులను ఎన్‌కౌంటర్ చేశారని పోలీసులు ప్రకటన విడుదల చేశారని అన్నారు. ఈ ఎన్‌కౌంటర్ సైతం బూటకం అని, చనిపోయిన సుధీర్‌పై రూ.25 లక్షల రివార్డు ఉన్నట్లు పోలీసులు తప్పుడు కథనాన్ని ప్రజలకు చేరవేసారని, నిజానికి కామ్రేడ్ సుధీర్ ఇంద్రావతి ప్రాంతానికి జనతన సర్కార్‌కు గురీజగా బాధ్యతలు నిర్వహిస్తున్నాడని, అనారోగ్య కారణాలతో స్థానిక కార్మికుల సహకారంతో కొద్ది రోజులుగా అక్కడే ఉంటున్నాడని పేర్కొన్నారు. 2025 జనవరి నుంచి ఇప్పటి వరకు అమరులైన సహచరులందరికి దండకారణ్య స్పెషల్ జోనల్ కమిటీ వినయపూర్వకంగా నివాళులు అర్పిస్తుందని, విప్లవకారుల త్యాగాలు వృధా కావని అన్నారు. దండకారణ్యంలో తీవ్రమైన అణచివేత కారణంగా అక్కడ జరుగుతున్న విషయాలను ప్రజలకు చేరవేయడంలో కొంత ఆలస్యం జరుగుతుందని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆపరేషన్ కగార్‌లో భాగంగా చేపడుతున్నా అణచివేతను తీవ్రంగా వ్యతిరేకించాలని దండకారణ్య స్పెషల్ జోనల్ కమిటీ ప్రతినిధి వికల్ప్ పేరిట పత్రికలకు పంపిన లేఖలో పేర్కొని ఉంది.

# మెడిక(కి)ల్ షాపులపై నిఘా కరువైందా..?

మొదటిపేజీ తరువాయి

ఈ క్రమంలో జిల్లాలోని డ్రగ్ అధికారులు సంబందిత ఫార్మసిస్టులు కాని సామాన్యులు సైతం మెడికల్‌షాప్‌ల నెలకొల్పుతు పుట్టగొడుగుల్లా మెడికల్ షాపులు నెలకొల్పుతుండటంతో మెడిక(కి)ల్ షాపులపై అధికారుల నిఘా కరువైందా..?లేదా అధికారుల అండదండలతోనే మెడికల్ దందానా..! అనే అనుమానాలు ప్రజలు మనస్సులో రేకత్తుతున్నాయి. మెడికల్ షాపుల్లో ఇష్టానుసారంగా వసుల్లకు పాల్పడుతున్నారని పలువురి నుండి ఆరోపనలు వెలువెత్తుతున్నాయి. మెడికల్‌షాపుకు వెళ్ళామంటే చాలు లోపాలను సరిచేయాల్సింది పోయి,వాటిని అడ్డంపెట్టుకుని అడ్డంగా తినేస్తున్నారని విమర్శిస్తున్నారు.ఇదే అదునుగా భావించి మెడికల్‌షాపుల నిర్వాహాకులు నాసిరకం మందులు,అనుమతి లేని చివరకు కిరాణం షాపుల్లో మందుల విక్రయాలు,ప్రిస్కిప్షన్ లేకుండానే లాభాపేక్షతో మందుల అమ్మకాలు చేస్తున్నారని ప్రజారోగ్యాన్ని ప్రమాదంలోకి నెట్టెస్తున్నారని ప్రజల్లో చర్చనీయాంశంగా మారింది.ఇంత తతంగం జరుగుతున్నా సంబందిత అధికారులు నిఘా నేత్రాన్ని తెరువరా..! అని సూచిస్తున్నారు. నాణానికి ఓ వైపు ఇలా ఉంటే మరోవైపు జిల్లాలోని మారుమూల ప్రాంతాలు,తండాలతో జిల్లాలోని వివిద మండలంల్లో సైతం అర్ఎంపిలు అంటే ప్రథమ చికిత్స కేంద్రాలు అనే విషయాన్ని మర్చి పోయి తాము డాక్టర్లు అనే రీతిలో వైద్యం చేస్తు చివరకు వికటించే స్దితిలో మరొచోటకు పంపుతూ రొగికి ఏమి చేయాలో తెలియని పరిస్దితికి నెట్టివేస్తున్నారని, ఒక వేళ వైద్యం ఫలిస్తే తన వద్దనే ఉన్న మందులు, సూదులను ఇస్తు రూ.వేలల్లో రొగి నుండి వసులు చేస్తున్నారని, అసలు చికిత్స అందించి,వైద్యం చేయడానికి అర్ఎంపిలకు అనుమతి ఇస్తున్నది ఎవ్వరు,అధికారులేనా.. అధికారులు అండదండలతోనే అటు మెడికల్ దందా, ఇటు అర్ఎంపిలు డాక్టర్లుగా చలామణి అవుతున్నారా, అర్ఎంపిల మందులకు, మెడికల్‌షాపుల లింకేమిటీ అమందులను అక్కడే కొనాలా అనే సందిగ్దదంలో పడి ఐనప్పటికి నేను ఆరోగ్యంగా ఉండాలి అనే భయంతో ఇవన్నీ కొనాల్సి వస్తుందని పలువురు ఖరీదైన చికిత్సతీసుకొలేని సామాన్య ప్రజలు మనోవేదన చెందుతున్నారు. ప్రభుత్వం ప్రజా సంక్షేమం కోసం పాటుపడ్తుంది.అందుకు సంబందించిన అధికారులు ప్రజా రక్షణకొరకు నిఘా ఏర్పాటు చేయాలని, ముఖ్యంగా తండాలు,మారుమూల గ్రామాల్లో కిరాణం షాపుల్లో దొరుకుతున్న మందులకు బాద్యులేవ్వరని ప్రజలు ప్రశ్నిస్తున్నారు.జిల్లా వైద్యం వ్యాపారం లాగ మారిందని,మెడికల్ దందాను,అర్ఎంపిల ఆర్దిక జోరును నియంత్రించి,పేరుకే పల్లె దవాఖానలు కాకుండా పూర్తిస్దాయిలో సిబ్బంది హాజరయ్యేలా చర్యలు తీసుకుని,ప్రజలకు పల్లెదావఖానాలపై విశ్వాసం పెరిగి పల్లె దావాఖానలకు స్వచ్ఛంధంగా వచ్చే విధంగా చికిత్స అందించే విదంగా అధికారులు చొరువ చూపాలని జిల్లా ప్రజలు కొరుతున్నారు.

# గన్‌డౌన్‌కు మావోయిస్టులు సిద్ధం

మొదటిపేజీ తరువాయి

రహిత భారత్ ను చూస్తామని కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా ప్రకటించిన విషయం విదితమే.హోంశాఖ అదేశాలతో నక్సల్స్ ఏరివేతకు భద్రతా బలగాలు మరింత దూకుడును ప్రదర్శిస్తున్నాయి. ఈ క్రమంలో ప్రభుత్వంతో చర్చలకు తాము సిద్దమే అని సానుకూల వాతావరణం కల్పిస్తే కాల్పుల విరమణ ప్రకటిస్తామని మావోయిస్టు కేంద్ర కమిటీ అధికార ప్రతినిధి అభయ్ పేరిట పత్రికలకు సంచలన లేఖ విడుదల చేసారు.వాస్తవానికి లేఖ మార్చి 28 న విడుదల చేసినా కాస్తా ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది..

**-అభయ్ పేరిట విడుదలైన లేఖ సారాంశం..**

చత్తీస్‌గఢ్‌లో జరుగుతున్న యుద్ధాన్ని వెంటనే ఆపాలని కేంద్ర ప్రభుత్వం, మావోయిస్టు బేషరతుగా కాల్పు లవిరమణ ప్రకటించి శాంతి చర్చలు జరపాలని అనే అంశంపై మార్చి 24న హైదరాబాద్ లో శాంతి చర్చల కమిటీ రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించింది.ఈనాటి పరిస్థితిలో శాంతి చర్చల కమిటీ ఏర్పాటును శాంతి కోసం రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించడాన్ని మేము స్వాగతిస్తున్నామని శాంతి చర్చల పట్ల మా వైఖరిని తెలియజేస్తున్నామని అన్నారు.

**-చర్చలపై గతంలోనే స్పందించాం**

2024 జనవరిలో బీజేపీ కేంద్ర ప్రభుత్వం, విప్లవోద్యమ రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి ఖికగార్ఖి పేరుతో విప్లవోద్యమ ప్రభావిత రాష్ట్రాల ప్రజలపై ప్రతిఘాతక యుద్ధాన్ని ప్రారంభించాయి. ఆ సమయంలో ప్రజల్ని మోసగించడానికి ఛత్తీస్ గఢ్ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి హోంమంత్రి విజయ్ శర్మ ఖిమా ప్రభుత్వం మావోయిస్టులతో చర్చలు జరపడానికి సిద్ధమే మావోయిస్టులు చర్చలకు రావాలిఖి అని పదే పదే ప్రకటనలు చేసాడు.ఆ సందర్భంగా మా పార్టీ దండకారణ్య స్పెషల్ జోనల్ కమిటీ మీడియా ప్రతినిధి కామ్రేడ్ వికల్ప్ రెండు సార్లు మా పార్టీ శాంతి చర్చలకు సిద్ధమేనని తెలియజేసాడు. శాంతి చర్చల కోసం సానుకూల వాతావరణాన్ని ఏర్పాటు చేయడం కోసం ఖికగార్ఖి పేరుతో ఆదివాసీ ప్రజానీకంపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేస్తున్న హత్యాకాండను నిలిపివేయాలని, బస్తర్ ప్రాంతంలో మోహరించిన కేంద్ర, రాష్ట్ర ప్రభు త్వసాయుధ బలగాలను బ్యారక్ లకే పరిమితం చేయాలని, సాయుధ బలగాల కొత్త క్యాంపుల ఏర్పాటును నిలిపివేయాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు ప్రతిపాదన చేసాడు. ఈ ప్రతిపాదన పట్ల స్పందించకుండా, జవాబు ఇవ్వకుండా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గత 15 నెలలుగా విప్లవోద్యమ ప్రభావి తరాష్ట్రాలన్నింటా, ముఖ్యంగా ఛత్తీస్ గఢ్ లో ప్రతిఘాతక ఖికగార్ఖి యుద్ధాన్ని తీవ్రంగా కొనసాగిస్తున్నాయి.

ఈ యుద్ధంలో దేశవ్యాప్తంగా ఇప్పటివరకు 400కు పైబడిన సంఖ్యలో మా పార్టీ నాయకులను, కార్యకర్తలను, ప్రజా విముక్తి గెరిల్లా సైన్యానికి చెందిన వివిధ స్థాయి లకమాండర్లు సభ్యులను, సాధారణ ఆదివాసీ ప్రజానీకాన్ని హత్య చేసాయి. ఇందులో అధిక సంఖ్యలో సాధారణ ఆదివాసీ ప్రజలు హ త్యచేయబడ్డారు. విప్లవోద్యమ ప్రాంతాల్లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సాయుధ బలగాలు వేలాది మందిని అరెస్టులు చేసి అక్రమ కేసులు బనాయించి జైళ్లపాలు చేసారని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పథకం ప్రకారమే సాధారణ ప్రజానీకాన్ని హత్య చేస్తున్నాయి. చుట్టివేసి చంపివేసే (కార్టన్ అండ్ కిల్) ఆపరేషన్లలో చిక్కుకుంటున్న మా పార్టీకి, పీ.ఎల్.జీ.ఏ.కు చెందిన నిరాయుధ సభ్యులను, గాయపడి శత్రు సాయుధ బలగాలకు చిక్కిన సభ్యులను అమానవీ యచిత్రహింసలకు గురిచేసి హత్య చేస్తున్నాయి. మహిళా కామ్రేడ్స్ ను సామూహిక అత్యాచారాలు చేసి హత్య చేస్తున్నాయి. అందుకే ఈ యుద్ధాన్ని నరసంహారం (జీనోసైడ్) అంటున్నాం.

ఈ యుద్ధంలో కేంద్ర ప్రభుత్వం కమాండో బలగాల ముసుగులో భారత సైన్యాన్ని మోహరించింది. విప్లవోద్యమ ప్రాంతాన్ని కల్లోలిత ప్రాంతంగా ప్రకటించకుండానే అంతర్గత భద్రత కోసం సైన్యాన్ని ఉపయోగించడం రాజ్యాంగ వ్యతిరేకం. కల్లోలి తప్రాంతాలుగా ప్రకటించి గానీ, ప్రకటించక గానీ స్వంత దేశ ప్రజలపై సైన్యాన్ని ఉపయోగించడం రాజ్యాంగపు మోలిక భావనలకే వ్యతిరేకం అన్నారు. మతమైనారిటీలపై వివక్షతను రాజ్యాంగబద్దం చేస్తుంది. సమాఖ్య వ్యవస్థను నాశనం చేసి నియంతృత్వ కేం ద్రప్రభుత్వాన్ని (ఆటోక్రటిక్ యూనిటరీ స్టేట్ ను) నిర్మిస్తుంది. విప్లవోద్యమ ప్రాంతాల్లో ఆదివాసీ యువతి యువకులను సాయుధ బలగాల్లో భర్తీ చేసుకుని వారిచేతనే ఆదివాసులను హత్యలు చేయిస్తున్నాయి ఇది ఎంతవరకు న్యాయం అన్నారు. ఈ స్థితిలో ప్రజల ప్రయోజనాల కోసం మేము ఎప్పుడైనా శాంతి చర్చలకు సిద్ధమే. అందుకే శాంతి చర్చల కోసం సానుకూల వాతావరణాన్ని ఏర్పాటు చేయాలని ఈ సందర్భంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ముందు ప్రతిపాదన చేస్తున్నాం. అందుకోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కగార్ పేరుతో ఛత్తీస్ గఢ్, మహారాష్ట్ర (గడ్చిరోలీ), ఒడిశా, ఝార్ఖండ్, మధ్యప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో చేస్తున్న హత్యకాండలను, నరసంహారాన్ని (జీనోసైడ్)ను నిలిపివేయాలని, సాయుధ బలగాల కొత్త క్యాంపుల ఏర్పాటును ఆపివేయాలని ప్రతిపాదిస్తున్నాం.

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఈ ప్రతిపాదనలపై సానుకూలంగా స్పందిస్తే మేం తక్షణమే కాల్పుల విరమణ ప్రకటిస్తాం. మేము చేస్తున్న ఈ ప్రతిపాదనల ఆధారంగా శాంతి చర్చల కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై ఒత్తిడి తీసుక రావాలని శాంతి చర్చల కమిటీకి, దేశంలోని ప్రజాపక్ష మేధావులకు, రచయితలకు, ప్రింట్, ఎలక్ట్రానిక్, డిజిటల్ మీడియా జర్నలిస్టులకు, హక్కుల సంఘాలకు, ఆదివాసీ, దళి తసంఘాలకు, విద్యార్థియువజనులకు, పర్యావరణ కార్యకర్తలకు తదితరులందరికీ విజ్ఞప్తి చేస్తున్నాం. శాంతి చర్చల కోసం కేంద్ర, రా ష్ట్రప్రభుత్వాలపై ఒత్తిడి తెచ్చేలా దేశవ్యాప్తంగా అన్ని పట్టణాల్లో గ్రామాల్లో యూనివర్సిటీల్లో ప్రచారం నిర్వహించాలని అభయ్ పేరిట పత్రికలు విడుదలైన లేఖలో పేర్కొని ఉంది.

# ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం..

మొదటిపేజీ తరువాయి

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, మండలంలో ఉన్న రేషన్ షాపుల ద్వారా తెల్ల రేషన్ కార్డు ఉన్న లబ్ధిదారులకు సన్నబియ్యం అందజేయడం జరుగుతుందన్నారు. తెల్ల రేషన్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరికి సన్న బియ్యం పంపిణీ చేస్తామని ఆమె తెలిపారు. అదేవిధంగాపసర నాగారంలో జిల్లా కలెక్టర్ దివాకర టి, ఎస్. సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డి, సి, ఎస్, ఓ. షా ఫైజల్ హుస్సేని, డి,ఎం, డి,సి, ఎస్, ఓ రాంపతి, తహసిల్దార్ సృజన్ కుమార్, ఎంపీడీవో ప్రవీణ్ కుమార్, ఎంపీ ఓ శరత్ బాబు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పాలడుగు వెంకటకృష్ణ, పిఎసిఎస్ చైర్మన్ పన్నాల ఎల్లారెడ్డి, చింత క్రాంతి, జెట్టి సోమయ్య,కొంపెల్లి శ్రీనివాస్ రెడ్డి, గణపాక సుధాకర్, కాడబోయిన రవి, చొప్పదండి వసంత, భూక్య సుమలత, ఏనుగు సునీత, బద్దం లింగారెడ్డి, గొంది కిరణ్, ముద్దబోయిన రమ, గొంది రోజా, పాయం నారాయణ,పంగ శ్రీను, దేపక కృష్ణ, ఎనమద్దినేని శ్రీనివాస్, రేషన్ డీలర్లు,తదితరులు పాల్గొన్నారు.

# హైటెక్ వ్యభిచార ముఠా గుట్టు రట్టు చేసిన టాస్క్ ఫోర్స్ పోలీసులు

**హన్మకొండ బ్యూరో.**

ఏప్రిల్ 2.ప్రభాత వార్త.

సుబేదారి పోలీస్ స్టేషన్ పరిధిలోనీ పోస్టల్ కాలనీ లో ఒక ఇంట్లో వ్యభిచారం నిర్వహిస్తున్న మహిళను మరియు విటుడులను ను టాస్క్ ఫోర్స్ మరియు సుబేదరి పోలీసులు సంయుక్తంగా మంగళ వారం రాత్రి రైడ్ నిర్వహించి పట్టుకొని అరెస్టు చేశారు. హనుమకొండ జిల్లా పోస్టల్ కాలని కి చెందిన ఒక మహిళ ఇల్లు కిరాయికి తీసుకొని ఇతర రాష్ట్రాల నుండి మహిళలను రప్పిచ్చి గత సంవత్సరం నుండి అత్యంత రహస్యంగా ఎవరికి అనుమానం రాకుండా సులభంగా డబ్బులు సంపాదిచలని వ్యభిచారం చేయిస్తుంది. ఈ క్రమంలో బంతిని అశోక్ తండ్రి: ఉపేందర్ వయస్సు. 35 కులం.గౌడ్. నివాసం .కోర్టు దగ్గర జనగాం .బుక్క కర్ణకార్ .తండ్రి యాదగిరి. వయస్సు 38 కులం.ముదిరాజ్ .నివాసం.గుండ్లగడ్డ జనగామ .వడ్లకొండ రమేష్ .తండ్రి.అంజయ్య.వయస్సు.34 నివాసం.మీదికొండ గ్రామం . ఘనపూర్ మండలం. జనగామ ,బొల్లి శ్రీనివాస్ తండ్రి.చంద్రయ్య వయస్సు .39 కులం. ముదిరాజ్ నివాసం. విష్ణుపూర్ ఖాజీపేట.ఇద్దరు మహిళతో ఒప్పందము కుదుర్చుకొని వ్యభిచారం చేస్తుండగా టాస్క్ ఫోర్స్ మరియు సుబేదారి పోలీసులు రైడ్ చేసి బాధిత మహిళలను కాపాడి, నిర్వాహకురాలు అయిన . తిమ్మాపురం లలిత భర్త లింగమూర్తి ,వయస్సు 45 సం.లు , కులం : వడ్రంగి .నివాసం. శోడశపల్లి గ్రామం



.వేలేరు మండలం.హన్మకొండ జిల్లా వాసిని తదుపరి విచారణ నిమిత్తం సుబేదారిపోలీసులకు అప్పగించడమైనది. వారి వద్ద సెల్ ఫోన్స్.5 నగదు2450 కండోమ్ పాకెట్స్ పోలీస్ లు సీజ్ చేశారు, ఎసిపి, టాస్క్ ఫోర్స్ వరంగల్ మాట్లాడుతూ ఎవరైనా ఆర్గనైజ్డ్ గా ఏర్పడి మహిళలతో వ్యభిచారం చేయించినట్లయితే చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోబడునని, ఇదే వృత్తిగా చేసుకొని రూములు తీసుకొని వ్యభిచారం చేస్తూ పదే పదే దొరికిన నిర్వాహకులపై పి డి చట్టము అమలు చేయబడునని హెచ్చరించినారు.హైటెక్ వ్యభిచార ముఠా గుట్టు రట్టు చేసినందుకు సార్ల రాజు, ఇన్స్పెక్టర్, భాను ప్రకాష్, ఆర్ ఎస్ ఐ మరియు మిగితా సిబ్బంది మహిళా ఏ ఎస్ ఐ రాజేశ్వరి కానిస్టేబుల్ సురేష్ ,సురేందర్ మరియు సాంబ రాజు లను టాస్కోర్స్ ఏసిపి మధుసూదన్ అభినందించారు.

# వలస కూలీల వాహనం బోల్తా.!

## ముగ్గురికి గాయాలు..

## ఆసుపత్రికి తరలింపు

భూపాలపల్లి రూరల్, ఏప్రిల్ 02, ప్రభాత వార్త:

అంతర్ రాష్ట్ర వలస కూలీలు వెళుతున్న తుఫాన్ వాహనం బోల్తా పడి ముగ్గురికి గాయాలయ్యాయి. ఈ ఘటన బుధవారం తెల్లవారుజామున చోటుచేసుకుంది స్థానికుల తెలిపిన వివరాలు ప్రకారం మధ్యప్రదేశ్ కు చెందిన వలస కూలీలు కొత్తగూడెంలో మిర్చి ఏరేందుకు వెళ్లి తిరిగి మధ్యప్రదేశ్ కు వెళ్తున్న గ్రామంలో మార్గం మధ్యలో కమలాపూర్ సమీపంలోని ఘట్టమొ వద్ద వాహనం అదుపుతప్పి ఒక్కసారిగా బోల్తా పడింది దీంతో ఆ వాహనంలో ఉన్న ముగ్గురు గాయాలు కాగా చికిత్స నిమిత్తం వంద పడగల ఆసుపత్రికి వారిని తరలించారు వారితోపాటు వాహనంలో మరో ఏడుగురు ఉన్నట్లు తెలిసింది వారంతా వారందరికీ స్వల్ప గాయాలయ్యాయి. విషయం తెలుసుకున్న పోలీసులు ఘటన స్థలాన్ని పరిశీలించి ప్రమాద పరిస్థితిని ఆరా తీసినట్లు తెలిసింది. వాహనం బోల్తా పడి ముగ్గురికి గాయాలయ్యాయి. ఈ ఘటన బుధవారం తెల్లవారుజామున చోటుచేసుకుంది స్థానికుల తెలిపిన వివరాలు ప్రకారం మధ్యప్రదేశ్ కు చెందిన వలస కూలీలు కొత్తగూడెంలో మిర్చి ఏరేందుకు వెళ్లి తిరిగి మధ్యప్రదేశ్ కు వెళ్తున్న గ్రామంలో మార్గం మధ్యలో కమలాపూర్



సమీపంలోని గట్టమ్మ వద్ద వాహనం అదుపుతప్పి ఒక్కసారిగా బోల్తా పడింది దీంతో ఆ వాహనంలో ఉన్న ముగ్గురు గాయాలు కాగా చికిత్స నిమిత్తం వంద పడకల ఆసుపత్రికి వారిని తరలించారు వారితోపాటు వాహనంలో మరో ఏడుగురు ఉన్నట్లు తెలిసింది వారంతా వారందరికీ స్వల్ప గాయాలయ్యాయి. విషయం తెలుసుకున్న పోలీసులు ఘటన స్థలాన్ని పరిశీలించి ప్రమాద పరిస్థితిని ఆరా తీసినట్లు తెలిసింది.

# తెలంగాణ రాష్ట్రంలో సన్నబియ్యం పథకం సహాసోపేతమైన నిర్ణయం

## -ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్‌రెడ్డి

సంగెం, ఏప్రిల్ 2, ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్రంలో సన్నబియ్యం పథకం అమలు చేయడం సహాసోపేతమైన నిర్ణయమని పరకాల నియోజకవర్గ ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్‌రెడ్డి అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రాష్ట్రంలో ప్రతి పేద కుటుంబానికి రేషన్‌షాపుల ద్వారా సన్నబియ్యం అందించాలనే ఉద్దేశంలో భాగంగా ఇటీవల సన్నబియ్యం పంపిణి కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా పరకాల నియోజకవర్గంలో ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్‌రెడ్డి అన్ని మండల గ్రామాల్లో సన్నబియ్యం పంపిణి కార్యక్రమం విస్తృతంగా ప్రారంభిస్తున్నారు. ఈ నేపథ్యంతో బుదవారం సంగెం మండల పరిధిలోని గవిచర్ల, మొంద్రాయి, పర్లారిగూడ, గ్రామాల్లో రేషన్ షాపుల వద్ద మండల తహసీల్దార్ వి.రాజ్‌కుమార్ ఆధ్వర్యంలో సన్నబియ్యం లబ్ధిదారులకు ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్‌రెడ్డి పంపిణి చేస్తూ ప్రారంభించారు. అనంతరం ఆయా గ్రామాల్లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం చేపట్టిన సన్నబియ్యం పథకం ఒక సహాసోపేతమైన నిర్ణయమని ధనిక వర్గాలు సన్నబియ్యం పేద వర్గాలు దొడ్డు బియ్యం తినడం అనే భావన లేకుండా ధనిక కుటుంబాలతో సమానంగా పేద కుటుంబాలు కూడా కడుపు నిండ సన్నబియ్యం తినాలనే మానవీయత దృక్పథంతో ఉచితంగా సన్నబియ్యం పథకం కాంగ్రెస్ ప్రజాప్రభుత్వం అమలు చేసిందని ఆయన అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రజల ఆర్థిక పరిస్థితిని బలోపేతం చేస్తాయని ఈ ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామిని దశల వారిగా అమలు చేస్తామని ఆరు గ్యారంటీలను సంపూర్తిగా అమలు చేసి తీరుతామని ఆయన అన్నారు. ఇందులో భాగంగానే ఉచిత బస్సు ప్రయాణం సన్నవడ్లకు 500 బోనస్ రైతులకు రుణమాఫీ, ఇందిరమ్మ ఇండ్లు రైతు భరోసా మహాలక్ష్మి పథకం, అదేవిధంగా వడ్డి లేని రుణాలు, రేషన్ కార్డులు అమలు చేసుకుంటూ వస్తున్నామని ఇంకా ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామిని దశల వారిగా అమలు చేస్తూ రాజీవ్ ఆరోగ్య శ్రీ పథకంలోని రూ.5లక్షల నుండి రూ.10లక్షలకు పెంచామని, ప్రతిపక్షల నోటి దూలను మూయిస్తామని ఆయన సందించారు. బిఆర్ఎస్ కుటుంబ పాలనలో ప్రజా సంక్షేమాల పేరుతో భారీగా అప్పులు చేసి దోచుకొని దాచుకున్నారని ఇప్పుడు రాష్ట్రము అప్పుల ఊబిలో కూరుకుపోవడంతో కాంగ్రెస్ ప్రభుత్వానికి కత్తిమీద సాములాగా ఉందన్నారు. ఎన్ని అడ్డంకులు ఎదురైనా తెలంగాణ రాష్ట్రాన్ని ఆర్థిక సంక్షేమం నుండి గట్టెక్కించి ప్రజలకు ఇచ్చిన ప్రతి హామిని అమలు చేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆయన తెలిపారు. పరకాల నియోజకవర్గానికి 3500 ఇండ్లు మంజూరి అయ్యాయని ఇందులో పార్టీల భేదాభిప్రాయాలు లేకుండా అరక్షత కలిగిన ప్రతి లబ్ధిదారుడికి ఇల్లు మంజూరి చేస్తామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సంగెం మండల తహసీల్దార్ బి.రాజ్‌కుమార్, ఎంపిడివో కే.రవీందర్, సంగెం మండల మాజీ ఎంపిటిసి కందకట్ల కళావతి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు చొల్లేటి మాధవరెడ్డి, ఎనుమాముల డైరెక్టర్ నాగరాజు, సొసైటి డైరెక్టర్ సోలగూడి భాస్కర్, కాంగ్రెస్ జిల్లా నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు మెట్టుపల్లి రమేష్, కే.నరహరి, కేశవులు, మాజీ ఎంపిటిసి సురేష్, సంపత్‌రెడ్డి, మాజీ సర్పంచ్ గూడ కుమారస్వామి, ఆయా గ్రామాల నాయకులు రేషన్ డీలర్లు పాల్గొన్నారు. అనంతరం మొంద్రాయి గ్రామంలో ప్రాథమిక ఉపకేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన వైద్యాధికారులకు పలు సూచనలు చేశారు. వైద్యాధికారులు ఎల్లప్పుడు అందుబాటులో ఉండాలని ఆయన సూచించారు.



# నేరాలు-దారుణాలు

# పోగొట్టుకున్న బంగారు గొలుసును బాధితురాలకు అందజేసిన సుబేదారి పోలీసులు

ప్రభాతవార్ద సుబేదారి:

.మంగళవారం రోజున సహేరా బేగం అను మహిళ గోకుల్ నగర్ హనుమకొండ లోని తన నివాసం నుండి ఉదయం 7 గంటల సమయంలో



నిత్య అవసరాల నిమిత్తం కిరాణం షాప్ కి వెళ్లి వస్తుండగా మార్గమధ్యంలో తన మెడలో ఉన్న 30 గ్రాముల బంగారు గొలుసు జార విడిచింది. తను ఇంటికి వెళ్లి చూసుకోగా మెడలో ఉన్న బంగారు గొలుసు కనిపించకపోయి సరికి సుబేదారి పోలీస్ స్టేషన్ కు చేరుకొని ఎస్ఐ సుమన్ గారికి దరఖాస్తు ఇవ్వగా క్రైమ్ కానిస్టేబుల్ మారేపల్లి.ప్రభాకర్ వెంటనే స్పందించి తను చాకచక్యంతో సహేరా బేగం పోగొట్టుకున్న 30 గ్రాముల బంగారు గొలుసును వెతికి సహారా బేగం కి అప్పగించినారు. సుబేదారి పోలీసులు చేసిన సహాయం మర్చిపోలేనని సంతోషం వ్యక్తం చేశారు.ఇట్టి విషయంలో ప్రత్యేక ప్రతిభ కనబరిచిన క్రైమ్ కానిస్టేబుల్ మారేపల్లి .ప్రభాకర్ ని అభినందించిన ఇన్స్పెక్టర్ పి సత్యనారాయణ రెడ్డి గారు.

# క్షుద్రపూజల కలకలం..

## కుంకుమ, పసుపు, నిమ్మకాయలతో పూజలు

## ఆందోళనలో విద్యార్థులు

ప్రభాతవార్త, వెంకటాపూర్(రామప్ప):

ఆకులు, కుంకుమ, పసుపు, నిమ్మకాయలతో క్షుద్రపూజలు చేసిన ఘటన ములుగు జిల్లా వెంకటాపూర్ మండల కేంద్రంలో చోటుచేసుకుంది. మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ముందు క్షుద్రపూజల ఆనవాళ్లు కలకలం రేపుతున్నాయి. పాఠశాలకు ఉన్న గేటు వద్ద గుర్తుతెలియని వ్యక్తులు మంగళవారం రాత్రి క్షుద్ర పూజలు చేసినట్లు తెలుస్తోంది. ఘటనా స్థలంలో పసుపు, కుంకుమ, ఆకులు, మిర్చి, నిమ్మకాయలు, తదితరాలతో పేర్చి పూజలు చేసి వదిలి పెట్టిన ఆనవాళ్లు తీవ్ర ఆందోళనకు గురి చేస్తున్నాయి. బుధవారం ఉదయంకల్లా క్షుద్రపూజల ఆనవాళ్లు ఉన్నాయి. ఉదయం పాఠశాల చుట్టుపక్కల ఉన్నవాళ్ళు ఈ పూజలను చూసి ఆందోళన చెందారు. గ్రామపంచాయతీ కార్మికులు వాటిని తొలగించారు. ఇలా మెయిన్ రోడ్డులో పాఠశాల ముందు క్షుద్ర పూజలు చేయడంపై గ్రామస్తులు పలు అనుమానాలు వ్యక్తం చేశారు. నిజంగానే కొందరు క్షుద్ర పూజలు చేశారా..? లేక ఆకతాయిల పనేనా..? అనేది గ్రామస్తులు చర్చించుకుంటున్నారు. ఇలాంటి క్షుద్రపూజలతో విద్యార్థులకు ఏదైనా జరిగితే పరిస్థితి ఏంటని, ఇలాంటి క్షుద్ర పూజలు గ్రామానికి అరిష్టం చేయడానికే ఎవరైనా ఇలా చేస్తున్నారా..? అని గ్రామస్తులు అనుమానాలు వ్యక్తం చేశారు. అధికారులు వెంటనే స్పందించి ఇలాంటి పనులకు పాల్పడిన వారిని గుర్తించి తగిన చర్యలు తీసుకోవాలని ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామస్తులు కోరుతున్నారు.



కాటారం వార్త

# డిగ్రీ కళాశాలలో మాదక ద్రవ్యాలపై అవగాహన గోడ పత్రిక ఆవిష్కరణ

## మాదక ద్రవ్యాల నిర్మూలన

## ప్రతి ఒక్కరి బాధ్యత

## ప్రిన్సిపల్ జన్ను విజయ కుమార్

మహాదేవపూర్, ఏప్రిల్ 2, ప్రభాతవార్త

మహాదేవపూర్ మండల కేంద్రంలోని స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల మహాదేవపూర్ లో యాంటీ డ్రగ్ కోఆర్డినేటర్ వేముల రమేష్ ఆధ్వర్యంలో మాదకద్రవ్యాల వాడకంపై అవగాహన కొరకు ప్రిన్సిపల్ చేతుల మీదుగా డిగ్రీ కళాశాలలో ఖిగోడ పత్రికఖి ఆవిష్కరణ చేయడం జరిగింది ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి కళాశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ఈ రోజుల్లో చిన్న, పెద్ద,పల్లె ,పట్టణం అనే తేడా లేకుండా అన్ని వర్గాల ప్రజలు మత్తు



పదార్థాలకు అలవాటు పడుతున్నారని, తద్వారా కుటుంబ వ్యవస్థ చిన్నాభిన్నమైపోతుందని తల్లిదండ్రులు మాదకద్రవ్యాలపై సరైన అవగాహన కలిగి తమ పిల్లలను ఎప్పటికప్పుడు గమనిస్తూ ఉండాలన్నారు. స్కూల్ స్థాయినుండి కళాశాల స్థాయి వరకు విద్యార్థులు మాదక ద్రవ్యాలైనటువంటి స్మోకింగ్, గంజాయి, వైట్ క్రిస్టల్, స్నేక్ బైట్, హుక్కా, డ్రింకింగ్ వంటి మత్తు పదార్థాలు వాడడం వలన వారి యొక్క బ్రెయిన్, గుండె,లివర్, కిడ్నీ, ఊపిరితిత్తుల పై ప్రభావం పడి తమ విలువైన జీవితాలను కోల్పోతున్నారన్నారు. కుటుంబాలు చిన్న బిన్నమైపోతున్నాయని ఇంతటి దుష్పరిణా మాలకు కారణమవుతున్న మత్తు పదార్థాలను నిర్మూలించడం అందరి బాధ్యత అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు డాక్టర్ డి. శ్రీనివాస్, డాక్టర్ పోరిక రాజు, శాఖమూరి రవీందర్, డాక్టర్ ఈ. మాధవి, డాక్టర్ టి రజిత, కే.మున్నయ్య, సిహెచ్ రాజేంద్ర, వంగపల్లి పరశురాములు, మాధురి, రమ్య. శ్రీధర్, వెంకటయ్య, రవీందర్ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# కర్ణవేదన మహోత్సవంలో పాల్గొన్న పుట్ట మధూకర్

మహాదేవపూర్, ఏప్రిల్ 2, ప్రభాతవార్త



మహాదేవపూర్ మండల కేంద్రంలోని పాగె రాజ్యలక్ష్మీ – అశోక్ కుమార్ ల పుత్రిక నిత్య కర్ణవేదన మహోత్సవంలో మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ పాల్గొని చిన్నారిని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో పుట్ట మధూకర్ తో పాటు బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు లింగంపల్లి శ్రీనివాసరావు, మాజీ సర్పంచ్ శ్రీపతి బాపు, మంథని డివిజన్ మహిళ అధ్యక్షురాలు కేదారి గీత, బిఆర్ఎస్ నాయకులు జక్కు రాకేష్, అంకారి ప్రకాష్, పెండ్యాల మనోహర్, కురతోట శ్రీహరి, పాల్గొన్నారు.

# బాధిత కుటుంబాలకు పుట్ట మధూకర్ పరామర్శ



కాటారం, ఏప్రిల్ 2, ప్రభాతవార్త

కాటారం మండలం దేవరాంపల్లి గ్రామంలో బండి మధునయ్య ఇటీవల మరణించగ వారి కుటుంబాన్ని, పరికిపల్లి గ్రామంలో ఇటీవల శస్త్ర చికిత్స చేసుకున్న కొలుగురి సమ్మయ్య ను పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్ అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా ఆదివారంపేట గ్రామంలో అనారోగ్యంతో బాధపడుతున్న రత్న రమేష్ రెడ్డి నీ పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. వారి వెంబిఆర్ఎస్ రాష్ట్ర యువజన నాయకులు జక్కు రాకేష్, టిఆర్ఎస్ కాటారం మండల ఇన్చార్జ్‌జోడు శ్రీనివాస్, రేగుల గూడెం మాజీ ఎంపీటీసీబండం రాజమణి, ముల్కలపల్లి శ్రీలక్ష్మి,కొండగొర్ల వెంకటస్వామి, గాలి సదువలి,చీమల వంశీ,బండం లక్ష్మారెడ్డి,మెడిగడ్డ దుర్గారావు,జాగిరి మహేష్,జాడి శ్రీశైలం,తూటి మనోహర్,బోర్లకుంట రాజయ్య,జిమ్ముడా వంశీ,జిముడ సమ్మయ్య,జిముడ బాపు,సోదారి తిరుమల,కుసుమ బాణయ్య,గంధం రాజేంద్రప్రసాద్,ముంత బాపు,దుర్గం రాజేష్, తదితరులు ఉన్నారు.

# పేదోడి కడుపు నిపేందుకే సన్నబియ్యం

తొర్రూరు,ఏప్రిల్ 02,ప్రభాతవార్త



తెలంగాణ రాష్ట్రంలో పేదోడి కడుపు నిపేందుకే రేవంత్ రెడ్డి ప్రభుత్వం సన్నబియ్యం పథకం ప్రవేశపెట్టిందని కాంగ్రెస్ యువజన నాయకులు పుప్పాల మధుకుమార్ అన్నారు.బుధవారం ఆయన మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో మొట్టమొదటిసారిగా అర్హులైన పేద ప్రజలందరికి సన్నబియ్యం పంపిణీ చేయడం చారిత్రాత్మకం అని అన్నారు.ఉగాది సందర్భంగా సన్నబియ్యం పంపిణీ చేయడం వలన రాష్ట్ర ప్రజలందరు హర్షం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు.పేదల కోసం,బడుగు బలహీన వర్గాల కోసం ఆలోచించేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని అన్నారు.ఒక్కొక్కరికి ఆరు కేజీల బియ్యం పంపిణీ

# బాధిత కుటుంబానికి సామగ్రి అందజేత

కాటారం, ఏప్రిల్ 2, ప్రభాతవార్త



ప్రమాదవశాత్తు జరిగిన అగ్నిప్రమాదంలో సర్వం కోల్పోయిన బాధిత కుటుంబానికి మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ బుధవారం చేయూతనందించారు. కాటారం మండలం దేవరాంపల్లి గ్రామానికి చెందిన జిముడ దుర్గక్క అనే మహిళకు చెందిన ఇల్లు అగ్నిప్రమాదానికి గురై కాలిపోయింది. ఈ ప్రమాదంలో సర్వం కోల్పోయిన బాధిత మహిళను మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ పరామర్శించి ఆమెకు నిత్యావసర సరుకులు, వంట సామగ్రి, 25కిలోల బియ్యం అందజేశారు. అధైర్యపడవద్దు అండగా ఉంటామని ఆమెకు భరోసా ఇచ్చారు. అలాగే స్థానిక తహశీల్దార్‌కు ఫోన్ చేసి అగ్ని ప్రమాదంలో సర్వం కోల్పోయిన దుర్గక్క కుటుంబానికి తక్షణ సాయం అందించాలని కోరారు. వారి వెంబిఆర్ఎస్ రాష్ట్ర యువజన నాయకులు జక్కు రాకేష్, టిఆర్ఎస్ కాటారం మండల ఇన్చార్జ్‌జోడు శ్రీనివాస్, రేగుల గూడెం మాజీ ఎంపీటీసీబండం రాజమణి, ముల్కలపల్లి శ్రీలక్ష్మి,కొండగొర్ల వెంకటస్వామి, గాలి సదువలి,చీమల వంశీ,బండం లక్ష్మారెడ్డి,మెడిగడ్డ దుర్గారావు,జాగిరి మహేష్,జాడి శ్రీశైలం,తూటి మనోహర్,బోర్లకుంట రాజయ్య,జిమ్ముడా వంశీ,జిముడ సమ్మయ్య,జిముడ బాపు,సోదారి తిరుమల,కుసుమ బాణయ్య,గంధం రాజేంద్రప్రసాద్,ముంత బాపు,దుర్గం రాజేష్, తదితరులు ఉన్నారు.

# ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతి వేడుకలు

కాటారం,ఏప్రిల్ 2, ప్రభాతవార్త

హుజన వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతి సందర్భంగా బుధవారం కాటారం మండలం ధన్వాడ గ్రామంలో గౌడ సంఘం అధ్యక్షుడు చీటూరి రాజలింగు గౌడ్ అధ్వర్యంలో వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. బహుజన రాజ్యాన్ని స్థాపించిన తొలి పోరాట యోధుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని అన్నారు. ఆయన ఆశయాలను గౌడ కులస్తులు కొనసాగించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో చీటూరి రాజలింగు గౌడ్, మార్క రవీందర్ గౌడ్, చీటూరి మల్లయ్య గౌడ్, చీకట్ల స్వామి గౌడ్, మారగోని తిరుపతి గౌడ్, బొడిగె రాజీర్ గౌడ్, మారగోని రాజబాపు గౌడ్, గణపతి గౌడ్, పడాల శంకర్ గౌడ్, కరెంగల వెంకన్న గౌడ్, మారగోని నాగయ్య, మహేష్ గౌడ్, కిరణ్ గౌడ్, శ్రవణ్ గౌడ్, శ్రీకాంత్ గౌడ్, శివ గౌడ్, రవికుమారి గౌడ్, తదితరులు పాల్గొన్నారు.



# మహాత్మా గాంధీ, అంబేద్కర్, రాజ్యాంగాన్ని గౌరవించుకుందాం

## శ్రీపాద ట్రస్ట్ చైర్మన్ దుద్దిళ్ళ శ్రీను బాబు

మహాదేవపూర్, ఏప్రిల్ 2, ప్రభాతవార్త



మహాదేవపూర్ మండలం రాపెల్లి కోట గ్రామం లో ఏఐసీసీ మరియు టీపీసిసి ఆదేశాల మేరకు తెలంగాణ రాష్ట్ర ఐటీ మరియు పరిశ్రమల శాఖ మంత్రి వర్యులు దుద్దిళ్ళ శ్రీధర్ బాబు సూచన మేరకు జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ అభియాన్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ట్రేడ్ ప్రమోషన్ కమిషన్ చైర్మన్ అయితే ప్రకాష్ రెడ్డి, శ్రీపాద ట్రస్ట్ చైర్మన్ దుద్దిళ్ళ శ్రీను బాబు పాల్గొని గ్రామం లో పాద యాత్ర నిర్వహించారు. గ్రామ వీధుల్లో తిరుగుతూ జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ అభియాన్ యొక్క సందేశం ప్రజలకు వివరించిన దుద్దిల్ల శ్రీను బాబు. ఈ సందర్భంగా శ్రీను బాబు మాట్లాడుతు.. మహాత్మాగాంధీ ,అంబేద్కర్,రాజ్యాంగాన్ని గౌరవించుకుందాం. ఈ మూడు సూత్రాల మీద దేశం మొత్తం మీద కార్యక్రమం జరుగుతుంది. జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ అభియాన్ నినాదాన్ని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎస్సీ సెల్ నాయకులు ఎస్టీ సెల్ నాయకులు యూత్ కాంగ్రెస్ నాయకులు మహిళా కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# డిఎంహెచ్ఓ ను కలిసిన గిరిజన నాయకులు

తొర్రూరు,ఏప్రిల్ 02,ప్రభాతవార్త



మహబూబాబాద్ జిల్లా నూతన డిఎంహెచ్ఓ గా బాధ్యతలు స్వీకరించిన భూక్య రవి రాథోడ్ ను బుధవారం గిరిజన నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా తొర్రూరు మండల గిరిజన సమన్వయ కమిటీ అధ్యక్షుడు ధారవత్ జైసింగ్ నాయక్ మాట్లాడుతూ గిరిజన బిడ్డ జిల్లా డిఎంహెచ్ఓ గా బాధ్యతలు స్వీకరించడం సంతోషకరమన్నారు.జిల్లాలో మెరుగైన వైద్య సేవలు అందించే విధంగా కృషి చేయాలని కోరారు.అనంతరం డిఎంహెచ్ఓ రవి రాథోడ్ మాట్లాడుతూ జిల్లా ఉన్న ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రజలకు మెరుగైన వైద్యం అందే విధంగా తనవంతు కృషి చేస్తానని అన్నారు.వైద్యం సక్రమంగా అందే విధంగా ప్రతి ఒక్కరూ కృషజ చేయాలని కోరారు. గిరిజన ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు రాజ్ కుమార్ జాదవ్,ధరావత్ బాలు,ధారావత్ శశి తదితరులు పాల్గొన్నారు.

# అసంతృప్తిలో ఆర్టీసీ కార్మికులు

### కాంగ్రెస్ ప్రభుత్వం పై గరం గరం

### ప్రైవేటు ఎలక్ట్రికల్ బస్సులను ప్రవేశ పెట్టడంతో డ్రైవర్ల ఉనికికే ప్రశ్నార్థకంగా మారిందని ఆవేదన

### ప్రభుత్వాలు మారి న తమ రాతలు మారలేదని తీవ్ర అసంతృప్తిలో ఆర్టీసీ కార్మికులు

*ఏప్రిల్ 2, ప్రభాతవార్త బాలసముద్రం :*

తెలంగాణ రాష్ట్ర సాధనలో కీలక పాత్ర పోషించిన ఆర్టీసీ కార్మికులు ప్రభుత్వంపై కోపోద్రికులై ఉన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం రాష్ట్ర వ్యాప్తంగా 28 రోజులు ఎక్కడ బస్సులు అక్కడే ఆపి కేంద్ర ప్రభుత్వానికి తమ సత్తా చూపించామని, ఆర్టీసీ కార్మికుల సమ్మె తెలంగాణ రాష్ట్ర సాధనలో కీలక పాత్ర పోషించిందని, కానీ తెలంగాణ వచ్చినంక తెలంగాణ తెచ్చిన కార్మికులపై బిఆర్ఎస్ ప్రభుత్వం ఉక్కు పాదం మోపిందని ఆవేదన వ్యక్తం చేశారు. బిఆర్ఎస్ ప్రభుత్వం ఒకే ఒక్క పిఆర్సి ఇచ్చి చేతులు దులుపు కుందని, కేసీఆర్ పాలల్లో నలిగి నలిగి ఉన్నామని, రేవంత్ రెడ్డి పాదయాత్రలో ఆర్టీసీ కార్మికులకు వరాల జల్లు కురిపించాడని ఆ జల్లుకు ఉప్పొంగిన మేము కెసిఆర్ పాలనకు చమర గీతం పాడి కాంగ్రెస్ పార్టీ కి ఓట్లు వేసి గెలిపిస్తే కెసిఆర్ బాటలోనే రేవంత్ రెడ్డి ప్రభుత్వం నడుస్తుందని ఆర్టీసీ కార్మికులు తమ ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి ఇప్పటికీ 15 నెలలు దాటిన తమకు ఎటువంటి లాభం చేకూరలేదని ప్రభుత్వం ప్రవేశపెట్టిన మహాలక్ష్మి ్మ పథకంతో మరింత పని భారం పెరిగిందని అయినా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆరు పథకాల్లో నూటికి నూరు అమలు అవుతుంది ఈ మహాలక్ష్మి ్మ పథకం ఒకటేనని, కాంగ్రెస్ ప్రభుత్వానికి అండగా ఆర్టీసీ కార్మికులు ఉన్నారని, కానీ ప్రభుత్వం తమపై మరింత పని భారాన్ని పెంచిందని అన్నారు. ఇప్పటివరకు 2017 పిఆర్సి ఏరియల్స్ రాలేదని, డిఎ ల డబ్బులు రాలేదని, 2021 పిఆర్సి ఇంకా చేయలేదని, ఈ నెలలోనే అనగా ఏప్రిల్ నెల నుండి ఇవ్వాల్సిన 2025 మరో పిఆర్సి కూడా రావలసి వున్నదని, మొత్తం రెండు పీఆర్సీలు, ఒక పిఆర్సి ఏరియర్స్ , డిఎ ఏరియర్స్, లీవ్ ఎన్కాష్మెంటు ఇంకా అనేకం రావాల్సి ఉన్నా ఈ ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్టు ఉందని తమ ఆవేదన వ్యక్తం చేస్తూ ఆర్టీసీ కార్మికులు ప్రభుత్వంపై కోపోద్రికులే ఉన్నారు. మరోపక్క యూనియన్స్ లేని కారణంగా ఆర్టీసీ అధికారులు ఆర్టీసీలో రోజుకు ఒక కొత్త సర్క్యులర్ జారీ చేస్తున్నారని. ముఖ్యంగా ప్రైవేటు ఎలక్ట్రికల్ బస్సులు ఆర్టీసీలో ప్రవేశపెట్టి వందలాది మంది డ్రైవర్లను ఇతర డిపోలకి మార్చడం, రిటైర్డ్ అయిన ఉద్యోగుల స్థానంలో రిక్రూట్మెంట్ లేకపోవడం, పని భారం పెరగటం, ఇంకా అనేక సమస్యలతో ఆర్టీసీ కార్మికులు ప్రభుత్వంపై తీవ్ర అసంతృప్తిలో ఉన్నారు. మరో ప్రక్క ఆర్టీసీ జాయింట్ యాక్షన్ కమిటీ కార్మికుల సమస్యలపై సమ్మె నోటీసు ఇచ్చినా ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు కనిపిస్తుంది అని తమ ఆవేదన వ్యక్తం చేశారు. ఏది ఏమైనా తమ సమస్యలను తక్షణమే పరిష్కరించకపోతే రాబోయే పంచాయతీ ఎన్నికల్లో ఓట్ల ద్వారా తమ నిరసనను తెలియజేస్తామని ప్రభాతవార్తకు తెలిపారు.



## డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ను అవమానపర్చింది బిజేపి..

*ప్రభాతవార్త సుబేదారి:*

రాజ్యాంగం ప్రకారం ప్రజాస్వామ్య వ్యవస్థలను కాపాడుతూ, గౌరవిస్తూ పాలన చేయాల్సిన పాలకులు నేడు వ్యవస్థలను నాశనం చేస్తున్నారు.అంబేద్కర్ గారు రచించిన భారత రాజ్యాంగ పరిరక్షణకై కాంగ్రెస్ పార్టీ ఎంతకైనా తెగిస్తుంది ఎమ్మెల్యే నాయిని రాజ్యంగ పరిరక్షణ లో భాగంగా జై బాపు,జై భీమ్,జై సంవిధాన్ నినాదాన్ని ప్రజల్లోకి తీసుకెళ్ళాలనే ఉద్దేశంతో మరియు అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని పరిరక్షి ంచు కోవాలంటూ హన్మకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు !! వరంగల్ పశ్చిమ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం రోజున వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలో 47, 62, !! 63 డివిజన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు కార్యకర్తలతో కాజిపేట చౌరస్తా నుండి రాజ్యాంగ పరిరక్షణ యాత్ర నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ..డాక్టర్ అంబేద్కర్ వారసత్వం మరియు విలువలను కాపాడటానికి మరియు దేశవ్యాప్తంగా గ్రామాలు మరియు పట్టణాలను ఐక్యత మరియు సామాజిక న్యాయం సందేశంతో అనుసంధానించడానికి ఈ పాదయాత్ర నిర్వహిస్తున్నామని నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు.పార్లమెంట్ సాక్షి గా అంబేద్కర్ ను అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని అవమానపర్చింది బిజేపి పార్టీప్రపంచం మొత్తం ఆదర్శంగా భావించే మహాత్మా గాంధీని ఆయన సొంత దేశ పాలక పార్టీ నెమ్మదిగా తొలగిస్తోంది. అందుకే కాంగ్రెస్ ముందుకు సాగి బాబాసాహెబ్ అంబేద్కర్ మరియు మహాత్మా గాంధీ వారసత్వాన్ని కాపాడుతోంది" అని ఆయన అన్నారు. భారత దేశం నేడు విపత్కర పరిస్థితులు ఎదుర్కొంటుంది. గత పదేళ్లకు పైగా దేశాన్ని పాలిస్తున్న బిజేపి రాజ్యాంగాన్ని అవమాన పరుస్తూ రాజ్యాంగ స్ఫూర్తిని దెబ్బతీస్తూ మోడీ మార్క్ పాలనా సాగిస్తోంది.రాజ్యాంగం ప్రకారం ప్రజాస్వామ్య వ్యవస్థలను కాపాడుతూ, గౌరవిస్తూ పాలన చేయాల్సిన పాలకులు నేడు వ్యవస్థలను నాశనం చేస్తున్నారు.దేశ ప్రజలకు సమాన హక్కులు, సమన్యాయం కల్పిస్తూ రాజ్యాంగం ఇచ్చిన స్వేచ్ఛను ప్రజాస్వామ్య స్ఫూర్తిని బిజేపి పాలకులు కాలరాస్తున్నారు.దేశంలో ఇటీవల పరిణామాలు సమాజంలో అశాంతిని నెల కొల్పుతూ విభేదాలు సృష్టిస్తూ రాజకీయ మనుగడ కోసం మత విద్వేషాలను రెచ్చ గొడుతు మరియు రాజ్యాంగం లౌకికవాదం పై బిజేపి దాడి చేస్తోంది.డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ ర్రాజ్యాగాన్ని రచించి ప్రపంచంలో ఎక్కడ లేని విధంగా అందరికీ సమాన హక్కులు కల్పించిన రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ గారి ఆలోచనలను కాపాడుకుంటూ జై బాపు,జై భీమ్, జై సంవిధాన్ నినాదంతో ఉద్యమిద్దామని తెలియజేశారు..ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు జక్కుల రవీందర్ యాదవ్, సయ్యద్ విజయశ్రీ రజాలి, తోట వెంకటేశ్వర్లు, మాజీ కార్పొరేటర్లు సుంచు అశోక్, మొహమ్మద్ అబూబాకర్, గుంటి కుమారస్వామి, వీరగంటి రవీందర్, జై భీం, జై బాపు !! జై సంవిధాన్ ఇంచార్జి డాక్టర్ పులి అనిల్ కుమార్, జిల్లా అధికార ప్రతినిధి బ్లాక్ కాంగ్రెస్ అద్యక్షుడు మహమ్మద్ అంకుష్, డివిజన్ అధ్యక్షులు షేక్ అజ్గర్, పాలడుగుల ఆంజనేయులు, పోగుల సంతోష్, నాయిని లక్ష్మా రెడ్డి, బంక సంపత్ యాదవ్, తమ్మిడి మానస, నాగపురి లలిత, అరూరి సాంబయ్య, రంగు సుదీర్, గుంటి స్వప్న, పోగుల శ్రీనివాస్, సిరిల్ లారెన్స్, దొంగల కుమారస్వామి, చీకటి ఆనంద్, బుర్ర బాబు రావు, రాం ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



## చలో సెక్రటేరియట్ ముట్టడిని విజయవంతం , చేయండి

**ఏప్రిల్ 3 న విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో చలో సెక్రటేరియట్ ముట్టడి**

**పి డి ఎస్ యు జిల్లా కార్యదర్శి మర్రి మహేష్**

*ఏప్రిల్ 2, ప్రభాతవార్త బాలసముద్రం :*

ఏప్రిల్ 3న రాష్ట్ర వామపక్ష విద్యార్థి సంఘాలు , ఇచ్చిన చలో సెక్రటేరియట్ ముట్టడిని విజయవంతం చేయాలని పిడిఎస్యు ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి మర్రి మహేష్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హెచ్ సి యు భూములను కాపాడుకునే బాధ్యత విద్యార్థుల పై ఉందని అన్నారు. ఈరోజు హెచ్ సి యు భూములను వేలం వేసిన వారు మరి రేపు మరో యూనివర్సిటీ భూములను వేలం వేయడానికి సిద్ధమైతారని అటు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వము , హెచ్ సి యు భూములను కార్పొరేట్ శక్తులకి కట్టబెట్టే కుట్ర లో భాగంగానే విద్యావ్యవస్థను మొత్తము కార్పొరేట్ పరం చేయడానికి పూనుకున్నారని అందుకనే విద్యారంగానికి బడ్జెట్లో తక్కువ నిధులను కేటాయిస్తూ స్కాలర్షిప్ ఫీజ్ రింబర్స్మెంట్ విడుదల చేయకుండా ఈరోజు ప్రభుత్వ యూనివర్సిటీలను ధ్వంసం చేసే పనిలో నిమగ్నమైందని అన్నారు.



యూనివర్సిటీల భూములను విద్య హక్కును పరిరక్షి ంచుకునే కనీస బాధ్యత విద్యార్థులపై ఉన్నదన్నారు. హెచ్ సి యు లో 400 ఎకరాలు భూమి పరిరక్షణ కోసం వేలం వేయడానికి వ్యతిరేకంగా జరుగుతున్న విద్యార్థుల ఉద్యమానికి ప్రజలు ప్రజా సంఘాలు మద్దతు ఇవ్వాలని పిడిఎస్యు జిల్లా కార్యదర్శి మహేష్ కోరారు.




## డ్రైనేజీలు దాటి... ఫాత్ వేలపై దందా ?

### నడిరోడ్డుపై ఆగడాలు

### వారికి ఎందుకీ అండ ?

### జంక్షన్ మూలమలుపుల్లో తోపుడు బండ్లు

*(పరకాల ప్రభాత వార్త)*

పరకాలలో మూడు ప్రభుత్వ శాఖల కళ్ళముందే జరుగుతున్న తతంగం ఇది. ఏదో పట్టణంలోని వీధి సందులలో కాదు. పరకాల కేంద్రంగా హన్మకొండ, హుజురాబాద్, అంబాల, భూపాలపల్లి, ములుగు ప్రాంతాలకు వెళ్లే ప్రధాన రహదారులపై కొనసాగుతున్న తంతు ఇది. డ్రైనేజీలు దాటి.... పాత్ వేలపై దందా కొనసాగిస్తున్నారు. అది కూడా తోపుడు బండ్ల పేరా దర్జాగా గుడారాలే ఏర్పాటు చేసుకొని నడిరోడ్డుపై నిర్వహిస్తున్న తోపుడు



బండ్ల వారి ఆగడాలు. జంక్షన్ ఏర్పాటు చేయాల్సిన బస్ స్టేషన్ చౌరస్తా సెంటర్ వద్ద ఇంతటి అరాచకాలు జరుగుతున్నా వారికే అధికారులు అండగా ఉంటున్నారనే అనేక ఆరోపణలు ఉన్నాయి. షాపులవారు వీరాధి రూపాయల అద్దెలు చెల్లించుకుంటూ వ్యాపారం పెట్టుకుంటే, ఎలాంటి అదే చెల్లించకుండా దర్జాగా ఫాత్ వేలను కబ్జా చేసుకుని విచ్చలవిడిగా వ్యాపారాలు కొనసాగిస్తున్నారు. కాగా అధికారులు ఏం చేస్తున్నారని ప్రజలు, ప్రయాణికులు ప్రశ్నిస్తున్నారు. ప్రధానంగా పుర పాలకులు, ఆర్ అండ్ బి అధికారులు చర్యలు తీసుకోవాల్సి ఉంటుంది. ఆ రహదారులలో తోపుడు బండ్ల కారణంగా పలు ప్రమాదాలు జరుగుతున్నాయి. అయినా పోలీసులు కూడా నిమ్మకుండి పోవడం వెనుక పలు అనుమానాలు పలువురు వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా పురపాలకులు, ఆర్ అండ్ బి, పోలీసులు సంయుక్తంగా చర్యలు చేపడితే తప్ప ఇరుకు రోడ్లు విశాలం కాదని పరకాల పూర్వ జనులు వాపోతున్నారు. ప్రస్తుత జనం కూడా అదే కోరుతున్నారు. కాగా ఆయా శాఖల అధికారులు సంయుక్తంగా స్పందించి సమస్య సానుకూలంగా పరిష్కరించాలని ప్రజలు కోరుతున్నారు.

## ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న వర్ధంతి..

*శాయంపేట, ఏప్రిల్ 2, (ప్రభాతవార్త)*

తెలంగాణ తొలి రాజు, బహుజన రాజ్యాధికార యోధుడు, మొగలుల దౌర్జన్యాలను ఎదిరించిన వీరుడు, తెలంగాణ ప్రాంత ఐకమత్యాన్ని కాపాడిన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతి పురస్కరించుకొని శాయంపేట మండలం పెద్దకోడపాక గ్రామంలో గౌడ కులస్తులు సర్దార్ సర్వాయి పాపన్న జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సర్దార్ సర్వాయి పాపన్న ఒక కులానికో మతానికో కాకుండా తెలంగాణ రాష్ట్ర ఔన్నత్యాని కాపాడిన వీరుడని ఆయన ఆశయ సాధనకు ప్రతి ఒక్కరం కంకణ బద్ధులై ఉండాలని కోరారు. ఆయన వర్ధంతిని, జయంతిని ప్రభుత్వమే నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తడక శ్రీనివాస్ గౌడ్, తడక ఈశ్వరయ్య గౌడ్, బుర్ర విజయ్ గౌడ్, మూల రాజు గౌడ్, తడక శ్రీనివాస్ గౌడ్, గట్టు శంకర్ గౌడ్, గట్టు దేవేందర్ గౌడ్, బొల్లెపల్లి బుచ్చన్న గౌడ్, కిరణ్ గౌడ్, శంకరయ్య గౌడ్, దేవేందర్ గౌడ్, మార్క శ్రీను, మార్క స్వామి, తదితరులు పాల్గొన్నారు.



# ములుగులో ఘనంగా సర్వాయి పాపన్న వర్ధంతి

### సభ హాజరైన మంత్రి సీతక్క, జిల్లా కలెక్టర్ దివాకర

<u>ములుగు, ఏప్రిల్ 2, ప్రభాతవార్త :</u>

సర్దార్ సర్వాయి పాపన్న 315వ వర్ధంతి సభ ములుగు జిల్లా బీసీ సంక్షేమ శాఖ అధికారి రవీందర్ రెడ్డి అధ్యక్షతన సర్దార్ సర్వాయి పాపన్న వర్ధంతి సభ ప్రభుత్వం అధికారికంగా బీసీ సంక్షేమ శాఖ భవనం లో ఘనంగా పెద్ద ఎత్తున నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పంచాయతీరాజ్ శాఖ మంత్రివర్యులు పెద్దలు మంత్రి సీతక్క మరియు ములుగు జిల్లా కలెక్టర్ దినకరన్ గ్రంథాలయ చైర్మన్ బానోత్ రవిచంద్ర, గౌడ జేఏసీ గౌడ ఐక్యవేదిక ములుగు జిల్లా అధ్యక్షులు ముంజల బిక్షపతి గౌడ్ ముఖ్య అతిథిగా హాజరైనారు. పంచాయతీరాజ్ శాఖ మంత్రి వర్యులు సీతక్క ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ సర్దార్ సర్వాయి పాపన్న మొగల్ సామ్రాజ్యవాదులను ఔరంగజేబును గడగడలాడించి గోల్కొండ కోటను జయించిన మహోన్నతమైన వ్యక్తి సర్దార్ సర్వాయి పాపన్న అని మంత్రివర్యులు సీతక్క అన్నారు. జనగామ జిల్లా ఖిల్లా షాపూర్ గ్రామంలో గౌడ కులంలో ధర్మన్న సర్వమ్మ తల్లిదండ్రులకు కుమారుడు జన్మించినారు. సర్దార్ సర్వాయి పాపన్న కులవృత్తిని నమ్ముకొని కులవృత్తి చేస్తున్న సమయంలో మొగల్ సామ్రాజ్యవాదులు తాటి పన్ను కట్టాలని వేధిస్తున్న సందర్భంలో ఇక తాటి చెట్టు ఎక్కితే ఏమి ఫలితం లేదని అమ్మకు చెప్పి చక్రవర్తులపై యుద్ధం ప్రకటించినారు. అని మంత్రి సీతక్క అన్నారు.



సర్దార్ సర్వాయి పాపన్న వర్ధంతి సందర్భంగా గౌడ గీత కార్మికులకు కాటమయ్య కిట్లు పంపిణీ చేయడం జరిగినది. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతి గీత కార్మికునికి కాటమయ్య కిట్టు అందిస్తుందని మంత్రి వర్యులు సీతక్క అన్నారు. ఏజెన్సీ ప్రాంతంలో చెట్టు ఎక్కుతున్న ప్రతిగీత కార్మికునికి కాటమయ్య కిట్టు అందిస్తామని మంత్రివర్యులు సీతక్క అన్నారు. సర్దార్ సర్వాయి పాపన్న చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళు లర్పించిన మంత్రివర్యులు సీతక్క ఈ కార్యక్రమంలో పాల్గొన్న గౌడ నాయకులు గొల్లపల్లి రాజేందర్ గౌడ్ మోకు దెబ్బ జిల్లా అధ్యక్షులు గుండె బోయిన బిక్షపతి గౌడ్ కల్లుగీత కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి బుర్ర శ్రీనివాస్ గౌడ్ గౌడ జేఏసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ముస్లిం పెల్లి కుమార్ గౌడ్ కూనూర్ అశోక్ గౌడ్ రవీందర్ గౌడ్ బుర్ర చెన్నయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# గిరిజనులతో ఆత్మీయ సమ్మేళనం

<u>ములుగు జిల్లా క్రైమ్ ప్రభాత వార్త</u>



తాడ్వాయి మండలం కేంద్రంలో బుధవారం నాడుసమ్మక్క సారక్క కల్యాణ మండపంలో ములుగు జిల్లాలోని అన్ని గొత్తి కోయ గిరిజనులతో జిల్లా పోలీసుల సారథ్యంలో ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమానికి రాష్ట్ర పంచాయితి రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్, లతో కలసి ములుగు జిల్లా ఎస్పీ డా. శబరీష్.పి ఐపిఎస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ గిరిజనులు ఎల్లప్పుడూ పరిశుభ్రతను పాటించాలని, చుట్టుపక్కల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని తద్వారా అంటు రోగాల బారిన పడకుండా ఆరోగ్యంగా ఉంటారని సూచించారు. చిన్న పిల్లలను బడికి పంపించాలని, సూచించారు. గిరిజనులు



సైబర్ నేరాల బారిన పడి మోసపోకుండా జాగ్రత్త వహించాలని సూచించారు. గిరిజనులు గంజాయి వంటి మత్తు మాదకద్రవ్యాల బారిన పడకుండా జాగ్రత్త వహించాలని, భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని జిల్లా ఎస్పీ డా. శబరీష్.పి ఐపిఎస్ సూచించారు. ప్రభుత్వం కల్పించే పథకాలను సద్వినియోగం చేసుకోవాలని, ఉన్నత స్థితికి చేరుకోవాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ అడవిలోని చెట్లను నరకకుండా రక్షించాలని సూచించారు. గొత్తికోయ గిరిజనులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అంగన్వాడీ సెంటర్లు ఏర్పాటు, కరెంట్ సమస్య, వాటర్ సమస్య, రేషన్ కార్డ్స్ మంజూరు చేయాలని గొత్తికోయ గిరిజనులు కోరారు. త్రాగు నీటి సమస్య రాకుండా వాటర్ ట్యాంకర్ లతో మీ గ్రామాలకు పంపిస్తానని, త్వరలో బోర్లు వేయిస్తానని హామీ ఇచ్చారు. అనంతరం జిల్లా ఎస్పీ మంత్రి సీతక్క, కలెక్టర్ దివాకర లతో కలిసి గొత్తికోయ గిరిజన కుటుంబాలకు రేషన్ పంపిణీ చేశారు.

# పాలసీ తయారీలో మిల్లర్ల అవసరం లేదా ?

### 67 శాతం సీఎంఆర్ బియ్యం పెట్టలేం

### పాలసీ తయారీ సమయంలో మిల్లర్లను భాగస్వాములు చేయాలి

<u>ములుగు, ఏప్రిల్ 2, ప్రభాతవార్త :</u>

67!! సీఎంఆర్ బియ్యం ఇవ్వలేమని ములుగు జిల్లా రైస్ మిల్లర్లు తేల్చి చెబు తున్నారు. ములుగు జిల్లాలో నెలకొన్న వాతావరణ పరిస్థితులు, సాగునీటి కొరత, తీవ్రమైన ఎండలు, ఆలస్యం కారణంగా సీఎంఆర్ ధాన్యాన్ని మరాడిస్తే నూకలే అధిక శాతం లో రావడంతో నష్ట పోతున్నామని వారు ఆందోళన చెందుతున్నారు. ఈ మేరకు మంత్రి సీతక్కకు తమ ఆవేదన పూరితమైన సమస్యల గజమాలను వినతి పత్రం రూపంలో అందజేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రేషన్ కార్డు కలిగిన ప్రతి ఒక్కరికి ధన వంతులు తినే సన్నబియ్యాన్ని ప్రతి పేదవాడికి అందించాలనే సదుద్దేశంతో సన్న ధాన్యం పండించిన రైతులకు క్వింటాల్ కు 500 రూపాయల బోనస్ ఇచ్చినటువంటి గొప్ప ప్రభుత్వం ప్రభుత్వానికి రైతులకు మధ్యల అనుసంధానం అయినటువంటి రైస్ మిల్లర్లను పాలసీ తయారు చేసే సమయంలో ప్రభుత్వాలు అధికారులు రైస్ మిల్లర్లను కూడా భాగస్వామ్యం చేసినట్లయితే గ్రౌండ్ లెవెల్ లో ఉన్నటువంటి నిజాలు తెలిసే అవకాశం ఉంటది. కానీ ఇంత పెద్ద వ్యవస్థలో నిర్ణయాలు తీసుకునే సమయంలో రైస్ మిల్లర్ల ప్రమేయం లేకపోవడం బాధాకరం. సన్న రకం దాన్యంలో 67!! బియ్యం పెట్టలేము అనేది అందరికీ తెలిసిన విషయమే అయినప్పటికీ నూతనంగా ఏర్పడ్డ ప్రభుత్వానికి సహకరించాలని ఉద్దేశంతో కొంత నష్టం జరిగిన 2024 25 ఖరీఫ్ సీజన్లో ధాన్యం దిగుమతి చేసుకొని సన్నబియ్యం డెలివరీలు చేస్తున్నాము. కానీ ఈ రబి సీజన్లో వచ్చేటువంటి సన్నధాన్యం గాని దొడ్డు ధాన్యం గాని ఎండల తీవ్రత వల్ల నీటి ఎద్దడి వలన బాయిల్డ్ మిల్లర్లకు మాత్రమే పనికి వస్తాయి అది కూడా బాయిల్డ్ బియ్యం ఇవ్వడానికి మాత్రమే పనికి వస్తాయి. కానీ ప్రభుత్వం మాత్రం సన్నధాన్యం దిగుమతి చేసుకొని రా బియ్యం ఇవ్వాలని చెబుతున్నారు. అధిక ఉష్ణోగ్రతల వల్ల నీటి ఎద్దడి వలన అవి పూర్తిగా రా మిల్లులలో మిల్లింగ్ చేస్తే నూకలుగా పరంగా మాత్రమే వస్తాయి బియ్యం రావు ఇది అందరికీ తెలిసిన విషయమే కానీ ప్రభుత్వం మాత్రం రా రైస్ ఇవ్వాల్సిందే అని చెబుతున్నారు. ఇది నిజంగా రైస్ మిల్లర్లు ఒక్కడు కూడా మార్కెట్లో లేకుండా డిఫాల్ట్ గా మిగిలిపోయే ప్రమాదం ఉంది. అందుకే నిజాయితీగా వ్యాపారం చేసుకోవాలనే ఉద్దేశంతో ఈ సీజన్ కు సంబంధించి సన్నధాన్యం దిగుమతులు చేసుకోలేము రా బియ్యం ఇవ్వలేము అని గౌరవ మంత్రి గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. గౌరవ మంత్రి సివిల్ సప్లై మినిస్టర్ ఉత్తంకుమార్ రెడ్డి గారితో మరియు సీఎం రేవంత్ రెడ్డి గారితో మాట్లాడి సమస్యను పరిష్కరించే విధంగా చేస్తానని హామీ ఇచ్చినారు. రాష్ట్రంలో పండించినటువంటి ఏ దాన్యమైన రాష్ట్ర ప్రభుత్వం బోనస్ ఇచ్చినట్లయితే కేంద్ర ప్రభుత్వం అట్టి దాన్యముకు సంబంధించి బియ్యం సేకరణ చేయదు. అందువల్ల ఇప్పుడు పండించిన సన్నధాన్యం మేం బాయిల్డ్ బియ్యం ఇస్తాము. అన్నా కూడా సెంట్రల్ గవర్నమెంట్ ఎఫ్సీఐ వారు తీసుకోరు. ఏమి చేయాలో అర్థం కాని పరిస్థితిలో మిల్లర్లు ఉన్నారు.

# ములుగు వార్త

## సన్న ధాన్యం నిలువ చేయడానికి ప్రత్యామ్నాయ ఏర్పాటు చేయాలి

### రైస్ మిల్లు అసోసియేషన్ ములుగు జిల్లా అధ్యక్షులు బాదం ప్రవీణ్

<u>ములుగు, ఏప్రిల్ 2, ప్రభాతవార్త :</u>



సన్న ధాన్యం నిలువ చేసుకునేందుకుగాను రైస్ మిల్లులో ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ములుగు జిల్లా అధ్యక్షులు బాదం ప్రవీణ్ అన్నారు. రబీ సీజన్ కు సంబంధించి సన్నధాన్యం దిగుమతి చేసుకోవాలని ప్రభుత్వం ఆదేశాలు ఉన్నందున మిల్లర్లు పరిస్థితిని మంత్రి దృష్టికి తీసుకుపోయేందుకు గాను అసోసియేషన్ వినతిపత్రం అందజేశారు. ములుగు ప్రాంతంలో ఏప్రిల్ నెలాఖరు నుండి భారీ స్థాయిలో సన్నధాన్యం వస్తుందని అదే సమయంలో అకాల వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున సన్నధాన్యానికి గోదాములు గాని ఇతర ప్రత్యామ్నాయ ఏర్పాట్లు లేకపోవడంతో ధాన్యం తడిసిపోయి నష్టాల పాలవుతారని ఆయన వినతిపత్రంలో పేర్కొన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా ఈ సంవత్సరం రాష్ట్ర ప్రభుత్వం రైతులను అన్ని రకాలుగా ఆదుకోవాలని పిడిఎఫ్ అవసరాల నిమిత్తం సన్న బియ్యాన్ని ప్రతి పౌరునికి అందించాలని ఉద్దేశంతో ప్రభుత్వం ఉందని అన్నారు. సన్నధాన్యాల సాగును ప్రోత్సహించేందుకుగాను రేవంత్ రెడ్డి సర్కారు రూపాయలు రూపాయలు 500 బోనస్ అందించి రైతులను ఆదుకుంటుంది. ప్రస్తుతం ములుగు జిల్లాలో ఈ రబీ సీజన్ కు సంబంధించి 50!! సన్నధాన్యం 50!! దొడ్డు ధాన్యం పండించడం జరిగింది. ఈ పంటకు సంబంధించిన పూర్తి ధాన్యం దాదాపుగా అధిక ఉష్ణోగ్రతల కారణంగా నీటి వనరులు సమృద్ధిగా లేనందున రాష్ట్రంలోనే చిట్టచివరిగా వచ్చేటువంటి ధాన్యం కావున పూర్తిగా అధికంగా నూక శాతం వచ్చే అవకాశం ఉందని దీనివల్ల ధాన్యం సీఎంఆర్ రైస్ కు పనికి రాకుండా పోతుందని ఆయన ఆవేదన చెందారు.

## అబ్బాపురం లో సన్న బియ్యం పంపిణీ

### పేద ప్రజలను ఆదుకోవడమే రేవంత్ సర్కార్ లక్ష్యం

### కాంగ్రెస్ పార్టీ ములుగు జిల్లా ఉపాధ్యక్షులు పల్లె జయపాల్ రెడ్డి



**ములుగు, ఏప్రిల్ 2, ప్రభాతవార్త :** అబ్బాపురం గ్రామంలో కాంగ్రెస్ ప్రభుత్వం పేదలకు సన్నబియ్యం పథకం అమలు చేయడం గ్రామ ప్రజలకు సన్న బియ్యం పంపిణీ కార్యక్రమంలో భాగంగా గ్రామ ప్రజలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. గ్రామ ప్రజలు ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో అబ్బాపూర్ కాంగ్రెస్ గ్రామ కమిటీ మరియు ములుగు జిల్లా వైస్ ప్రెసిడెంట్ పల్లె జయపాల్ రెడ్డి, గ్రామ కమిటీ అధ్యక్షులు గుండ బిక్షపతి, మాజీ సర్పంచులు నల్లెల్ల ఆనందం, కైరి మొగిలి, సీనియర్ నాయకులు ఏరా బాటి పాపారావు, ఎస్సిక బిక్షపతి, మోడం మొగిలి, బెజ్జంకి రమేష్, రాస కుమార్, వేముల సాంబయ్య తప్పట్ల కిషన్, తప్పట్ల రాజేందర్ మరియు గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# మహిళలకు వడ్డీ లేని రుణాలు

ఆర్థిక స్వలంబన కోసమే రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు పెద్దపీట వేస్తున్నది.

ప్రభుత్వం అందిస్తున్న రుణాలతో మహిళలు అన్ని రంగాలలో ఎదగాలి.

మహిళలు ఆర్థికంగా ఎదగడానికే వడ్డీ లేని రుణాల మంజూరు.

పదిమందికి ఉపయోగపడే విధంగా ఎదిగిన స్వయం సహాయక సంఘాలు.

మహిళల చేతిలో డబ్బు ఉంటే కుటుంబం గ్రామం బాగుపడుతుంది.

వడ్డీ లేని రుణాలను మహిళలు సద్వినియోగం చేసుకోవాలి.

రాష్ట్ర పంచాయితి రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క.



**గోవిందరావుపేట ప్రభాతవార్త.** మహిళలకు రాష్ట్ర ప్రభుత్వం వడ్డీ లేని రుణాలు ఇస్తుందని, ఆర్థిక స్వలంబన కోసమే రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు పెద్ద పీట వేస్తున్నదని, మహిళలు ఆర్థికంగా ఎదగడానికి పలు వ్యాపారాలు చేసుకునే విధంగా రాష్ట్ర ప్రభుత్వం వడ్డీ లేని రుణాలను మంజూరు చేస్తున్నదని, నేడు స్వయం సహాయక సంఘాలు 10 మందికి సహాయపడే విధంగా ఎదిగాయని రాష్ట్ర పంచాయితి రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు.ప్రతి ఇంట్లోని మహిళా చేతిలో పది రూపాయలు ఉంటే ఆ కుటుంబం తో పాటు ఆ గ్రామం బాగుంటుందని అభిప్రాయపడ్డారు. బుధ వారం చల్వాయి గ్రామంలో పి ఎస్ ఆర్ గార్డెన్ లో స్వయం సహాయక సంఘాల మహిళలచే నిర్వహించిన సమావేశం అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు ఇంచార్జీ, డి ఆర్ డి ఓ సంపత్ రావు అధ్యక్షతన జరిగే ముఖ్య అతిథులుగా భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు, సెర్ప్ సీ ఈ ఓ దివ్య, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి సీతక్కమాట్లాడుతూ,ఇప్పటివరకు 250 వందల కోట్ల రూపాయల వడ్డీ లేని రుణాలు అందించామని, రాష్ట్రంలో 67 లక్షల మంది డ్వాక్రా గ్రూప్ మహిళలు ఉన్నారని తెలిపారు. గత 30 సంవత్సరాల క్రితం పది రూపాయల పొదుపుతో ఏర్పడిన స్వయం సహాయక బృందాలు నేడు క్రమ శిక్షణతో మెలుగుతూ కోట్లాది రూపాయలను పొదుపు చేసుకొని అవసరాల కోసం వాడుకుంటు, పది మందికి ఉపాధి కల్పన కోసం తీసుకున్న రుణాలకు ప్రభుత్వం వడ్డీ చెల్లిస్తుందని వివరించారు. ఆర్థిక స్వాలంబన కోసమే రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు పెద్దపీట వేస్తున్నదని, వడ్డీ లేని రుణాలను అందించడంతో పాటు ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డు మహిళల పేరుపైనే అందించడం జరుగుతుందని తెలిపారు. ఇంట్లో నీ ప్రతి మహిళ చేతిలో పది రూపాయలు ఉంటే ఆ కుటుంబానికి ఎంతగానో దోహద పడతాయని, గ్రామం అన్ని విధాలుగా అభివృద్ధి చెందుతుందని అభిప్రాయపడ్డారు. ములుగు జిల్లా పర్యాటక ప్రాంతంగా మారడంతో రామప్ప, లక్నవరం, భోగత జలపాతం, సమ్మక్క సారలమ్మ జాతర, లక్ష్మీ నరసింహా స్వామి ఆలయం లాంటి ప్రాంతాలలో మహిళలు పలు రకాల వ్యాపారాలు చేసుకోవడానికి రాష్ట్ర ప్రభుత్వం వడ్డీ లేని రుణాలు అందించిందని దీంతో మహిళలు ఆర్థికంగా ఎదుగుతున్నారని హర్షం వ్యక్తం చేశారు. మహిళలంతా ఒకే జాతి అని, 15 సంవత్సరాలు నిండిన యువతులను సంఘాలలో చేర్పించిన వక్షంలో వారు సైతం ఆర్థికంగా ఎదుగుతారని అభిప్రాయపడ్డారు. రాష్ట్రవ్యాప్తంగా ఏ మహిళ సైతం కన్నీరు పెట్టకుండా ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి సోదరుడిలా మహిళలకు చేయూత అందిస్తున్నారని, ప్రభుత్వం అందిస్తున్న రుణాలతో మహిళలు అన్ని రంగాలలో ఎదగాలని కోరారు.అనంతరం మంత్రి సీతక్క మహిళ సంఘాలకు చెక్కులను అందచేశారు.ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవి చందర్, అదనపు పి డి, ఎంపిడిఓ, డి పి ఎం, మహిళ సంఘం సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

పేదలకు సన్నబియ్యం అందించడమే ప్రభుత్వ లక్ష్యం.

పేద ప్రజలు లకు సంతోషకరమైన విషయం.

చల్వాయి, గోవిందరావుపేట, గ్రామాలలో సన్నబియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించిన మంత్రి.రాష్ట్ర పంచాయితి రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క.




**గోవిందరావుపేట ప్రభాతవార్త.** బుధవారం చల్వాయి, గోవిందరావుపేట, పసర గ్రామాలలో ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని, పేదలకు సన్న బియ్యం అందించడమే ప్రభుత్వ లక్ష్యమని, పేద ప్రజలకు సంతోషకరమైన విషయమని మంత్రి సీతక్క అన్నారు.రాష్ట్రంలోని ప్రతి నిరుపేద కుటుంబం కడుపు నిండా సన్న బియ్యంతో భోజనం చేయడం లక్ష్యంగా చేపట్టిన సన్న బియ్యం పథకాన్ని రాష్ట్ర పంచాయితి రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క, జిల్లా కలెక్టర్ దివాకర టి ఎస్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవి చందర్ లతో కలసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, మండలంలో ఉన్న రేషన్ షాపుల ద్వారా తెల్ల రేషన్ కార్డు ఉన్న లబ్ధిదారులకు సన్నబియ్యం అందజేయడం జరుగుతుందన్నారు. తెల్ల రేషన్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరికి సన్న బియ్యం పంపిణీ చేస్తామని ఆమె తెలిపారు. అదేవిధంగాపసర నాగారంలో జిల్లా కలెక్టర్ దివాకర టి. ఎస్. సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డి. సి. ఎస్. ఓ. షా ఫైజల్ హుస్సేని, డి.ఎం, డి.సి, ఎస్, ఓ రాంపతి, తహసిల్దార్ సృజన్ కుమార్, ఎంపీడీవో ప్రవీణ్ కుమార్, ఎంపీ ఓ శరత్ బాబు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పాలడుగు వెంకటకృష్ణ, పిఎసిఎస్ చైర్మన్ పన్నాల ఎల్లారెడ్డి,చింత క్రాంతి, జెట్టి సోమయ్య,కొంపెల్లి శ్రీనివాస్ రెడ్డి, గణపాక సుధాకర్,కాడబోయిన రవి, చొప్పదండి వసంత, భూక్యా సుమలత, ఏనుగు సునీత,బద్దం లింగారెడ్డి, గొంది కిరణ్, ముద్దబోయిన రమ, గొంది రోజా, పాయం నారాయణ,పంగ శ్రీను, దేవక కృష్ణ, ఎనమద్దినేని శ్రీనివాస్, రేషన్ డీలర్లు,తదితరులు పాల్గొన్నారు.

# పేదల సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం

తాడ్వాయి రేషన్ షాపులో బియం ఓపనింగ్,

కల్యాణలక్ష్మి, షాది ముబారక్ చెక్కుల పంపిణీ ,

గొత్తిలకు ఉచితబియ్యం, బట్టలు పంపిణీ,

మంత్రి సీతక్క వెల్లడి

**తాడ్వాయి ప్రభాతవార్త (ఏప్రిల్ 02)** పేదల సంక్షేమం,,,,,ప్రభుత్వ లక్ష్యం అని పేదలకోసమె ప్రభుత్వం పనిచేస్తుందని శిశు,గిరిజన,పంచాయతీ రాజ్ శాఖల మంత్రి సీతక్క అన్నారుబుధవారము రోజున తాడ్వాయి మండలం కేంద్రంలోని సన్నబియ్యం పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథి రాష్ట్ర మంత్రి సీతక్క హాజరై ప్రారంభించారు. అనంతరం కళ్యాణ లక్ష్మి, షాది ముబారాక్ చెక్కులు 26 మంది లబ్ధిదారులకు జిల్లా కలెక్టర్ టి ఎస్ దివాకర తో కలసి పంపిణీ చేశారు. మంత్రి వర్యులు సీతక్క మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఉగాది పర్వదినాన రేషన్ కార్డు లబ్దిదారులకు ఉచితంగా సన్న బియ్యం పంపిణీ పథకాన్ని ప్రారంభించడం తెలంగాణ ప్రజలు గర్వించదగ్గ విషయమని దేశంలో సన్నబియ్యం పంపిణీ చేస్తున్న తొలి రాష్ట్రంగా తెలంగాణ చరిత్ర సృష్టించిందని పేదల సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ ధ్యేయం అని ఈ పథకం ద్వారా తెలంగాణలో నిరుపేదలందరికీ లబ్దిచేకూరుతుందన్నారు ప్రజాపంపిణీ వ్యవస్థ ద్వారా రేషన్ కార్డు లబ్దిదారులకు సన్న బియ్యం పంపిణీ చేస్తామని , ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీని రేషన్ కార్డు లబ్దిదారులకు ఉచితంగా సన్న బియ్యం పంపిణీ చేసే పథకాన్ని తాడ్వాయి మండల కేంద్రం లో కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలసి ఈ పథకాన్ని ప్రారంభించడం జరిగినది. రాష్ట్రంలోని పేదలందరికీ ఆహార భద్రత కల్పించడమే లక్ష్యంగా ప్రభుత్వం ఈ పథకాన్ని అమలు చేస్తోందని రాష్ట్రంలో దాదాపు 84 శాతం మంది పేదలకు ప్రజా ప్రభుత్వం ఉచితంగా సన్నబియ్యం అందిస్తుందని అన్నారు ఏప్రిల్ నుంచి రాష్ట్ర వ్యాప్తంగా అర్హులందరికీ సన్న బియ్యం పంపిణీ చేసేందుకు ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేసిందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ , జిల్లా గ్రంథాలయ చైర్మన్ బానోత్ రవి చందర్ , మండల అధ్యక్షులు బొల్లు దేవేందర్ ముదిరాజు , సహకార సంఘం మాజీ చైర్మన్ పాక సాంబయ్య, బ్లాక్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు ఎండీ ముజఫర్, మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు రేగ కళ్యాణి , మండల ఉపాధ్యక్షులు ఇప్ప నాగేశ్వర్ రావు. మాజీ సర్పంచులు ఇర్ప సునీల్ , బెజ్జూరి శ్రీనివాస్, అశ్విని సూర్య నారాయణ. మంకిడి నరసింహస్వామి, ఎస్టీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి పీరీల వెంకన్న, సింగిల్ విండో డైరెక్టర్ యాణాల సిద్ది రెడ్డి , గ్రామ కమిటీ అధ్యక్షుడు పాక రాజేందర్, మండల నాయకులు అనుమాండ్ల రాజి రెడ్డి , ఇర్ప వడ్ల నారాయణ, మంకిడి నర్సయ్య, యూత్ నాయకులు మద్రి నరేష్, చిరంజీవి, దుబాసి సుధాకర్, నూనవత్ శ్రీను , పులి నర్సయ్య , తదితరులు పాల్గొన్నారు.

## ఏటూర్‌నాగారం వార్త



# దళిత వాడల్లో వైభవంగా సిసి రోడ్ల నిర్మాణం.

మంత్రి సీతక్కకు రుణపడి ఉంటాం.

మురుకుంట్ల నరేందర్.



**మంగపేట ఏప్రిల్ 02, ప్రభాత వార్త.** గత పదేళ్ళ లో ఎన్నడూ లేని విదంగా దళిత వాడల్లో అభివృద్ధి హర్షనీయ మని జిల్లా ఎస్సి ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ మెంబర్ మురుకుట్ల నరేందర్ అన్నారు. ములుగు జిల్లా వ్యాప్తంగా ఎస్సి జనాభ ఉన్న ప్రతి గ్రామములో ఎన్నడూ లేని విదంగా అట్టడుగు వర్గాల అభ్యున్నతి కొరకు ప్రతి గ్రామములో వీధి వీధికి నూతనంగా కొన్ని కోట్ల రూపాయల తో సిసి రోడ్ల నిర్మానాలు చేపట్టడం గర్వకారణం అని బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి సహకారం చేస్తున్న తెలంగాణ ప్రభుత్వానికి స్థానిక మంత్రి సీతక్క కి దళిత వర్గాల తరుపున కృతజ్ఞతలు తెలుపుతున్నామని నరేందర్ అన్నారు గత పదేళ్ళ కాలం లో ఎన్నడూ కూడా ఒకేసారి ఇంత అభివృద్ధి జరగలేదని తెలంగాణ ప్రభుత్వం మంత్రి సీతక్క చేస్తున్న ఈ అభివృద్ధి చిరకాలం మా గుండెల్లో నిలిచిపోతుంది అని కొనియాడారు . అంతేగాక వివిధ పతకాల రూపేన గ్రామాల్లో నెలకొల్పుతున్న అభివృద్ధి పనులు చాలా గొప్పగా ఉన్నాయని సీతక్క ఎన్నికల సందర్భములో చెప్పిన ప్రతి మాటకు కట్టుబడి చేస్తున్న ప్రతి పనిని చూసి ప్రజలు ఎంతో సంతోషపడుతున్నారని అన్నారు ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నది ఒకప్పటి మాట అని ఎక్కడ చూసిన సీతక్క మాటే అక్క చెస్తున్న అభివృద్దే కనిపిస్తుందని గ్రామాల్లో పండుగ వాతావరణము నెలకొంది అని ఆయన హర్షం వ్యక్తం చేశారు.

# టింబర్ డిపోలో అగ్నిప్రమాదం

అప్రమత్తమైన అటవీశాఖ అధికారులు



**ప్రభాతవార్త ఏటూర్ నాగారం:** మండల కేంద్రంలోని టింబర్ డిపోలో అగ్ని ప్రమాదం బుధ వారం సాయంత్రం చోటు చేసుకుంది అప్రమత్తమైన అటవీశాఖ అధికారులు వెంటనే ఫైర్ ఇంజన్ తో మంటలు ఆర్పడంతో పెను ప్రమాదం తప్పింది టింబర్ డిపోలో నిలువ ఉన్న కలప కొంత భాగం ఖాళీ బూడిదైనది కాలిపోయిన కలప విలువ అధికారులు అంచనా వేస్తున్నారు అగ్ని ప్రమాదానికి గల కారణం అడవిలో వేసవిలో ఎరగడి పడడమే కారణమని భావిస్తున్నారు పూర్తి వివరాలు తెలియాల్సి

# గౌరారం ప్రాజెక్టు పనులకు మోక్షం,,,!!

**తాడ్వాయి, ప్రభాతవార్త (ఏప్రిల్02)** మండలంలోని నర్సాపురం సమీపంలోగల గౌరారం ప్రాజెక్టు పనులకు మోక్షం లభించింది. ఎట్టకేలకు సాగునీటి పారుదల ఉన్నతాధి అధికారి ప్రత్యేక చొరవ చూపారు. మూడునెలల కిందట పనులు ప్రారంభిస్తుండగా అటవీశాఖ అధికారులు పనులు చేయవద్దని ప్రాజెక్టు అటవీలో ఉందని, అనుమతులు పొందాలని అడ్డుకున్నారు. ఈ క్రమంలో సాగునీటీశాఖ అధికారులు కలెక్టర్ దృష్టికీ తీసుకెల్లారు. ఈవిషయం మంత్రి దృష్టికి వెల్లింది. అభివృద్ది పనులను అడ్డ కోవడమె పనిగట్టుకుని పనిచేస్తున్నారా? అనిమంత్రి జిల్లా అధికారిని ప్రశ్నించినట్లు తెలిసింది. ఈక్రమంలో గౌరారం ప్రాజెక్టు పనులకు రెండురోజుల కిందట అనుమతులు ఇచ్చినట్లు తెల్సింది. రెండు రోజుల్లో పనులు ప్రారంభించ నున్నట్లు సమాచారం. ఎట్టకేలకు పనులు ప్రారంభం కానున్నాయని తెలవడం తొ పలు గ్రామాల రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ ప్రాజెక్టు నీళ్ల ఎన్నో ఏండ్లుగా వృధాగా పోయి గోదావరి నదిలో కలిసేది. ప్రాజెక్టు పనులు వర్షాకాలం రాకముందె పూర్తిచేస్తె, వేలాది ఎకరాల భూములు సాగుదలకు వస్తాయి. ఆరుగ్రామాల రైతు కుటుంబాలు, వ్యవసాయ కూలీలు,,పాడిసంపద అభివృద్దిలోకి రానున్నాయి. మంత్రిసీతక్క కృషితో నిధులు మంజూరి చేశారు రైతుల మొర ఆలకించి పాటిపడ్డారు.

# నర్సంపేట చపాట(దొడ్డు) మిర్చికి భౌగోళిక గుర్తింపు

**-ఫలించిన తిమ్మంపేట రైతుల కృషి**

**-తిమ్మంపేట ఎఫ్‌పివో పేరుమీద**

**దృవీకరణ పత్రం మంజూరి**

నర్సంపేట, ఏప్రిల్ 2, ప్రభాతవార్త

వరంగల్ జిల్లా నర్సంపేట ప్రాంతంలో పండుతున్న చపాట మిర్చికి అంతర్జాతీయ గుర్తింపు లభించింది. జియాలాజికల్ ఇండికేషన్(జీఐ) ట్యాగ్ లభించడం వలన ప్రపంచ స్థాయిలో నర్సంపేట మిర్చికి గొప్ప గుర్తింపు లభించడం ఎంతో హర్షనీయమని ఈ ప్రాంత రైతులు ప్రజాప్రతినిధులు, అధికారులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. మిర్చి పంట సాగులో ప్రధానంగా సన్నమిర్చి, దొడ్డు మిర్చి ఉంటాయి. 50 సంవత్సరాల నుంచి రాష్ట్రంలోనే నర్సంపేట ప్రాంత రైతులు సన్నమిర్చితో పాటు దొడ్డుమిర్చిని సాంప్రదాయ పంటగా సాగుచేస్తున్నారు. నర్సంపేట డివిజన్‌లోని దుగ్గొండి మండలం తిమ్మంపేట గ్రామానికి చెందిన రైతులు ఈ పంటను వారసత్వ పంటగా ప్రతి సంవత్సరం పండిస్తుంటారు. సన్నమిర్చి ముఖ్యంగా ఇతర రాష్ట్రాలకు ఎగుమతి చేయగా దొడ్డు మిర్చికి అత్యంత ప్రాముఖ్యత కలిగింది. ఈ మిర్చిని ముఖ్యంగా స్థానికులు పచ్చళ్లలో ఉపయోగిస్తుంటారు. అదేవిధంగా అంతర్జాతీయ మార్కెట్‌లో కూడా దొడ్డుమిర్చికి మంచి డిమాండ్ ఉండటం ఈ మిర్చిని సుగంద ద్రవ్యాలకు ఉపయోగించడం జరుగుతుంది. ప్రతి సంవత్సరం ఖరీఫ్ సీజన్‌లో అన్ని రకాల పంటలతో పాటు ఈ ప్రంటను కూడా సాగుచేస్తుంటారు. ముఖ్యంగా వర్షాకాలం ప్రారంభం కాగానే రైతులు పత్తి, వరి, వేరుశనగ మొక్కజొన్న పంటలు సాగు చేస్తుంటారు. అయితే ఆగస్టు మాసంలో మిర్చి నారు పోస్తుంటారు. సెప్టెంబర్, అక్టోబర్ మాసంలో ఈ మిర్చిపంటను నాటుతుంటారు. డిసెంబర్ నుంచి మార్చి వరకు పంటను కోస్తుంటారు. ఈ పంట గత 50 సంవత్సరాల నుంచి ఈ ప్రాంతంలో విస్తృతంగా పండిస్తుంటారు. ప్రధానంగా డివిజన్‌లోని నర్సంపేట మండలం మాదన్నపేట, బాంజిపేట, చంద్రయ్యపల్లి, కమ్మపల్లి, దాసరిపల్లిలతో పాటు మరికొన్ని గ్రామాలు, దుగ్గొండి మండలం తిమ్మంపేట, మహ్మదాపురం, మాచినపల్లి తొగర్రాయి గ్రామాలతో పాటు మరికొన్ని గ్రామాల్లో పండిస్తుంటారు. నల్లబెల్లి మండలం రంగాపురం, ముచ్చింపుల, కొండాయిల్‌పల్లి గ్రామాల్లో సైతం ఈ పంటను సాగుచేస్తుంటారు. ముఖ్యంగా మిర్చిపంటను అతి జాగ్రత్తగా సస్యరక్షణ చర్యలు చేపట్టి చీడపీడల నుండి రక్షిస్తుంటారు. 40 సంవత్సరాల క్రితం పంటను





పండించడం ఎంతో సులువుగా ఉండేది. వాతావరణ పరిస్థితులు అనుకూలించి ఎరువులు, పురుగు మందులు తక్కువగా వాడేవారు. పశువుల పేడ, కొద్దిపాటి ఎరువులు వేస్తే పంట అధికంగా దిగుబడి వచ్చి రైతులు లాభాలు పొందేవారు. రాను రాను వాతావరణ కాలుష్యం వలన భూమిలో సారం కోల్పోవడం పురుగుల ఉధృతి పెరగడం క్రిమికీటకాలు అధికంగా పెరగడం ఆనవాయితీగా మారింది. ఈ పంటను పండిస్తున్న రైతులు ఎన్నో అష్టకష్టాలు పడుతుంటారు. అన్ని పంటల కంటే మిర్చి పంట సాగు ఆశజనకంగా ఉండటం వలన రైతులు ఈ పంట సాగుపైనే ఎక్కువ మక్కువ పెంచుకుంటున్నారు. గత పది సంవత్సరాల నుండి పంటను సాగుచేస్తున్న రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతుంటారు. రాను రాను అధికంగా పెట్టుబడి కావటం దిగుబడి తగ్గుతుండటం వలన నష్టాల భారిన పడుతున్నారు. అయినప్పటికి తమ తాతలు, తండ్రులు పండించిన పంటను ఎన్ని కష్టాలైన ఓర్చుకొని పండిస్తున్నారు. ఎకరా మిర్చి పంటలో ఒకనోక సందర్భంలో రూ.2లక్షలకు పైగా ఆదాయం వచ్చిన సందర్భాలు ఉన్నాయి. అదేవిధంగా దొడ్డు మిర్చి మూడు సంవత్సరాల క్రితం క్వింటాకు రూ.లక్ష పలికిన సందర్భంగా ఉంది. క్వింటా మిర్చి అమ్మితే తులం బంగారం కొనుక్కొవచ్చనే సంబురంతో రైతులు ఈ పంట సాగువైపు మొగ్గుచూపారు. ఈ పంట సాగు కోసం ఉద్యానవన శాఖ అధికారులు సైతం రైతులను ప్రోత్సహిస్తూ ఎన్నో సలహాలు, సూచనలు ఇస్తున్నారు. వాతావరణ పరిస్థితుల్లో అధిక మార్పులు రావడం చీడ పీడలు, అధికంగా ఆశించడం దీనికి తోడు వైరస్ ప్రభావం వల్ల గత ఐదు సంవత్సరాల నుంచి రైతులు మిర్చి పంట సాగు చేసి నష్టాల భారిన పడుతున్నారు. అయినప్పటికి పట్టువిడువని విక్రమార్కుడిలా రైతులు ఎంతో సాహసం చేస్తూ పంటను పండించి అధిక లాభాలు పొందాలనే లక్ష్యంతో అంతర్జాతీయ




మార్కెట్‌లోకి తరలిస్తున్నారు. కాగా నాలుగు సంవత్సరాల క్రితం అప్పటి ప్రభుత్వం రైతులను సంఘాలుగా ఏర్పాటు చేసి ప్రోత్సహించాలనే లక్ష్యంతో వ్యవసాయ శాఖ అధికారులు, ఉద్యానవన శాఖాధికారులు ఆయా గ్రామాల్లో రైతులను ఐక్యం చేసి ఎఫ్‌పివో ఫార్మర్ ప్రొడ్యూసర్ ఆర్గనైజర్‌లుగా సంఘాలను ఏర్పాటు చేసి ప్రోత్సహకాలను అందించేందుకు కృషి చేస్తున్న క్రమంలో దుగ్గొండి మండలం తిమ్మంపేట గ్రామంలో చిల్లి ఫార్మర్స్ అసోసియేషన్ సంఘాన్ని ఏర్పాటు చేశారు. రైతులందరు ఐక్యమై ఒక ఫర్టిలైజర్ షాపును కూడా ప్రారంభించారు. ఈ క్రమంలో మా ప్రాంతంలో పండే చపాట మిర్చికి మంచి ధర పలుకడం వల్ల అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు తీసుకురావాలనే లక్ష్యంతో ఈ ప్రాంత రైతులు అధికారులు సహకారంతో కొండా లక్ష్మణ్‌బాపూజి అర్టికల్చర్ యూనివర్సిటి వారికి దరఖాస్తు చేసుకున్నారు. ప్రతి సంవత్సరం ఉద్యానవన శాఖాధికారులు ఈ ప్రాంతంలో పండిన మిర్చిని పరిశీలించి పరీక్షల నిమిత్తం ల్యాబ్‌లకు పంపించి పరీక్షలు నిర్వహింప చేసేవారు. మిర్చి నాణ్యతను గుర్తించి అధికారులు భారత దేశంలో ఇంతటి శ్రేష్టమైన పంటను ఎక్కడ పండించరని కేవలం నర్సంపేట ప్రాంతంలోనే పండిస్తారని దృవీకరించారు. మిర్చిపంటకు భౌగోళిక గుర్తింపు ఇవ్వాలనే లక్ష్యంతో అధికారులు సైతం ఎంతో కృషి చేశారు. ప్రతి సంవత్సరం నర్సంపేట డివిజన్‌లో సుమారు 20వేల ఎకరాలకు పైగా మిర్చి సాగు చేస్తుంటారు. దీనిలో సుమారు 40 శాతం రకం మిర్చిని సాగు చేస్తుంటారు. కాగా నాలుగు సంవత్సరాలు తిమ్మంపేట రైతులు భౌగోళిక గుర్తింపు కోసం ఎదురుచూస్తు వాచ్చారు. ఈ రైతులను అప్పటి అధికారులతో పాటు అప్పటి ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి సైతం ప్రోత్సహించారు. ఏడాది క్రితం ఈ ప్రాంతంలో పండే చపాట మిర్చికి అంతర్జాతీయ గుర్తింపు వస్తుందని దీని వల్ల భవిష్యత్‌లో అంతర్జాతీయ స్థాయిలో మార్కెట్ చేసుకునే సౌకర్యం కూడా లభిస్తుందని అధికారులు రైతులను ప్రోత్సహించారు. ఈ క్రమంలో తిమ్మంపేట రైతులు భౌగోళిక గుర్తింపు కోసం చేసిన కృషి నేడు ఫలించిందని చెప్పవచ్చు. కొండా లక్ష్మణ్‌బాపూజి అర్టికల్చర్ యూనివర్సిటి నుంచి జిల్లాలోని నర్సంపేట ప్రాంతంలో పండుతున్న చపాట మిర్చికి అంతర్జాతీయ గుర్తింపు వచ్చినట్లు ఈ గుర్తింపు దుగ్గొండి మండలం తిమ్మంపేట ఎఫ్‌పివో సంఘం పేరు దృవీకరణ పత్రం జారీ చేశారు. ఏదేమైనప్పటికి దేశంలోనే నర్సంపేట మిర్చి రైతులు ఎంతో ఘనత సాధించారని చెప్పవచ్చు. ఇందుకు ఈ ప్రాంత రైతులు అధికారులకు, ధన్యవాదాలు తెలుపుతున్నారు.

**– వారసత్వ పంటగా చపాట మిర్చిని సాగుచేస్తున్నం**

**– రైతు నరహరి రాజ్‌కుమార్‌రెడ్డి**



తమ గ్రామంలో మిర్చి పంటను వారసత్వ పంటగా సాగు చేస్తున్నామని తిమ్మంపేట గ్రామానికి చెందిన చిల్లి ఫార్మర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు నరహరి రాజ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. గత యాభై అరవై సంవత్సరాల నుంచి మా తాతలు తండ్రులు సన్నమిర్చితో పాటు చపాట మిర్చిని కూడా పండించే వారని ఈ మిర్చికి స్థానిక మార్కెట్‌లోనే కాకుండా అంతర్జాతీయ మార్కెట్‌లో మంచి గుర్తింపు రావడం వల్ల తాము ఈ పంటను ఒక సాంద్రపాయ పంటగా సాగు చేస్తున్నామన్నారు. పది సంవత్సరాల క్రితం పంట ఆశించిన మేర దిగుబడి వచ్చి లాభాలు వచ్చినప్పటికి గత ఐదు సంవత్సరాల నుంచి తామెర పురుగు ఆశించడం, ఇతర తెగుళ్ళు, వైరస్‌లు రావడం వల్ల ప్రతి సంవత్సరం నష్టాలు చవిచూస్తున్నామన్నారు. తమ ప్రాంతంలో పండే నాణ్యమైన మిర్చికి జాతీయ స్థాయిలో గుర్తింపు తేవాలనే లక్ష్యంతో తాము రైతు సంఘంగా ఏర్పడి ఎంతో కృషి చేశామన్నారు. తాము పండించిన పంటకు అధిక రేటు కల్పించే విధంగా అధికారులు, ప్రజాప్రతినిధులు చర్యలు తీసుకోవాలని కోరారు. కొండా లక్ష్మణ్‌బాపూజి హార్టికల్చర్ యూనివర్సిటి నుంచి తమ గ్రామ ఎఫ్‌పివో పేరా జియో ట్యాగింగ్ సర్టిఫికెట్ వచ్చినట్లు సమాచారం అందిందని అందుకు నాలుగేండ్లుగా తాము చేసిన కృషి ఫలించిందని రాజ్‌కుమార్‌రెడ్డి హర్షం వ్యక్తం చేశారు.

## విద్యార్థులకు అందించే భోజనంలో నాణ్యతప్రమాణాలు పాటించాలి

**-జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్ సింగ్**

**-వసతి గృహాలను అకస్మికంగా**

**తనిఖీచేసి తగు సూచనలు చేశారు**

గార్ల, ఏప్రిల్2 ప్రభాతవార్త:

వసతి పరిసరాలు, వంటగది డైనింగ్ గది,లను ఎప్పటికపుడు పరిశుభ్రంగా ఉంచుతు పరిశుభ్రమైన వాతావరణంలో నాణ్యత ప్రమాణాలతో కూడి భోజనం విద్యార్థులకు అందించాలని జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్ సింగ్ ఆదేశించారు. బుధవారం స్థానిక గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాల, కస్తూరిబాగాంధి బాలికల హాస్టల్, ఎస్సి బాలికల, బాలుర వసతి గృహాలను కలెక్టర్ అకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. ఈసందర్భంగా వసతిగృహాలలో స్టోర్‌గది, డైనింగ్, తరగతి గదులను, పరిసరాలను పరిశీలించి తగు సూచనలు చేశారు. ప్రత్యేక శిక్షణ, తరగతుల నిర్వహణ, ప్రశ్న, జవాబు పత్రాల నమూనాలపై అవగాహన, మద్యాహ్న భోజనం, తదితర



విషయాలపై విద్యార్థులతో మాట్లాడుతు ఆరాతీసారు. విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా అనుకూలమైన పరిస్థితులు, వాతావరణాన్ని కల్పించాలని, దీంతో విద్యార్థులకు చదువుపై ఆసక్తి పెరుగుతుందని సూచించారు. వేసవికాలం కావున వసతి గృహాలలో నీటికొరత లేకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లకు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. విద్యార్థుల చదువు పట్ల ప్రత్యేకశ్రద్ద వహించాలని, విద్యార్థుల వ్యక్తిగత పరిశుభ్రత, మానసిక వికాసం కోసం ప్రత్యేక తరగతులను నిర్వహిస్తు వారి గమనిస్తు అవగాహన కల్పించాలని బోధనాసిబ్బందికి సూచించారు. ఈకార్యక్రమంలో ఆయా వసతి గృహాల వార్డెన్‌లు, బోధనా సిబ్బంది, తదితరులున్నారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఇంటర్నల్ క్వాలిటీ అష్యూరెన్స్ సెల్ ఆధ్వర్యంలో విస్తృత సమావేశం

నర్సంపేట, ఏప్రిల్ 2, ప్రభాతవార్త



డిగ్రీ కళాశాల అటానమస్ నర్సంపేటలో ఇంటర్నల్ క్వాలిటీ అష్యూరెన్స్ సెల్ ఆధ్వర్యంలో విస్తృత సమావేశం బుధవారం నిర్వహిం చారు. ఈ సమావేశానికి ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ మల్లం నవీన్ అధ్యక్షత వహించగా,ఐక్యూఏసి కో ఆర్డినేటర్ డా.బైరి సత్యనారాయణ ప్రధాన వక్తగా వ్యవహరించారు.ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ మల్లం నవీన్ మాట్లాడుతూ కళాశాలలో అన్ని విభాగాలు ప్రతి సెమిస్టర్లో బోధనతో పాటు,ఆక్షన్ ప్లాన్ ప్రకారం కొన్ని అదనపు కార్యక్రమాలను నిర్వహిస్తూ కళాశాల మరియు విద్యార్థుల సర్వతోముఖభివృద్దికి కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో డా.కందాల సత్యనారాయణ, ఎంఎంకె రైముద్దీన్, ఎస్ కమలాకర్, డా.ఎం.సోమయ్య, డా.బి.గాయత్రి, రాంబాబు, రాజీరు, రుద్రాణి, రజిత, భూక్య భద్రు, సంధ్య, పూర్ణచందర్, వీరన్న, రమేష్, ఏఓ అనిత, మాధవి, గ్లోరీ, నిజాం, భార్గవి, ఆనందరావు, శ్రీనివాస్, దేవేందర్, లక్ష్మి, దివ్య, ఆఫీస్ సిబ్బంది సాల్మన్, వీరన్న, లావణ్య పాల్గొన్నారు.

# ఐదు నెలలైనా అందని కుటుంబ సమగ్ర సర్వే పారితోషికం

**ఎప్పుడు ఇస్తారో? అధికారులకే స్పష్టత లేకపాయే!**

**డాటా ఎంట్రీకి అర్బన్ లో ఇచ్చి, రూరల్ లో ఇవ్వకపోవడంలో ఆంతర్యం ఏమిటో...?**

**అధికారుల పర్యవేక్షణ మీద ఉన్న శ్రద్ధ పారితోషికం పై లేకపాయే..**

**కలెక్టర్ గారు జర మమ్మల్ని కనికరించండి.**

**పారితోషికం కోసం సర్వే సిబ్బంది ఎదురుచూపు!**

*వరంగల్ బ్యూరో, ప్రభాత వార్త*

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 2024 నవంబర్ లో ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన సమగ్ర కుటుంబ సర్వే లో వరంగల్ జిల్లాలో విధులు నిర్వహించిన ఉపాధ్యాయులు, ఇతర శాఖల ఉద్యోగులకు అందవలసిన పారితోషికం ఐదు నెలలైనా అందకపోవడంతో వారు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సర్వే పనులు చేయించడంలో అప్రమత్తం చేసి సకాలంలో పూర్తి చేయించుటకు అనునిత్యం పర్యవేక్షి ంచిన గ్రామ, మండల అధికారులు ఆగ మేఘాలతో పూర్తి చేయించారు. అదే అధికారులను పారితోషకం గురించి అడిగితే, ఎప్పటి వరకు ఇస్తారో...? కనీసం చెప్పలేని పరిస్థితి నెలకొంది. ఆగమేగాలతో పనులు పూర్తి చేయించుటకు ఆసక్తి కనపరిచిన అధికారులకే, పారితోషికం ఎప్పటి వరకు ఇస్తారో అనే దానిపైన స్పష్టత లేక డోలయమానములో ఊగిసలాడుతున్న పరిస్థితి వరంగల్ జిల్లాలో నెలకొన్నది. వరంగల్ గ్రేటర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో మాత్రం డాటా ఎంట్రీ చేసిన ఆపరేటర్లకు పారితోషకం చెల్లించారని, జిల్లాలోని రూరల్ మండలాల్లో పనిచేసిన డాటా ఎంట్రీ ఆపరేటర్లు, సర్వే సిబ్బంది పారితోషకం అందజేయకపోవడంలో ఆంతర్యం ఏమిటోనని సర్వే చేసిన ఉద్యోగులు విచారం వ్యక్తం చేస్తున్నారు. అసలు ఇస్తారా...? లేదా....? అనే సందిగ్గత లో సర్వే చేసిన సిబ్బంది ఆందోళన చెందుతున్నారు. ఇటీవల (ఈనెల 21న) ఉపాధ్యాయ సంఘాల నాయకులు టీఎస్ యుటిఎఫ్ ప్రతినిధుల ఆధ్వర్యంలో జిల్లా రెవెన్యూ అధికారి (డిఆర్ఓ) విజయలక్ష్మి ్మకి వినతి పత్రం అందజేశారు. అయినప్పటికీ పారితోషకం అందలేదు. ఐదు నెలలైనా పారితోషికం అందించడంలో అధికారులు నిమ్మకు నిరుత్తినట్లుగా వ్యవహరిస్తున్నారని డాటా ఎంట్రీ ఆపరేటర్లు, సర్వే సిబ్బంది ప్రభుత్వంపై అసంతృప్తిని వ్యక్తపరుస్తున్నట్లు తెలిపారు. సర్వే కాలంలో ఎలాంటి సెలవులకు అవకాశం లేకుండా నిర్బంధంగా పనులు చేయించుకుని పారితోషకం ఇవ్వకపోవడం నీరుస్తున్నట్లుగా వ్యవహరిస్తున్నారని విమర్శిస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ ప్రత్యేక చొరవ తీసుకొని డాటా ఎంట్రీ ఆపరేటర్లకు సర్వే సిబ్బందికి రావలసిన పారితోషకం వెంటనే ఇప్పించాలని కోరుతున్నారు.

## ఎల్కతుర్తి లో భారతీయ రాష్ట్ర సమితి రజతోత్సవ సభ పనులకు భూమి పూజ విజయవంతం

**160 ఎకరాల సభ స్థలం 1200 ఎకరాలలో కార్యకర్తలకు కూర్చోవడానికి..**

**ఏర్పాటు కొట్లాడి తెచ్చుకున్నా తెలంగాణ ప్రజలు బానిసలు కావొద్దు.....**

**హనుమకొండ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్......**

*ప్రభాత వార్త ఏల్కతుర్తి*

మండలములోని చింతలపల్లి లో బుధవారం రోజుబిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభకు భూమి పూజా కార్యక్రమం నిర్వహించిన జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్..మాజి రాజ్యసభా సభ్యులు కెప్టెన్ లక్ష్మి ్మ కాంతారావు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రజతోత్సవ సభకు 33 జిల్లలనుండ్డి రాష్ట్రం మొత్తం 10 లక్షలకు పైగా జనం వస్తున్న సందర్భంగా సభ ప్రాంగణనికి బుధవారం రోజున భూమి పూజ కార్యక్రమం చేయడం జరిగిందనీ బిజెపి కాంగ్రెస్ పార్టీ ల పైన వ్యతిరేకతతో జనం ఉన్నందున సభ భారీ ఎత్తున సక్సెస్ అయ్యే అవకాశం ఉన్నందున సభ ప్రాంగణా పనులను బుధవారం నా ప్రారంభించడం జరుగుతుందనీ రాష్ట్రం నాలుగు మూలల నుంచి వచ్చే కార్యకర్తలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా పార్కింగ్ సౌకర్యం అన్ని విధాల సౌకర్యాలు చేస్తున్నట్లు తెలిపారు..... అనంతరం మాజీ శాసనసభ్యులు ఒడితల సతీష్ కుమార్ మాట్లాడుతూ సభ కోసం భూములు ఇచ్చిన చింతలపల్లి రైతులకు కృతజ్ఞతలు తెలుపుతున్నామనీ రజతోత్సవ భారీ బహిరంగ సభను విజయవంతం చేసేందుకు నాయకులు కార్యకర్తలు అందరూ కష్టపడి పని చేయాలని సూచించారు 25ఏండ్ల పండుగను ఎల్కతూర్తి గడ్డమీద నిర్వహించుకోవడం కేసీఆర్ కు రుణపడి ఉంటామని అన్నారు 160 ఎకరాల్లో సభ నిర్వహించి 1200 ల నుండి 1600 ల ఎకరలవరకు కార్యకర్తలు కుచుంటారని అన్నారు పార్టీ మీటింగ్ కు వస్తున్న కార్యకర్తలకు వాటర్ బాటిళ్లు అందుబాటులో ఉండేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు ఎవరికీ ఇబ్బందులు జరగకుండా చూసుకునేందుకు కార్యకర్తలు స్థానిక నాయకులు కష్టపడి పని చేయాలని తెలిపారు ఈ కార్యక్రమంలో మాజీ రాజ్యసభ సభ్యులు కెప్టెన్ లక్షీ ్మకాంతారావు మాజీ మంత్రివర్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు శాసనసభ్యులు పళ్ళ రాజేశ్వర్ రెడ్డి ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి తక్కల్లపల్లి రవీందర్ రావు మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి. నరేందర్ చల్ల ధర్మారెడ్డి శంకర్ నాయక్ గ్యాదారి బాలమల్లు మాజి జెడ్పీ చైర్మన్ మారేపల్లి సుధీర్ కుమార్ మాజి చెర్మెన్లు మర్రి యాదవ రెడ్డి వాసుదేవ రెడ్డి సతీష్ రెడ్డి భరత్ కుమార్ రెడ్డి సింతం సదానందం ఒడితల ఇంద్రనీల్ కార్పొరేటర్లు బొంగు అశోక్ యాదవ్ సో ద కిరణ్ నాయకులు నరేండ్ల శ్రీధర్ కొండపాక రఘు, రాకేష్ రెడ్డి పులి రజనీకాంత్ జోరిక రమేష్ రామ్మూర్తి చింతల యాదగిరి రాష్ట్ర సోషల్ మీడియా కన్వీనర్ వై సతీష్ రెడ్డి స్థానిక నాయకులు మండల పార్టీ అధ్యక్షులు పిట్టల మహేందర్ సింగిల్ విండో చైర్మన్ శ్రీపతి రవీందర్ గౌడ్ వైస్ చైర్మన్ శేషగిరి మాజీ ఎంపీపీ మేకల స్వప్న మాజీ వైస్ ఎంపీపీ తంగెడ నగేష్ రైల్వే బోర్డు సభ్యులు యేల్తూరీ స్వామి మాజీ ఎంపిటిసిల ఫోరం అధ్యక్షులు కడారి రాజు మాజీ మండల అధ్యక్షులు పోరెడ్డి రవీందర్ రెడ్డి మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ తంగెడ మహేందర్ రాష్ట్ర నాయకులు గోల్లె మహేందర్ సోషల్ మీడియా మండల అధ్యక్షులు గుండేటి సతీష్ మొదలగు టీఆర్ఎస్ కార్యకర్తలు భూమి పూజలో పాల్గొన్నారు......





వరంగల్ వార్త

## వేసవిలో నీటి ఇబ్బందులు కలుగ కుండా చర్యలు చేపట్టండి

**వరంగల్ మేయర్ గుండు సుధారాణి**

**వడ్డేపల్లి ఫిల్టర్ బెడ్ లో క్షేత్ర స్థాయి లో పరిశీలన.**

*వరంగల్ బ్యూరో, ప్రభాత వార్త*

వేసవిలో వరంగల్ నగర ప్రజలకు నీటి ఇబ్బందులు కలుగ కుండా చర్యలు చేపట్టాలని నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. గ్రేటర్ వరంగల్ నగరం లో నీటి సరఫరా తీరును పరిశీలించే క్రమం లో మేయర్ బుధవారం నగర పరిధి లోని



వడ్డేపల్లి ఫిల్టర్ బెడ్ తో పాటు ధర్మ సాగర్ నుండి 1000 ఏం ఎల్ డి డయా పైప్ లైన్ ద్వారా నీటి సరఫరా జరిగే వాల్వ్ ను కడిపికొండ రాజీవ్ గృహ కల్ప ప్రాంతం లో మేయర్ ఆకస్మికం గా సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ రాంపూర్ ఖిలా వరంగల్ ప్రాంతం లో నీటి సరఫరా లో అంతరాయం ఏర్పడినట్లు తన దృష్టికి రావడం జరిగిన నేపథ్యం లో కడిపికొండ ప్రాంతం లో వాల్వ్ ను పరిశీలించడం జరిగిందని నీటి సరఫరా లో ఏర్పడ్డ అవాంతరాలకు గల కారణాలను అధికారులను మేయర్ అడిగి తెలుసుకొని మాట్లాడుతూ హన్మకొండ వరంగల్ ప్రాంతాలకు నీటి సరఫరా లో ఇబ్బందులు లేకుండా ఇరు ప్రాంతాలకు సమానం గా నీటి సరఫరా జరిగేలా చర్యలు చేపట్టాలని లీకేజీల ద్వారా నీటి వృథా జరిగే అవకాశం ఉన్నందున ఎప్పటికపుడు అరికట్టి నీటి సరఫరా సక్రమం గా జరిగేలా ఏ ఈ లు నిత్యం క్షేత్ర స్తాయి లో పర్యటిస్తూ నీటి సరఫరా లో ఏర్పడే సమస్యలను పరిష్కరించాలని డి ఈ లు వారి పని తీరును పర్యవేక్షి ంచాలని మేయర్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఈ ఈ లు శ్రీనివాస్ రవికుమార్ సంతోష్ బాబు మహేందర్ మాధవి లత డిఈ లు సారంగం కార్తీక్ రెడ్డి ఏ ఈ లు రామన్న మొజామిల్ మేనక హబీబ్ తదితరులు పాల్గొన్నారు.

## మానవ అక్రమ రవాణాపై కళాశాల విద్యార్థులకు అవగాహన

*వరంగల్ క్రైమ్, ప్రభాత వార్త*

మానవ అక్రమ రవాణాపై యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ విభాగం, పోలీస్ కళా బృందం, సుబేదారి పోలీసుల ఆధ్వర్యంలో బుధవారం న్యూసైన్స్ కళాశాల విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా హనుమకొండ సుబేదారి పోలీస్ స్టేషన్ ఎస్ హెచ్ ఓ సత్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ చిన్నారులతో ఎలాంటి పనులు చేయించుకోవద్దన్నారు. నవజాత శిశువులను అక్రమంగా దత్తత తీసుకోవడం నేరమని, ఎవరైనా ఇలాంటి చర్యలకు పాల్పడితే డయల్ 100 లేదా చైల్డ్ హెల్ప్ న్కు సమాచారం ఇవ్వాలని ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో సుబేదారి ఏ. హెచ్. టి. యూ ఇన్స్ స్పెక్టర్ వెంకన్న తో పాటు ఎస్.ఐలు, జాగృతి కళాబృందం సభ్యులు పాల్గొన్నారు.



జనగామ వార్త

## హెచ్ సియు భూముల వేలం పాటను ఆపాలి

*బచ్చన్నపేట, ఏప్రిల్ 2 ప్రభాతవార్త :*



హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయ భూముల వేలంపాటను ఆపాలని ప్రశ్నించిన విద్యార్థులు, సిపిఎం నాయకులపై విద్యార్థి సంఘం నాయకులపై పెట్టిన అక్రమ కేసులను వెంటనే ఏత్తివేయాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు విజేందర్, మండల కార్యదర్శి బెల్లంకొండ వెంకటేష్ డిమాండ్ చేశారు. సిపిఎం నాయకులు, విద్యార్థుల అక్రమ అరెస్టులను నిరసిస్తూ సిపిఎం రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు బుధవారం బచ్చన్నపేట చౌరస్తాలో ప్లకార్డులతో నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కంచా గచ్చిబౌలిలోని 400ఎకరాల యూనివర్సిటీకి సంబంధించిన భూములను ప్రభుత్వం వేలం పాటను తక్షణమే ఆపి విశ్వవిద్యాలయానికి భూములను అప్పగించాలని డిమాండ్ చేశారు. భూమిలోకి కార్పోరేట్ శక్తులు ప్రవేశిస్తే పర్యావరణం దెబ్బతింటుందని జీవ వైవిధ్యం నాశనం అవుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. భవిష్యత్తులో నూతన భవనాలు వసతి గృహాలు కోర్సులు తదితర అనేక అవసరాలకు ఉపయోగపడే భూములను విశ్వవిద్యాలయానికే కేటాయించాలని డిమాండ్ చేశారు. విద్యార్థులు ప్రజల న్యాయమైన డిమాండ్ ను ఆలోచన చేయకుండా ప్రశ్నించిన విద్యార్థులను రాజకీయ పార్టీలను నిరంకుశంతో అణచివేస్తుందని విమర్శించారు. యూనివర్సిటీకి సంబంధించిన భూముల పై ప్రభుత్వం అడుగుపెట్టి అర్హత లేదని అన్నారు. భవిష్యత్తు లో విశ్వవిద్యాలయాలను పరిశోధన కేంద్రాలుగా మార్చి అభివృద్ధి చేయడం మానేసి యూనివర్సిటీలలోకి ప్రభుత్వం కార్పోరేట్ శక్తులను ప్రోత్సహించడం ఏమిటి అని ప్రశ్నించారు. ప్రభుత్వం వెంటనే తన నిర్ణయాన్ని వెనక్కి తీసుకొని 400 ఎకరాల భూమి హెచ్‌సియుకు అప్పగించాలని, రాష్ట్రవ్యాప్తంగా అక్రమంగా అరెస్టు చేసిన సిపిఎం నాయకత్వాన్ని విడుదల చేసి విద్యార్థులపై అక్రమ కేసులు ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ప్రజలను కలుపుకొని దీర్ఘ కాల ఆందోళనలకు సిద్ధమవుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు మిన్నలాపురం ఎల్లయ్య భైరగోని బలరాములు తాడెం రాములు గోలకొండ ఈదమ్మ రామగళ్ళఅశోక్ కడకంచి బాలరాజు మురళి పొన్నాల రాజవ్వ మానేపల్లి భూమయ్య ఎర్ర కనకయ్య సిద్ధ రాములు గడ్డల ఎల్లవ్వ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఈఎంటీ దినోత్సవం

*జనగామ టౌన్, ఏప్రిల్ 2 ప్రభాతవార్త :*



నిరంతరం ఎక్కడ ఆపద వచ్చినా అందరికీ గుర్తుకు వచ్చేది 108అంబులెన్స్.. ఎందరో ప్రాణాలను కాపాడి వైద్య చికిత్స అందిస్తూ ప్రాణాలను కాపాడుతున్న 108 ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్స్ (ఈఎంటీ) దినోత్సవం సందర్భంగా జిల్లా కేంద్రంలోని ఎంసీహెచ్ 108 కార్యాలయంలో బుధవారం జాతీయ ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్స్ (ఈ ఎం టీ) దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా జనగాం జిల్లా 108 మేనేజర్ మండ శ్రీనివాస్ ఆద్వర్యంలో ఉద్యోగుతో కలిసి కేక్‌కట్ చేసి వేడుకలను నిర్వహించారు. అత్యవసర పరిస్థితులలో అత్యవసర చికిత్స చేసి ఎందరో ప్రాణాలు కాపాడిన ఘనత ఈఎంటి లది అని తెలిపారు. జాతీయ ఈఎంటి లా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో 108 ఉద్యోగులు బిల్లా రాజు, శాగ రాంబాబు, మామిడి రాకేష్, కల్యాణి, మల్లేష్, రాజు, రవి, కృష్ణ, గోపి, రాజేష్, సాయి తదితరులు పాల్గొన్నారు.

# విప్లవ జోహార్ల మధ్య రేణుకకు కన్నీటి వీడ్కోలు

**- విప్లవగానాలతో దద్దరల్లిన కడవెండి**

**- అంతిమయాత్రలో నేతల ఘన నివాళులు**

*పాలకుర్తి, ఏప్రిల్ 2 ప్రభాతవార్త :*

పోలీసుల ఎదురు కాల్పుల్లో చత్తీస్‌గడ్‌లో మృతిచెందిన మావోయిస్టు అగ్ర నాయకురాలు



రేణుక అలియాస్ భాను మృతదేహం బుధవారం ఉదయం జనగామ జిల్లా దేవరుప్పుల మండలం కడవెండికి చేరుకుంది. పేదల జీవితాల్లో వెలుగులు నింపేందుకు అడవిబాట పట్టి విప్లవోద్యమంలో అసువులుబాసిన మావోయిస్టు స్పెషల్ జోన్ కమిటీ సభ్యులు గుమ్మడవెల్లి రేణుక అలియాస్ భాను అలియాస్ చైతు అలియాస్ సరస్వతి అంతిమ సంస్కారాలు ఎర్రజెండా రెపరెపలు.. విప్లవ జోహార్లతో అశ్రునయనాలమధ్య ముగిశాయి. అర్ధరాత్రి కడవెండి గ్రామానికి చేరుకున్న రేణుక మృతదేహాన్ని చూసి గ్రామ ప్రజలంతా కన్నీటిపర్యంతమయ్యారు. బుధవారం రేణుక మృతదేహానికి విప్లవ సంఘాల, ప్రజా సంఘాల నాయకులు, విప్లవ రచయితల సంఘం నాయకులు, మాజీ మావోయిస్టులు ఘనంగా నివాళులు అర్పించారు. అంతిమయాత్రలో దేవరుప్పుల మండలంలోని పలు గ్రామాల ప్రజలతో పాటు ఇతర రాష్ట్రాల నుండి నాయకులు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని ఘననివాళులు అర్పించారు.

**- ఉద్యమకారుల హత్యలను నిలిపివేయాలి..:**

విప్లవోద్యమాలను అణచివేసేందుకు కుట్రలు పన్నిన ప్రభుత్వం ఎన్‌కౌంటర్లు చేయిస్తు ఆపరేషన్ కాగర్ పేరుతో ఉద్యమకారులను హత్యచేస్తుందని విప్లవసంఘాల నాయకులు పేర్కొన్నారు. రేణుక మృతదేహానికి



నివాళులర్పించిన అనంతరం వారు మాట్లాడుతూ బూటకపు ఎన్‌కౌంటర్ల పేరుతో చేసునతన్న వన్నీకూడా ప్రభుత్వ హత్యలేనని, చతిస్గడ్ ,మహారాష్ట్ర, ఒరిస్సా, తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్ సరిహద్దు ప్రాంతాల్లో ఉన్న అడవుల్లో మైనింగ్ కార్యకలాపాలు అడ్డుకున్నందుకే ఎన్కౌంటర్ల పేరుతో ఆదివాసీలను హత్యలు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆపరేషన్ కాగర్ ను వెంటనే నిలిపివేయాలని కోరారు. రేణుక తన కలంతో ఎన్నో కవితలు, పుస్తకాలు రాసి ఆదివాసులను చైతన్యపరిచిందని, ప్రజా ఉద్యమాన్ని నిలబెట్టిందని తెలిపారు. పాలకవర్గాలు సాల్వా జూదం నరహంతక ముఠాను ఏర్పాటు చేసి పేద పీడిత ఆదివాసులపై మారణకాండ కొనసాగిస్తున్న తరుణంలో వారికి వ్యతిరేకంగా ఎన్నో పోరాటాలు చేసిన త్యాగశీలి అని కొనియాడారు.



**-మరోమారు ఎరుపెక్కిన కడవెండి..:**

ఉద్యమాల పురిటిగడ్డ కడవెండి గ్రామం గుమ్మడవెల్లి రేణుక మృతితో మరోమారు ఎరుపెక్కింది. సాయుధ పోరాటం నుంచి మొదలు నేటి వరు జరిగిన పోరాటాలలో ఎంతోమంది ఉద్యమకారులు మృతిచెందారు. గుమ్మడవెల్లి రేణుక ఉన్నత విద్యలో గోల్డ్‌మెడల్ సాధించినప్పటికీ భూమికోసం భుక్తికోసం అడవిబాట పట్టి అగ్రనేతల సరసన చేరింది. అడవి బిడ్డల క్షేమం కోసం జీవితాన్ని సైతం త్యాగం చేసింది. కాగా రేణుక అంతిమయాత్రలో అడుగడుగున జననీరాజనం పలుకుతూ పాలకవర్గాలకు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ రేణుక స్ఫూర్తిని, ఆశయాలను కొనసాగిస్తామని నేతలు రెడ్ సెల్యూట్ చేశారు. అంతిమయాత్రలో దాదాపు ఆరు వేల మందికి పైగా ప్రజలు పాల్గొని వీడ్కోలు పలికారు.

**- అంతిమ యాత్రలో ప్రజాప్రతినిధులు**

**- ప్రజాసంఘాల నివాళులు..:**

కడవెండి గ్రామంలో మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు, జనగామ నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డితో పాటు స్థానిక బీఆర్ఎస్ నాయకులు మృతదేహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అమరవీరుల బంధుమిత్రుల సంఘం అధ్యక్షురాలు పద్మ కుమారి, పౌర హక్కుల సంఘం అధ్యక్షుడు గడ్డం లక్ష్మణ్, నారాయణరావు, వీక్షణం సంపాదకులు ఎన్. వేణుగోపాల్, శాంతక్క, విరసం నాయకుడు పాణి, తెలంగాణ ప్రజా ఫ్రంట్ నాయకులు రవి చందర్, బి.రమాదేవి, చైతన్య మహిళా సంఘం నాయకురాలు అనురాధ, కళ, మొగిలిచర్ల భారతక్క, గాజర్ల అశోక్ అలియాస్ ఐతు, డెమోక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ నాయకులు అల్లం ప్రదీప్ రెడ్డి, సుదర్శన్, ఇప్ప రాంరెడ్డి, మా భూమి సంధ్య, వేముల పుష్ప, అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య పల్స నిర్మల, ఉస్మానియా విద్యార్థి నాయకులు పృథ్వి, స్టాలిన్, ప్రజా కళామండలి నుండి రాజ నర్సింహ, జర్నలిస్టు నాయకులు ఎంవీ రమణ, స్నేహలత, వనజ, మలుపు బాల్ రెడ్డి, గద్దర్ కొడుకు సూర్యం, వరవరరావు కూతుర్లు అనల, సహజ, పవన, కటకం సతీష్, సింగరేణి కార్మిక సంఖ్య నాయకుడు హుస్సేన్, తెలంగాణ యూత్ ఫెడరేషన్ నాయకుడు పనికెర మోహన్ రాజు, కాకతీయ యూనివర్సిటీ ప్రొఫెసర్ కాత్యాయని విద్మహే, తెలంగాణ ఉద్యమకారుడు సీఎల్ యాదగిరి పాల్గొన్నారు. అనంతరం శ్మశానవాటికలో రేణుక చితికి తల్లిదండ్రులు గుమ్మడవెల్లి సోమయ్య, జయమ్మ, కుటుంబ సభ్యులు రాజశేఖర్, .ఈవీకే ప్రసాద్ నిప్పంటించారు.

# సన్నబియ్యం సద్వినియోగంచేసుకోవాలి

**- ఎమ్మెల్యే కడియం శ్రీహరి**

*రఘునాథపల్లి, ఏప్రిల్ 2 ప్రభాతవార్త :*

సన్నబియ్యంను లబ్ధిదారులు దళారులకు అమ్ముకోకుండా సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే కడియం శ్రీహరి తెలిపారు. రఘునాథపల్లి మండలం అశ్వరావుపల్లి, జాఫర్ గూడెం, రఘునాథపల్లి గ్రామాలలో రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన తెల్లరేషన్ కార్డుదారులకు సన్నబియ్యం పంపిణీ కార్యక్రమం ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే కడియం శ్రీహరి హాజరయ్యారు. ఈ సందర్భంగా రేషన్‌కార్డు లబ్ధిదారులకు సన్నబియ్యం పంపిణీ చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ సన్నబియ్యం పంపిణీ చెస్తున్న సీఎంరేవంత్ రెడ్డి పేరు కూడా అదే స్థాయిలో గుర్తిండిపోతుందన్నారు. ఇప్పటి వరకు ఇచ్చిన దొడ్డు బియ్యం అక్రమ మార్గల్లో రాష్ట్రం దాటి, దేశం దాటి పోతున్న నేపథ్యంలో ప్రభుత్వం అందించే బియ్యం పేదల కడుపు నింపాలనే ఆలోచనతో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెల్లరేషన్ కార్డు కలిగిన ప్రతీ కుటుంబానికి ఒక్కరికీ



6కిలోల చొప్పున ఉచిత సన్న బియ్యం పంపిణీ పథకానికి శ్రీకారం చుట్టారని తెలిపారు. దేశంలో ఏరాష్ట్రం చేయని సాహసం తెలంగాణ ప్రభుత్వం చేసిందన్నారు. సన్నబియ్యం పంపిణీలో ఎలాంటి అవినీతి, అక్రమాలకు తావులేకుండా అధికారుల పర్యవేక్షణ ఉండాలని సూచించారు. ఎన్నికల సమయం లో ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు కాలువల వెంట తిరుగుతూ అధికారులతో సమీక్షలు నిర్వహిస్తూ కాలువల నిర్మాణం, పూడికతీత, చెట్ల తొలగింపు వంటి పనులను వేగవంతం చేసి ఈ రోజు జీడికల్ వరకు గోదావరి జలాలు తీసుకురాగాలిగమని అన్నారు. మరో ఏడాదికాలంలో నియోజకవర్గం లోని ప్రతీ ఎకరానికి సాగు నీరు అందించే బాధ్యత నాదని హామీ ఇచ్చారు. నియోజకవర్గ అభివృద్ధే నా ఏకైక ఎజెండా అని, నియెెాజకవర్గాన్ని అన్నిరం గాలలో అభివృద్ధి చేసే వరకు విశ్రమించ నని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జనగామ ఆర్డీవో కే. గోపిరామ్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మారజోడు రాంబాబు, పిఎస్ఎస్ చైర్మన్ గంగిడి నరసింహారెడ్డి తాసిల్దార్ ఎండి.మోసిన్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కోళ్ల రవి గౌడ్, జిల్లా ఉపాధ్యక్షులు లింగాల జగదీష్ చందర్‌రెడ్డి, మాజీ జెడ్పీటిసి బొల్లంఅజయ్, మేకల నరేందర్, కావాటి భాస్కర్, తూముకుంట్ల సురేందర్‌రెడ్డి, అధికారులు, నాయకులు, కార్యకర్తలు, మహిళలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# సన్నబియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించిన నర్సంపేట మార్కెట్ కమిటీ చైర్మన్

నర్సంపేట, ఏప్రిల్ 2, ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్ర కంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన సన్నబియ్యం పంపిణీ కార్యక్రమంలో భాగంగా బుధవారం గ్రామంలో సన్నబియ్యం పంపిణీ కార్యక్రమాన్ని మార్కెట్ కమిటీ చైర్మన్ పాల్వాయి శ్రీనివాస్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రేషన్ కార్డు కలిగిన ప్రతి ఒక్కరికి సన్నబియ్యం అందించడమే లక్ష్యంగా రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తోందన్నారు. రేషన్‌కార్డు ఉన్న ప్రతి ఒక్కరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, పేద ప్రజల కోసమే కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి చీకటి స్వరూప ఒదయ్య గౌడ్, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వరగంటి కుమారస్వామి, పిఏసిఎస్ సొసైటీ డైరెక్టర్ ఇస్లావత్ గోపి, ఉపాధ్యక్షులు ఇస్లావత్ నరస్, సాసరపల్లి నవీన్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

**దుగ్గొండిలో:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ప్రవేశపెట్టిన సన్నబియ్యం పంపిణీ కార్యక్రమాన్ని నర్సంపేట ఆర్డీవో ఉమారాణి మండల కేంద్రంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి నిరుపేదకు సన్నబియ్యం వరం లాంటిదన్నారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట మార్కెట్ కమిటీ చైర్మన్ పాలాయి శ్రీనివాస్, ఎంఆర్ రవిచంద్రారెడ్డి, నర్సంపేట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తోకల శ్రీనివాస్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు ఎర్రల్ల బాబు, దంజ్యనాయక్, చెన్నూరి కిరణ్‌రెడ్డి, కొలిపాక బిక్షపతి, శ్రీనివాస్, నర్సింగరావు, హింగోలి రాజేశ్వర్‌రావు, శివాజీ, కూరతోట సురేష్, మండల ప్రకాష్, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



**నల్లబెల్లిలో :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన నిరుపేదలకు చౌకదరల సన్నబియ్యం పథకం మండలంలో అట్టహాసంగా ప్రారంభమైంది. మండల కేంద్రంతో పాటు రుద్రగూడెం, శనిగరం, అర్షనపల్లి గ్రామాలల్లో రేషన్‌షాపుల్లో సన్నబియ్యం పథకాన్ని లబ్దిదారులకు అందించే కార్యక్రమాన్ని నర్సంపేట ఆర్డీవో పి.ఉమారాణి, నర్సంపేట వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ పాలాయి శ్రీనివాస్ లాంచనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా పాలాయి శ్రీనివాస్ మాట్లాడుతూ పేద ప్రజలకు కడుపునిండా పౌష్టికరమైన భోజనాన్ని అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆదేశానుసారం ఈ కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు ఆయన పేర్కొన్నారు. వీరి వెంట తహసీల్దార్ ముప్పు కృష్ణ, ఎంపిడివో నర్సింహామూర్తి, ఎంపివో టి.రవి, ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# నర్సంపేట వార్త

## మృతుల కుటుంబాలను పరామర్శించిన టీపీసీసీ సభ్యులు

నర్సంపేట, ఏప్రిల్ 2, ప్రభాతవార్త



నర్సంపేట పట్టణానికి చెందిన వడ్డెర కాలనీ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రాపోలు వెంకట్ స్వామి, 16వ వార్డు బిఆర్ఎస్ మాజీ కౌన్సిలర్ భర్త వేల్పుగొండ రాజు, నర్సంపేట ప్రముఖ వ్యాపారి మల్లాది శ్యాంసుందర్ రెడ్డి అనారోగ్యంతో మరణించగా వారి కుటుంబ సభ్యులను టీపీసీసీ సభ్యులు పెండెం రామానంద్ పరామర్శించి ఓదార్చారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా ఓబీసీ ఒర్సు తిరుపతి, నర్సంపేట పట్టణ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మాదాసి రవికుమార్, మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ వేముల సాంబయ్య గౌడ్, మాజీ కౌన్సిలర్ ములకల సాంబయ్య, పట్టణ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు దూడేల సాంబయ్య, ఓబీసీ జిల్లా ఉపాధ్యక్షులు మేరుగు సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

# నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం

నర్సంపేట, ఏప్రిల్ 2, ప్రభాతవార్త

నర్సంపేట పట్టణంలోని భారతీయ జనతా పార్టీ పట్టణ అధ్యక్షులు గూడూరు సందీప్ ఆధ్వర్యంలో గత 5 సంవత్సరాల నుండి పేద మధ్యతరగతి ప్రజలకు ఉచిత రేషన్ ఇస్తున్నటువంటి భారత ప్రధాని నరేంద్రమోడీకి రేషన్ షాప్ దగ్గర పాలాభిషేక కార్యక్రమంలో ముఖ్య అతిథిగా బిజెపి వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణాప్రతాప్‌రెడ్డి హాజరై ప్రధానమంత్రి మోడీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. అనంతరం గరీబ్ కళ్యాణ్ అన్న యోజన పథకం కింద వస్తున్నట్టు లబ్దిదారులకు వివరించి అక్కడ ఉన్న కేంద్ర ప్రభుత్వ సహాయాన్ని క్లుప్తంగా వివరించే బోర్డును ప్రజలందరూ వీక్షించే విధంగా రేషన్ షాప్ ముందు అమర్చడం జరిగింది. అనంతరం స్థానిన కార్యాలయంలో ఏర్పాటు చేసినటువంటి పత్రిక సమావేశంలో వారు మాట్లాడుతూ ప్రధానమంత్రి గరీబ్ కళ్యాణ్ అన్న యోజన పథకం కింద ప్రతి సంవత్సరం తెలంగాణకు 10వేల కోట్ల రూపాయలు ఖర్చు కేంద్ర ప్రభుత్వం భరిస్తుందని మరియు రాష్ట్రంలో ప్రతి ఒక్క లబ్దిదారునికి 5కిలోల బియ్యం చొప్పున ఇస్తుందని రాష్ట్ర ప్రభుత్వం కేవలం ఒక కిలోకి మాత్రమే ఖర్చు భరిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్లమెంట్ కో కన్వీనర్ కట్ల రామచంద్రారెడ్డి, ఓబీసీ మోర్చ రాష్ట్ర అధికార ప్రతినిధి గద్దం ఆంజనేయులు, జిల్లా కార్యదర్శి గుడిపూడి రాధాకృష్ణ, నర్సంపేట రూరల్ మండల అధ్యక్షులు తనుగుల అంబేద్కర్, దుగ్గొండి మండల అధ్యక్షులు నేదురు రాజేందర్, నల్లబెల్లి మండల అధ్యక్షుడు తడుక వినయ్, ఖానాపురం మండల అధ్యక్షుడు రాదారపు అశోక్, నెక్కొండ మండల అధ్యక్షుడు నాయిని అశోక్, జిల్లా కౌన్సిల్ మెంబర్స్ బుద్దిరెడ్డి ప్రతాప్‌రెడ్డి, గంగిడి మహేందర్‌రెడ్డి, పొడిల్ల రామ్‌చందర్, జల్లి మధు, జిల్లా నాయకులు, ఆబోతు రాజుయాదవ్, తదితరులు పాల్గొన్నారు.



**నల్లబెల్లిలో....:** మండల కేంద్రంతో పాటు రుద్రగూడెం, శనిగరం, అర్షనపల్లి గ్రామాలలోని రేషన్ షాపుల ముందు దేశ ప్రధాని నరేంద్రమోడి చిత్రపటానికి బిజెపి శ్రేణులు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి తడుక అశోక్‌గౌడ్ మాట్లాడుతూ ప్రధానమంత్రి గరీబ్ కళ్యాణ్ అన్నయోజన పథకం కింద ప్రతి పేదవాడికి సన్నబియ్యాన్ని అందించి పౌష్టికాహారాన్ని అందించడమే లక్ష్యంగా ఈ పథకం ప్రవేశపెడితే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం తామే ఇస్తున్నట్లుగా గొప్పలు చెప్పుకుంటూ ఈ పథకానికి సంబంధించిన బ్యానర్‌పై ప్రధాని నరేంద్రమోడి కేంద్ర ప్రభుత్వానికి సంబంధించిన ఫోటో పెట్టక పోవడం విడ్డూరంగా ఉందని ఆయన పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కేవలం పది శాతం నిధులు విడుదల చేస్తే ఈ ఉచిత రేషన్ బియ్యానికి కేంద్ర ప్రభుత్వం 90 శాతం నిధులు విడుదల చేసి ఉచితంగా అందజేయడం నిజం కాదా అని గుర్తు చేశారు. సొమ్ము ఒకరిది సోకు మరొకరిదిలా ఉందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా రాజకీయాలు పక్కనపెట్టి కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న సంక్షేమ పథకాలకు రాష్ట్ర ప్రభుత్వం వినియోగించుకున్నప్పటికి ఆ బ్యానర్‌పై కేంద్ర ప్రభుత్వం, ప్రధాని ఫోటోను తప్పకుండా పెట్టాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు తడుక వినయ్‌గౌడ్, జిల్లా కౌన్సిల్ సభ్యులు, పార్టీ కార్యకర్తలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు. అనంతరం నరేంద్రమోడి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు.

**నెక్కొండలో....:** నెక్కొండ మండలంలోని రెడ్లవాడ డీలర్ చాగంటి శ్రీదేవి, యాదలక్ష్మి రేషన్‌షాపులో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సన్నబియ్యం పథకాన్ని పిసిసి సభ్యులు సొంటిరెడ్డి రంజిత్‌రెడ్డి బుదవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ రాజ్‌కుమార్, నెకొనంకడ ఎంపిడివో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బక్కి అశోక్, నర్సంపేట కోర్టు ఏజిపి అడ్వకేట్ బండి శివకుమార్, కుసుమ చెన్నకేశవులు, మార్కెట్ కమిటి డైరెక్టర్ దూదిమెట్ల కొమురయ్య, ఆవుల శ్రీనివాస్; వేణుగోపాల్, రావుల రాజు, సుంకరబోయిన రాజశేఖర్, బాలాజీ, బర్ల వీరభద్రం, దుదిమెట్ల రాజు, యాదగిరి, రవి, వెంకట్రాం, చిన్న ధర్మయ్య, బదావత్ సూర్య, కప్పల నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## గౌరవ జూనియర్ సివిల్ జడ్జిని మర్యాదపూర్వకంగా కలిసిన నూతన బార్ అసోసియేషన్ కార్యవర్గం

నర్సంపేట, ఏప్రిల్ 2, ప్రభాతవార్త



నర్సంపేట కోర్టులో బుధవారం నూతనంగా బార్ అసోసియేషన్ 2025-26 కార్యవర్గం ఎన్నికైన సందర్భంగా సీనియర్ న్యాయవాదుల గౌరవ జూనియర్ సివిల్ జడ్జికి కార్యవర్గాన్ని పరిచయం చేశారు. గౌరవ జూనియర్ జడ్జి నూతన కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం బార్ నూతన కార్యవర్గం చేత కోర్ట్ ఆవరణలో వనప్రేమీ మొక్కలు నాటించారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు కొడిదెల సంజయ్ కుమార్, సీనియర్ న్యాయవాదులు పింగిలి మాధవ రావు, అంబటి శ్రీనివాస్, తోగరు నరసింహరెడ్డి, కొమ్ము రమేష్ యాదవ్, పుట్టపాక రవి, ఆర్ లక్ష్మీనారాయణ, బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి మోటూరి రవి తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన పది పరీక్షలు

చెన్నారావుపేట, ఏప్రిల్ 2, ప్రభాతవార్త



పదో తరగతి వార్షిక పరీక్షలు బుదవారం ప్రశాంతంగా ముగిశాయి. ఈ పరీక్షలు ఈ నెల 21న ప్రారంభమై ఏప్రిల్ 2 వరకు కొనసాగాయి. మండల కేంద్రం చెన్నారావు పేట హైస్కూల్‌తో పాటు అమీనాబాద్ మోడల్ పాఠశాలలో పరీక్ష కేంద్రాలు కొనసాగాయి. ఆయా పరీక్షా కేంద్రాల్లో విద్యార్థులు నిబంధనల మేరకు పరీక్షల్లో పాల్గొన్నారు. ఎలాంటి ఘటనలు జరగకుండా ఎస్‌ఐ రాజేష్‌రెడ్డి ఆధ్వర్యంలో పోలీసు బందోబస్తు నిర్వహించారు. కాగా వార్షిక పరీక్షలు పూర్తి కావడంతో విద్యార్థులంతా కేరింతలతో ఉల్లాసంగా పరీక్ష కేంద్రాల నుంచి బయటికి వచ్చి సంతోషం వ్యక్తం చేశారు.

# ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకలు

నర్సంపేట, ఏప్రిల్ 2, ప్రభాతవార్త

నర్సంపేట పట్టణంలోని పాపన్న గౌడ్ సెంటర్లో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 317వ వర్ధంతి కార్యక్రమం విగ్రహ కమిటీ ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా విగ్రహం కమిటీ అధ్యక్షులు సొల్తీ సారయ్య గౌడ్, ప్రధాన కార్యదర్శి అనంతుల రమేష్ గౌడ్, కోశాధికారి ఉద్యోగుల శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో పాపన్న గౌడ్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఆరెల్లి శ్రీనివాస్ గౌడ్, జూలూరి హరిప్రసాద్ గౌడ్, నీలారావు నరేందర్, సాంబరాతి మల్లేశం, వేముల రవి గౌడ్, సొల్తీ సాంబయ్య గౌడ్, బత్తిని సాంబయ్య గౌడ్, సొల్తీ పెద్ద సాంబయ్య గౌడ్, సొల్తీ మధు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



# సర్ధార్ సర్వాయి పాపన్న ఆశయాలు బహుజనులకు ఆదర్శ మార్గాలు

*భూపాలపల్లి, ఎప్రిల్02, ప్రభాతవార్త*

సర్ధార్ సర్వాయి పాపన్న గౌడ్ ఆశయాలు బహుజనులకు ఆదర్శ మార్గాలని తెలంగాణ గౌడ సంక్షేమ సంఘం జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు శ్రీపతి ప్రభాకర్ అన్నారు. బహుజన పోరాట యోదుడు సర్ధార్ సర్వాయి పాపన్న గౌడ్ 31వ వర్ధంతిని పురస్కరించుకొని బుధవారం జిల్లా కేంద్రంలోని విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ప్రభాకర్‌గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ చరిత్రలో బహుజనుల ఆత్మగౌరవానికి, సామాజిక న్యాయ సాధనకు ప్రతీకగా నిలిచిన మహానీయుడు సర్ధార్ పాపన్న అని అన్నారు. ప్రతి ఏటా ఎప్రిల్ 2న జరుగు ఆయన వర్ధంతి వేడుకలను గ్రామ గ్రామాన నిర్వహించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఆయన మహోన్నత జీవన ప్రయాణాన్ని,



పోరాట స్ఫూర్తిని బహుజనులు స్మరించుకోవాలన్నారు. చిన్న నాటి నుండే అన్యాయాలపై తిరుగుబాటు భావాన్ని పెంపొందించుకొని బహుజన సమాజంపై జరిగిన అన్యాయాలు, అణచివేతలు చూసి చలించి పోరాటం చేసే సంకల్పంను ఎన్నుకున్నాడని అన్నారు. 1675లో ప్రథమంగా 12 సహచరులతో కలసి తిరుగుబాటు సాగించగా అతని న్యాయపరమైన పోరాటానికి మద్దతు పెరిగి వేలాది మంది ఆయనను అనుసరించారని అన్నారు. ఆయన స్ఫూర్తితో ముందుకు సాగాలని ప్రభాకర్‌గౌడ్ కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు తడుక సుధాకర్‌గౌడ్, మాజీ జడ్పీటీసీ కంకటి రాజవీరుగౌడ్, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ అశోక్, మాజీ కౌన్సిలర్‌లు ముంజాల రవీందర్, పానుగంటి శ్రీనివాస్, రాష్ట్ర, జిల్లా నాయకులు కొండపాక సాంబయ్య, తాటి అశోక్, పులి వేణు, పెరుమాండ్ల తిరుపతి, ముత్యాల రాజబాబు, గండి చిరంజీవి, పాలకుర్తి మధు, జగన్, సంపత్, గట్టు రవీందర్, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

# జయశంకర్ వార్త

## ప్రజా ప్రభుత్వంలో సన్న బియ్యం పంపిణీ

**జిల్లా ఆర్టిఏ మెంబర్ రామచంద్రయ్య**

*భూపాలపల్లి రూరల్, ఏప్రిల్ 02, ప్రభాతవార్త:*



ప్రజా ప్రభుత్వంలో ఒక్కొక్కరికి ఆరు కిలోల సన్నబియాన్ని ఉచితంగా పంపిణీ చేస్తున్నట్లు రానున్న రోజులలో కొత్త రేషన్ కార్డులు కూడా జారీ చేయనున్నట్లు జిల్లా ఆర్టిఏ మెంబర్ రామచంద్రయ్య, కమలాపూర్ మాజీ సర్పంచ్ తోట సంతోష్ లు తెలిపారు. బుధవారం ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ఆదేశాల మేరకు భూపాలపల్లి మండలంలోని కమలాపూర్ గ్రామంలో సన్న బియ్యం పంపిణీ చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సివిల్ సప్లై అధికారులు, రెవెన్యూ అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు అంబాల శ్రీనివాస్, పార్టీ కార్యకర్తలు , నాయకులు గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## నూతన ఆర్ధిక సంవత్సరంలో 46.54 లక్షల టన్నుల టార్గెట్

*భూపాలపల్లి, ఎప్రిల్02, ప్రభాతవార్త*

భూపాలపల్లి ఏరియా గనులలో ఈ ఆర్ధిక సంవత్సరంలో సింగరేణి యాజమాన్యం 46,54,000 టన్నుల బొగ్గును వెలికితీయాలని లక్ష్యంగా నిర్ణయించిందని జనరల్ మేనేజర్ ఏనుగు రాజేశ్వర్‌రెడ్డి తెలిపారు. అండర్ గ్రౌండ్ గనులలో 11, 54,000 టన్నులు చేయాల్సి ఉండగా కేటికే 1వ గనిలో 2,50,000, కేటికే 5లో 3,00,000, కేటికే 6లో 1,80,000, కేటికే 8లో 4,24,000టన్నులు ఉత్పత్తి చేయాలని లక్ష్యంగా ఉందన్నారు. అదే విధంగా ఉపరితల గనులలో 35,00,000 టన్నులు ఉత్పత్తి చేయాల్సి ఉండగా అందులో కేటికే ఓసీపీ 02లో 15,00,000, కేటికే ఓసీపీ 03లో 20,00,000 టన్నులు ఉత్పత్తి చేయాల్సి ఉందన్నారు. భూపాలపల్లి ఏరియాలో నూతనంగా సంస్థలోకి వస్తున్న బదిలీ వర్కర్ కార్మికులు విధులకు సక్రమంగా హాజరు కావటం లేదని, ఏరియాలో 40 శాతం గైర్హాజర్ ఉండటం వలన ఆశించిన మేరకు ఉత్పత్తి జరగటం లేదన్నారు. గైర్హాజర్ కార్మికుల కోసం ఈ నెల 8న కార్మిక కుటుంబాలకు కౌన్సిలింగ్ నిర్వహించటం జరుగుతుందన్నారు. ఈ కౌన్సిలింగ్‌లో సేవా మెంబర్స్, యూనియన్ ప్రతినిధులు హాజరు అవుతారని వెల్లడించారు.

## నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

*భూపాలపల్లి, ఎప్రిల్02, ప్రభాతవార్త*

భూపాలపల్లి మున్సిపాలిటి పరిధిలోని మంజూర్‌నగర్ ఫీడర్ మరమ్మతు సందర్భంగా గురువారం విద్యుత్ సరఫరాకు అంతరాయం ఉంటుందని ఆ శాఖ ఏఈ విశ్వాస్‌రెడ్డి విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు. మంజూర్‌నగర్ 11 కేవీ ఫీడర్‌పై చెట్ల కొమ్మలు తీయుట, మరమ్మతు పనుల దృష్ట్యా కలెక్టర్ ఆఫీస్, మంజూర్‌నగర్, జీఎంఆర్ వెంచర్, వెంగళ్‌రావ్ వెంచర్, బీసీ కాలనీ, మాదవరావుపల్లి, కుందూర్‌పల్లి ప్రాంతాల్లో ఉదయం 8 గంటల నుండి మద్యాహ్నం 12.30 వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం కల్గుతుందన్నారు. విద్యుత్ వినియోగదారులు అంతరాయంకు సహకరించాలని కోరారు.

## ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 315 వర్ధంతి వేడుకలు

*గణపురం ఏప్రిల్ 2 ప్రభాతవార్త*

మండల కేంద్రంలోని కల్లుగీత కార్మిక సొసైటీ ఆవరణలో సంఘం అధ్యక్షుడు మాదాసు రవి గౌడ్ అధ్యక్షతన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 315 వర్ధంతి వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. కేజీ కే ఎస్ జిల్లా అధ్యక్షుడు బత్తిని శివశంకర్ గౌడ్ మాజీ సర్పంచ్ లు నారగాని దేవేందర్ గౌడ్ మోటపోతుల శివశంకర్ గౌడ్ గౌడ సంఘం జిల్లా నాయకులు ల్యాదళ్ల సమ్మయ్య గౌడ్ గుర్రం తిరుపతి గౌడ్ మాజీ అధ్యక్షులు అరెల్లి రాజు, గుర్రం సురేష్ గడ్డమీది రవీందర్, మదాసు అర్జున్ గౌడ్ మార్క మొగిలి గౌడ్ పాలకవర్గ ఉపాధ్యక్షులు కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



## తెలంగాణ ఉద్యమకారుడు సాయన్న సేవలు మరువలేనివి

**బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మోతె కరుణాకర్ రెడ్డి**

*గణపురం ఏప్రిల్ 2 ప్రభాతవార్త*



తెలంగాణ ఉద్యమకారుడు, దివంగత ముక్కెర సాయన్న గౌడ్ సేవలు మరువలేనివని బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు మోతె కరుణాకర్ రెడ్డి అన్నారు. ముక్కెర సాయిలు గౌడ్ ప్రథమ వర్ధంతి కార్యక్రమం బుధవారం మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. మండల బీఆర్ఎస్ నాయకులు హాజరై సాయన్న చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ 23 ఏండ్లు సాయన్న బీఆర్ఎస్ పార్టీకి ఎనలేని సేవలు అందించారన్నారు. పార్టీ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటూ ఇటు పార్టీ శ్రేణులు, అటు ప్రజల గుండెల్లో అలుపెరగని ఉద్యమ నాయకుడిగా తనదైన ముద్ర వేసున్నారన్నారు. భౌతికంగా సాయన్న మన మధ్య లేకపోయినా ఎప్పుడూ మన మనస్సులోనే ఉంటారని అన్నారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు బైరగాని కుమారస్వామి గౌడ్, భూపాలపల్లి మార్కెట్ కమిటీ మాజీ చైర్మెన్ పొలసాని లక్ష్మి ృ నరసింహారావు, పీఏసీఎస్ మాజీ చైర్మన్ పోరెడ్డి పుర్ణ చంద్రారెడ్డి, డాక్టర్ జన్నయ్య, కసిరెడ్డి వెంకటరమణారెడ్డి, కట్ల శంకరయ్య, పులిగిల్ల సమ్మయ్య, బత్తిని శివ శంకర్ గౌడ్, తంగెళ్లపెల్లి వెంకట్ చారి, ఈర్ల రాజు, ఆలూరి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చేది ఒక్క కిలో బియ్యం మాత్రమే

**ఊర నవీన్ రావు మండల అధ్యక్షులు**

*గణపురం ఏప్రిల్ 2 ప్రభాతవార్త*



ప్రతి ఏడాదికి పదివేల కోట్లు ఖర్చు చేస్తున్న కేంద్రం ఒక్కో కిలో కు40 రూపాయలను వెచ్చిస్తున్నది ఈ మొత్తం కూడా కేంద్రమే భరిస్తున్నది అలాగే కరోనా ఆపద సమయం నుంచి పేదలకు ఇబ్బంది కాకుండా ఉచిత పథకాన్ని నిరాటంకంగా ఇప్పటికీ కేంద్రం కొనసాగిస్తున్నది కేంద్రం ఐదు కిలోలు అందియగా రాష్టం ఒక్క కిలో మాత్రమే కలుపుతున్నారు . సన్నబియ్యానికి 10 రూపాయలు మాత్రమే కలిపిన రాష్ట్ర ప్రభుత్వం దీంతో మొత్తం మేమే ఇస్తున్నట్టు రాష్ట్ర ప్రభుత్వం గొప్పలు చెప్పుతుంది ఇవన్నీ స్థానిక ఎన్నికల కోసమే మీరు చెప్పిన ఆరు గ్యారెంటీలు అమలు చేయడం లో విఫలమై ప్రజలను మార్చడానికి కేంద్ర పథకాన్ని కూడా వాడుకోవడానికి దిగజారారు ఇక మీ మాయ మాటలు ప్రజలు నమ్మరు. రాబోయే కాలంలో స్థానికఎన్నికల్లో కాంగ్రెస్ కనుమరుగైపోతుంది. అని ఆయన అన్నారు.

## ఓసీపీ 02లో కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

*భూపాలపల్లి, ఎప్రిల్02, ప్రభాతవార్త*



భూపాలపల్లి ఏరియాలోని కేటికే ఓసీపీ 02 గనిలో పనిచేస్తున్న కార్మికుల సమస్యలను పరిష్కరించాలని తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం భూపాలపల్లి ఏరియా బ్రాంచీ వైస్ ప్రసిడెంట్ బడితెల సమ్మయ్య డిమాండ్ చేశారు. గనిలో పనిచేస్తున్న కార్మికులు పలు సమస్యలతో విధులు నిర్వహించటం కష్టంగా మారినందున అధికారులు స్పందించి తగు చర్యలు తీసుకోవాలని కోరారు. 450 శావల్‌లో ఏసీ సరిగా పనిచేయటం లేదని, కాలం పూర్తయిన శావల్‌ను తొలగించి మరో శావన్‌ను ఏర్పాటు చేయాలని కోరారు. ఎండకాలం సందర్భంగా కార్మికులకు తెల్ల టవల్స్‌ను అందజేయాలని, అన్ని షల్టర్ల మీద తుంగను వేయాలని, ఓసీపీ 02లో క్యాంటీన్‌లో ప్రవేట్ క్యాంటీన్ విధానంను రద్దు చేసి కంపనీ ఉద్యోగులచే నడిపించాలని కోరారు. అదే విధంగా అన్ని గదులలో కొత్త కూలర్‌లను ఏర్పాటు చేయాలని భూపాలపల్లి ఏరియా యాజమాన్యంను బడితెల సమ్మయ్య కోరారు.

## ముగిసిన పదవ తరగతి పరీక్షలు

*భూపాలపల్లి, ఎప్రిల్02, ప్రభాతవార్త*

జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని పరీక్షా కేంద్రాలలో బుధవారం సాంఘీకశాస్త్రం పరీక్ష ప్రశాంతంగా నిర్వహించినట్లు జిల్లా విద్యాశాఖ అధికారి యం రాజేందర్ తెలిపారు. జిల్లా వ్యాప్తంగా 3449 మంది విద్యార్థులకు 3442 మంది హాజరు కాగా 7గురు గైర్హాజర్ అయినట్లు తెలిపారు. డీఈఓ రాజేందర్ రంగయ్యపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, చెల్పూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, గణపురం ఆదర్శ పాఠశాలను సందర్శించారు. ప్రభుత్వ పరీక్షల నియంత్రణ అధికారి మందల రవీందర్‌రెడ్డి జిల్లా కేంద్రంలోని పరీక్షా కేంద్రాలను సందర్శించారు. పదవ తరగతి పరీక్షలు పూర్తి కావటంతో పరీక్షా కేంద్రాల వద్ద విద్యార్థులు సంతోషం వ్యక్తం చేశారు.



# వ్యవసాయ మార్కెట్‌లో చలివేంద్రం ఏర్పాటు

**-మార్కెట్ చైర్మన్ సుధాకర్‌నాయక్**

మహబూబాబాద్ అగ్రికల్చర్,ఏప్రిల్2,ప్రభాతవార్త: వేసవికాలం సమీపించినందున వ్యవసాయ మార్కెట్‌కు వచ్చే రైతులకు ఎలాంటి ఇబ్బంది కలుగకుండా మార్కెట్‌లో మూడు చలివేంద్రాలు బుధవారం ఏర్పాటు చేసినట్లు మహబూబాబాద్ వ్యవసాయ మార్కెట్ చైర్మన్ సుధాకర్‌నాయక్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు తమ సరుకులు విక్రయించేందుకు మార్కెట్ వచ్చిన సందర్భంలో త్రాగునీటి సమస్య లేకుండా ఇబ్బందులు పడొద్దనే సదుద్దేశ్యంతో చలివేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. చలివేంద్రంలో మినరల్ వాటర్‌ను ఉపయోగించనున్నట్లు తెలిపారు. అదేవిధంగా అమ్మముద్ధ కేంద్రాన్ని సందర్శించి నాణ్యమైన భోజనం రైతులకు అందించాలనే లక్ష్యంతో తెలంగాణ ప్రభుత్వం ఈ పథకాన్ని అమలు



చేయడం జరిగిందని, డోర్నకల్ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ డాక్టర్ జాటోతు రామచంద్రునాయక్ ప్రొత్సహంతో ఈ పథకం కొనసాగుతుందన్నారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ గత ప్రభుత్వంలో మేము మార్కెట్‌కు వచ్చిన సమయంలో సరైన సౌకర్యాలు లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నామన్నారు. త్రాగునీటి సమస్య, కనీస మౌలిక సదుపాయాలు లేక రైతులు అనేక ఇబ్బందలకు గురైనట్లు తెలిపారు. ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వంలో మార్కెట్ చైర్మన్ ఇస్లావత్ సుధాకర్‌నాయక్ ఆధ్వర్యంలో మార్కెట్‌లో చల్లని మంచినీటితో పాటు చక్కటి భోజనం అందిస్తున్నారని, ఇంటి దగ్గర తిన్న విధంగానే నాణ్యమైన భోజనం అందిస్తునందున మార్కెట్ యాజమాన్యానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. మార్కెట్‌లోకి స్వయంగా చైర్మన్ వచ్చి రైతులను మీకు ఎలాంటి ఇబ్బందులు నాకు నేరుగా తెలియజేయాలని వాటి పరిష్కారం దిశగా కృషిచేస్తానన్నారు. మార్కెట్‌కు వచ్చిన సరకును తక్షణమే కాంటాలు పెట్టించి రైతులకు నగదు అందేలా చూడాలని మార్కెట్ ట్రేడర్స్‌కు సూచించారు. అదేవిధంగా మార్కెట్ కమిటీ చైర్మన్ మార్కెట్‌ను మోడల్ మార్కెట్‌గా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో ముందుకు వెళ్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ ఉద్యోగులు కార్యదర్శి షంషీర్, సూపర్‌వైజర్ రమేష్, మార్కెట్ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## మహబూబాబాద్ వార్త



## సిఎం సహాయనిధిని సద్వినియోగం చేసుకోవాలి

**-ఎమ్మెల్యే భూక్య మురళినాయక్**

మహబూబాబాద్ బ్యూరో,ఏప్రిల్2,ప్రభాతవార్త:



సిఎం సహాయనిధి పేద ప్రజలు సద్వినియోగం చేసుకొవాలని మహబూబాబాద్ ఎమ్మెల్యే భూక్య మురళినాయక్ అన్నారు. బుధవారం లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ప్రజల సంక్షేమం కోసం అంకితభావంతో పనిచేస్తుందన్నారు. ఆర్ధికంగా వెనుకబడిన వర్గాలకు వైద్య చికిత్సల కోసం సిఎం సహాయనిధి ఎంతగానో సహాయపడుతుందన్నారు. సామాన్య ప్రజలకు ఆర్ధికబారం తగ్గించే దిశగా అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెడుతుందన్నారు. అదేవిధంగా సన్నబియ్యం పంపిణీలో ఎలాంటి అవకతవకలకు పాల్పడకుండా ప్రతి లబ్ధిదారునికి అందేలా చూడాలని అధికారులకు చెప్పారన్నారు. రైతు పండించిన ప్రతి గింజను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా నాయకులు, పట్టణ, మండల నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు, మాజీ కౌన్సిలర్లు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రభుత్వం యూనివర్సిటీ భూముల వేలాన్ని విరమించుకోవాలి

మహబూబాబాద్ టౌన్,ఏప్రిల్2,ప్రభాతవార్త:




హైద్రాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూముల వేలంపాటను తక్షణమే విరమించుకోవాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఆకుల రాజు డిమాండ్ చేశారు. బుధవారం స్థానిక వివేకానంద సెంటర్‌లో ప్రభుత్వ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రంగారెడ్డి జిల్లా సర్వే నెంబర్ 25లో 400ఎకరాల భూమిని ప్రభుత్వం విక్రయించవద్దని ప్రతిపక్ష పార్టీలతో పాటు విద్యార్ధి సంఘాలు పోరాటం చేస్తుంటే ప్రభుత్వం నిస్సిగ్గుగా భూముల విక్రయానికి పాల్పడుతుందన్నారు. ఆ భూమి పరిరక్షణ కోసం సిపియం పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలు నిర్వహిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో రాజమౌళి, రామ్మూర్తి, రాజు, యాకయ్య, నాగన్న, సైదులు, వెంకన్న, భాగ్యమ్మ, వెంకన్న, శ్రీనివాస్, రజాక్, లాలయ్య, రమాదేవి, ఉపేంద్ర, మహేందర్, వెంకన్న, సింహాద్రి, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## సన్నబియ్యం పథకం బలహీన వర్గాలకు వరం

**-గుగులోతు వెంకట్‌నాయక్**

మహబూబాబాద్ టౌన్,ఏప్రిల్2,ప్రభాతవార్త:



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సన్నబియ్యం పథకం బలహీన వర్గాలకు వరం అని టిపిసిసి ఎస్టిసెల్ రాష్ట్ర కోఆర్డినేటర్ గుగులోతు వెంకట్‌నాయక్ అన్నారు. బుధవారం 16వ వార్డు రాహుల్‌నగర్, హనుమంతరావు కాలనీలో సన్నబియ్యం పథకాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం గత ఎన్నికల్లో ఇచ్చిన హామిలను ఒక్కొటిగా అమలు చేస్తుందన్నారు. ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలను చూసి ఓర్వలేని ప్రతిపక్షాలు బురదచల్లే ప్రయత్నాలు చేస్తున్నాయన్నారు. రేషన్‌కార్డులో ఉన్న ప్రతి ఒక్కరికి 6కిలోల చొపున రేషన్ బియ్యం పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. బడుగు బలహీన వర్గాలకు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఒద్ది నాగేష్, విజయ్, గఫూర్, నర్సిరెడ్డి, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## గార్లవాసి గంజిఉమాలతకి భగవద్గీత శ్లోకాల్లో బంగారు పతకం

గార్ల, ఏప్రిల్2 ప్రభాతవార్త:



కర్ణాటక రాష్ట్రంలోని మైసూర్ గణపతి సచ్చిదానందా స్వామి దత్తపీఠం నిర్వహించిన భగవద్గీత కంఠస్థపోటీల్లో గార్లపట్టణానికి చెందిన పద్మశాలి ముద్దుబిడ్డ గంజి ఉమాలత రవిశంకర్ ప్రతిభ కనబరిచి బంగారు పతకాన్ని కైవసం చేసుకున్నారు. కర్ణాటక రాష్ట్రం మైసూర్ గణపతి సచ్చిదానందస్వామి దత్తపీఠం ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయస్థాయి అన్‌లైన్ భగవద్గీత కంఠస్థ పోటీల్లో ఉమాలత పాల్గొని భగవద్గీత శ్లోకాల్లో 18అధ్యాయాలు, 700శ్లోకాలను చక్కటి ప్రతిభ కనబరుస్తు తనుకుబెనుకు లేకుండా అవలీలగా కంఠస్థం చేసి అందరిని అబ్బుర పరిచి ప్రథమస్థానంలో నిలిచి బంగారు పతకానికి ఎంపిక అయ్యారు. బుధవారం హైదరాబాద్‌లోని దుండిగల్ ఆశ్రమంలో గణపతి సచ్చిదానందాస్వామి చేతుల మీదుగా బంగారు పతకాన్ని అందుకున్నారు. జాతీయ స్థాయిలో బంగారు పతకాన్ని అందుకోవడం పట్ల పద్మశాలి సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి, మండల అద్యక్షులు అలవాల రామకృష్ణ, కమిటి సభ్యులు, ప్రముఖులు, విద్యావేత్తలు, హర్షం వ్యక్తం చేసి అభినందనలు తెలిపారు.

## యూనివర్సిటీ విద్యార్థులపై లాఠీచార్జి అమానుషం


గార్ల, ఏప్రిల్2 ప్రభాతవార్త:




హైదరాబాద్‌లోని సెంట్రల్ యూనివర్సిటీ భూములను బలవంతంగా లాక్కో వద్దని శాంతియుతంగా ఆందోళన చేస్తున్న విద్యార్థులపై లాఠీచార్జి చేయడం అమానుషమని, ప్రతిఒక్కరు తీవ్రంగా ఖండించాలని సిపిఎం మండల కార్యదర్శి అలవాల సత్యవతి కోరారు. విద్యార్థిసంఘాల నాయకులు, విద్యార్థులు, సిపిఎం నాయకుల అక్రమఅరెస్ట్, నిర్బంధాలను నిరసిస్తు పార్టి రాష్ట్రకమిటి పిలుపులో భాగంగా బుధవారం స్థానిక నెహ్రూసెంటర్‌లో మండల కమిటి ఆధ్వర్యంలో రాస్తారోకో నిర్వహించారు. ఈసందర్భంగా ఆమే మాట్లాడుతు సెంట్రల్ యూనివర్సిటీకి చెందిన 400ఎకరాల భూములను వేలం వేయవద్దని శాంతియుతంగా ఆందోళన చేస్తున్న విద్యార్థులపై లాటిచార్జి, విద్యార్థులకు మద్దతు తెలిపిన సిపిఎం నాయకులను అక్రమంగా అరెస్టులు, నిర్బంధాలు చేయడం ధారుణమన్నారు. యూనివర్సిటీ భూముల వేలంపాట తక్షణమే నిలిపివేయాలని, ఈఆందోళన కారులపై పెట్టిన అక్రమ కేసులను ఎత్తివేయాలని ఆమే ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండల నాయకులు వంగూరి పెద్ద వెంకటేశ్వర్లు, తాళ్లపల్లిరమా, చింతమౌనిక, బాగం లోకేశ్వ రావు, షేక్ మౌలానా, అలవాల రామకృష్ణ, మైసా అశోక్, మోహన్, సంగు నాగేంద్ర పవన్‌కుమార్, వెంకటేశ్వర్లు, తదితరులున్నారు.

## మానుకోట జిల్లా వైద్యాఆరోగ్యశాఖ అధికారిగా రవిరాథోడ్

మహబూబాబాద్ బ్యూరో,ఏప్రిల్2,ప్రభాతవార్త:



మహబూబాబాద్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిగా డాక్టర్ రవి రాథోడ్ బాధ్యతలు చేపట్టిగా బుధవారం తెలంగాణ పల్లె ధవాకానా ఆయూష్ వైద్యాధికారుల అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ కరుణాకర్ మర్యాదపూర్వకంగా కలసి పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. మహబూబాబాద్‌కు రెగ్యులర్ డియంహెచ్‌వో రావడం సంతోషకరంగా ఉందని తెలిపారు.

## విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌ల ప్రారంభం

**-ఎమ్మెల్యే భూక్య మురళినాయక్**

మహబూబాబాద్ టౌన్,ఏప్రిల్2,ప్రభాతవార్త: సమ్మర్ యాక్షన్ ప్లాన్‌లో భాగంగా మహబూబాబాద్ పట్టణంలో 5ట్రాన్స్‌ఫార్మర్‌లు ప్రారంభించినట్లు మహబూబాబాద్ ఎమ్మెల్యే భూక్య మురళినాయక్ తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విద్యుత్ ఎస్.ఈ నరేష్‌తో కలసి మాట్లాడుతూ పట్టణంలోని బుక్కబజార్, మున్సిపల్ ఆఫీస్ ఎదురుగా, శివాలయం వీది, హౌసింగ్‌బోర్డు కాలనీ, రామన్నపేట కాలనీలో నూతన ట్రాన్స్‌ఫార్మర్‌లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. డివిజనల్ ఇంజనీర్ ఆపరేషన్స్ విజయ్, అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్ సి.హెచ్ ప్రశాంత్ ఆధ్వర్యంలో విద్యుత్ వినియోగదారులకు విద్యుత్ ప్రమాధాలు, పొదుపుపై అవగాహన కల్పించారు. విద్యుత్ సమస్యల పరిష్కారంకై టోల్ ఫ్రి నెంబర్ 1912ను ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సూపరింటెండెంట్ ఇంజనీర్ పెది రాజ్యం, పెరుమాళ్ల విజయ్, ఎఈ సంగీత, రామకృష్ణ, విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు.

# వేలం విరమించుకోకపోతే ప్రభుత్వానికి పతనం తప్పదు

నెల్లికుదురు,ప్రభాతవార్త



హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూముల వేలంపాటను ఆపాలని, విద్యార్థులు ప్రజా సంఘాల పై పెట్టిన కేసులను విరమించుకోవాలని కోరుతూ సిపిఎం పార్టీ అద్వర్యం లో రాష్ట్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దగ్ధం చేశారు.ఈ సందర్భంగా సిపిఎం నెల్లికుదురు మండల కార్యదర్శి ఇసంపెల్లి సైదులు మాట్లాడుతూ.. రాష్ట్ర రాజకీయము భూమి కేంద్రంగా సాగుతున్నది భూముల్లో పేదలు ఎర్ర జెండాలను పాతిన కార్యక్రమాలను చూశాము కానీ భూమిని పరిరక్షి ంచాలని కార్పొరేట్ సంస్థలకు కట్టబెట్టొద్దని పోరాటాలు చేయడము అరుదుగా చూస్తాం రంగారెడ్డి జిల్లా సర్వేనెంబర్ 25 లో 400ఎకరాల భూమి ప్రభుత్వము అమ్మ వద్దని ప్రతిపక్ష పార్టీలతో పాటు విద్యార్థి సంఘాలు పోరాటం చేస్తుంటే ప్రభుత్వం నిస్సిగ్గుగా వేలం వేస్తోంది అని అన్నారు. వేలంపాట వేసి భూములను అమ్మడం వలన పర్యావరణ దెబ్బతింటుందని జీవ వైవిధ్యం నాశనం అవుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. అలాగే భవిష్యత్ తరాల విద్యార్థులకు చదువుకోవడం కోసం భూము లేకుండా పోతుందని ఆ భూములలో యూనివర్సిటీకి సంబంధించిన ఇతర పరిశోధనా సంస్థలను ఏర్పాటు చేయాలని కోరారు. ఆ భూమి పరిరక్షణ కోసం సిపిఎం పార్టీ పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలు చేస్తామని హెచ్చరించారు. అదేవిధంగా ఈ వేలంపాటను వెంటనే విరమించుకోవాలని ప్రతిపక్ష నాయకులపై విద్యార్థి సంఘాల నాయకులు పై పెట్టిన కేసులను వెంటనే విరమించుకోవాలని డిమాండ్ చేశారు. లేనిచో రాష్ట్ర ప్రభుత్వానికి పతనం తప్పదని హెచ్చరించారు, నీలమ్మ అనసూర్య సంగీత సుజాత ఎల్లమ్మ సమ్మక్క పూలమ్మ తదితరులు పాల్గొన్నారు.

## తొర్రూరు వార్త

# ఇచ్చిన హామీలన్నీ అమలు చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష్యం

**ప్రభుత్వ విప్ డాక్టర్ రామచంద్రనాయక్**

నరసింహులపేట,ప్రభాతవార్త




కాంగ్రెస్ ప్రభుత్వం గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నింటిని అమలు పరచడమే కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష ్యం అని ప్రభుత్వ విప్ డాక్టర్ రామచంద్రనాయక్ అన్నారు బుధవారం మండలంలోని వంతడ పల పెద్దనాగారం రామన్నగూడెం కొమ్ములవంచ గ్రామాల్లో రేషన్ షాపుల ద్వారా ప్రభుత్వం పంపిణీ చేస్తున్న ఉచిత సన్న బియ్యం పథకాన్ని ప్రారంభించి అనంతరం ఆయన మాట్లాడుతూ పేదల సంక్షేమ దృష్టిలో పెట్టుకొని కాంగ్రెస్ ప్రభుత్వం దేశంలో ఏ రేషన్ షాప్ ధర అందించిన సన్నబియాన్ని తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఆధ్వర్యంలో పంపిణీ చేయడం జరుగుతుందని ఇదే కాకుండా గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నింటిని ఒక్కొక్కటి నెరవేస్తున్నారని గత టీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ప్రభుత్వం చేసిన అప్పులను చెల్లించుకుంటూ ప్రభుత్వ సంక్షేపతకాలను అందించడం జరుగుతుందని ఇప్పటికే ప్రభుత్వం ఇచ్చిన హామీలను మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం 200 యూనిట్ల ఉచిత కరెంట్ సబ్సిడీపై గ్యాస్ రైతు భరోసా రుణమాఫీ రైతు బీమా పండిన పంటలకు గిట్టుబాటు ధర రైతులు పండించిన సన్న రకం ధాన్యానికి బోనస్ నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు నిరుద్యోగ యువతీ యువకులకు రాజీవ యువ కిరణం అందించి ప్రజల మన్నన పొందిన ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సివిల్ సప్లై డిఎం కృష్ణవేణి సివిల్ సప్లై అధికారి రాజకుమార్ తాసిల్దార్ నాగరాజు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జిలకల రమేష్ బ్లాక్ కాంగ్రెస్ నాయకులు రాజశేఖర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు రామకృష్ణ అనిల్ యాకయ్య వెంకన్న నరేష్ ఏకే ఖాన్ వెంకన్న రజినీకాంత్ రవీందర్ రెడ్డి రామకృష్ణ యాదగిరి యాకయ్య సతీష్ ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రగతి సేవా సమితి ఆధ్వర్యంలో ఉచిత కంటి శిబిరం

**ఎస్సై,సి హెచ్చు రమేష్**

నెల్లికుదురు,ప్రభాతవార్త



ప్రగతి సేవాసమితి ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించడం అభినందనీయమని నెల్లికుదురు ఎస్ఐ హెచ్చు రమేష్ గారు అన్నారు బుధవారం మహబూబాద్ జిల్లా నెల్లికుదురు మండల కేంద్రంలో నీ స్థానిక గెస్ట్ హౌస్ ఆవరణంలో ప్రగతి సేవా సమితి ఆధ్వర్యంలో శంకర కంటి ఆసుపత్రి వారి సహకారంతో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా శ్రీ। దిబీ రమేష్ స్థానిక హెల్త్ డాక్టర్ రమ్య మేడం గారు మరియు ప్రగతి సేవా సమితి వ్యవస్థాపకులు గద్దల జాను గారు పాల్గొని ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి క్యాంపును ప్రారంభించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రగతి సేవా సమితి ఉమ్మడి వరంగల్ జిల్లాలో గత 30 ఏళ్లుగా అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ సామాజిక ఆర్థిక అక్షరాస్యత కోసం పనిచేస్తుందని తెలిపారు ప్రస్తుతం ప్రగతి సేవా సమితి ఆర్థిక అక్షరాస్యత తో పాటు అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తుందని తెలిపారు ఈ ఉచిత కంటి వైద్య శిబిరంలో 105, మందికి పరీక్షలు చేయగా 50 మంది నీ శంకర కంటి ఆస్పత్రి హైదరాబాద్ కు ఆపరేషన్ కోసం పంపామని తెలిపారు ఈ కార్యక్రమంలో ప్రగతి సేవా సమితి ప్రోగ్రాం మేనేజర్ గద్దల రామ్మూర్తి, మరియు తొర్రూరు క్లస్టర్ మేనేజర్ చెడుపాక వెంకన్న, ఎఫర్ట్ సంస్థ కోఆర్డినేటర్ వంగాల రవీందర్ నరసింహుల పేట మండల కోఆర్డినేటర్ డి సుస్మిత మండల , విలేజ్ కోఆర్డినేటర్స్ చెడుపాక కవిత బొల్లంపల్లి సంధ్య చినపాక మహేశ్వరి బండి రాధిక ఎరుపుల మహేంద్ర ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు

# పేదలకు వరం సన్నబియ్యం పథకం

చిన్నగూడూరు,ఏప్రిల్2,ప్రభాతవార్త



రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిస్టాత్మకంగా ప్రవేశపెట్టిన సన్నబియ్యం పథకం పేదలకు వరం అని డోర్నకల్ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ డాక్టర్ జాటోతు రామచంద్రునాయక్ అన్నారు. బుధవారం చిన్నగూడూరులోని జయ్యారంలో సన్నబియ్యం పంపిణీ చేసి పథకాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామిల మేరకు ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నామన్నారు. కాంగ్రెస్ కార్యకర్తలు ఐక్యమత్యంగా పనిచేసి ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని అన్నారు. సోషల్ మీడియాలో వస్తున్న విమర్శలను తిప్పికొట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సివిల్ సప్లై అధికారి ప్రేమ్‌కుమార్, తహశీల్దారు మహబూబ్‌అలీ, సినియర్ నాయకులు రావుల రాంరెడ్డి, డోర్నకల్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గునిగంటి కమలాకర్, మండలపార్టీ అధ్యక్షుడు మారబోయిన వెంకటేశ్వర్లు, కృష్ణారెడ్డి, నగేష్, బిక్కు, మురళీధర్‌రెడ్డి, జీవన్, కిరణ్, బిక్షపతి, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# జనగామ జిల్లాకు పాపన్న గౌడ్ పేరు పెట్టాలి

తొర్రూరు,ఏప్రిల్ 02,ప్రభాతవార్త



రాచరికాన్ని ఎదురించి గోల్కొండను ఆక్రమించి ప్రజలకు స్వేచ్ఛ కోసం,బడుగు బలహీన వర్గాల కోసం పోరాడిన వ్యక్తి సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని కల్లు గీత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఎంవి రమణ అన్నారు.డివిజన్ కేంద్రంలో పాపన్న గౌడ్ 315 వర్ధంతి వేడుకలను బుధవారం గౌడ సంఘాల ఆధ్వర్యంలో వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పాపన్న గౌడ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.అనంతరం రమణ మాట్లాడుతూ పాపన్న గౌడ్ తెలంగాణ ప్రాతంలోని జనగామ జిల్లా కిలాసపూర్ గ్రామంలో సామాన్య కల్లుగీత కార్మిక కుటుంబంలో పుట్టి చిన్నతనంలోనే పేత్తందారు,జమీందారులకు వ్యతిరేకంగా పోరాటం చేశారని అదేవిధంగా పాపన్న గౌడ్ విగ్రహాన్ని ట్యాక్‌బండ్ పై పెట్టాలని ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం జనగామ జిల్లాకు పాపన్న గౌడ్ పేరు పెట్టాలని డిమాండ్ చేశారు.బహుజన విప్లవ వీరుడు సర్ధార్ సర్వాయి పాపన్న గౌడ్ ను స్ఫూర్తిగా తీసుకొని రాజ్యాధికారం దిశగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో గోపా జిల్లా అధ్యక్షుడు కుర్ర శ్రీనివాస్ గౌడ్,డివిజన్ అధ్యక్షుడు తాళ్లపల్లి రమేష్ గౌడ్,మాజీ జడ్పీటీసీ మంగళపల్లి శ్రీనివాస్,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వర్లు, శ్రీనివాస్,కేవస్ పిఎస్ అధ్యక్షుడు నాగపూరి అశోక్ గౌడ్, మహేశ్, కుమార్,అశోక్,నిమ్మల శేఖర్ గౌడ్,సంఘం నాయకులు చామకూరి అయిలయ్య,చీకటి శ్రీనివాస్,మోహన్,వెంకన్న,సోమయ్య,పెరుమాండ్ల రవి,మేరుగు రమేష్,కొయ్యడ సాంబశివ,కమాలకర్,ఎల్ల గౌడ్,శ్రీనివాస్,మధు తదితరులు పాల్గొన్నారు.

# సర్వాయి పాపన్న 315వ వర్ధంతి

నెల్లికుదురు,ఏప్రిల్ 3, ప్రభాతవార్త

బహుజన వీరుడు సర్దార్ సర్వాయిపాపన్న గౌడ్ 315వ వర్ధంతిని కల్లుగీత కార్మీక సంఘం మండల అద్యక్షులు రాగిపెల్లి వెంకటేశ్వర్లు,కార్యదర్శి శీలం సత్యనారాయణ ఆధ్వర్యంలో బుధవారం మండల కేంద్రంలోని భస్టాండ్ అవరణలోని పాపన్న విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళ్ళర్పించారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా రాష్ట్ర అద్యక్షులు ఎంవి రమణ,రాష్ట్ర కార్యదర్శి బల్లంకొండ వెంకటేశ్వర్లు,జిల్లా ద్యక్షులు వెంకన్న,గుణగంటి మోహన్ రెడ్డి,కసొసైటీ అధ్యక్షులు సమ్మయ్య గౌడ్,జిల్లా నాయకులు పెరుమాండ్ల బాబుగౌడ్, తిలక్‌బాబు,గొల్లపల్లి విజయ్‌బాబు,అండెం క్రిష్ట తదితరులు పాల్గొన్నారు.




# రాము తండాలో సన్న బియ్యం పథకం ప్రారంభం

ఇనుగుర్తి ప్రభాతవార్త ఏప్రిల్ 2

మండలంలోని నూతన గ్రామపంచాయతీ గా ఏర్పడిన రాము తండాలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సన్న బియ్యం పథకాన్ని ఆర్ఐ నరసింహ రావు బుధవారం ప్రారంభించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం ఇచ్చే సన్నబియ్యాన్ని తండావాసులు సద్వినియోగం చేసుకోవాలని డీలర్లు ఎలాంటి అవకతవకలకు పాల్పడిన ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంటుందని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షులు బానోత్ లోకేష్, మాజీ సర్పంచ్ రాము నాయక్, భూక్యమిట్టు నాయక్, చంద్రు, డీలర్ రాజు, మహిళలు తదితరులు పాల్గొన్నారు



## జంగాలపల్లి సన్నబియ్యం పంపిణీ

*గంగారంఏప్రిల్ 02(ప్రభాతవా*

రాష్ట్ర మంత్రివర్యులు సీతక్క వారి ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు జాడి వెంకటేశ్వర్లు నేతృత్వంలో నేడు ఇందిరమ్మ



రాజ్యంలో ప్రజా పంపిణీ కార్యక్రమంలో భాగంగా జంగాలపల్లి లో అర్హులైన వారందరికీ సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం బుధవారం చేపట్టారు రేషన్ కార్డ్ ఉన్న ప్రతి ఒక్కరు హర్షాలని ప్రజాప్రభుత్వం పంపిణీ చేసే సన్న బియ్యం పథకాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకో వలని వారు కోరారుఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల ఎస్టీ సెల్ అధ్యక్షుడు సేవాలాల్ నాయక్,భూక్యా బాలు భూక్యా దేవేందర్ నాయక్, మాలోత్ లాలు నాయక్ మరియు హరిలాల్ నాయక్ పాల్గొన్నారు..

## చదువులు కొనసాగించండి.. పెద్దలకు పేరుతెండి :

### ఎంఈ వో గుమ్మడి లక్ష్మీనారాయణ

*కొత్తగూడ ఏప్రిల్ 2 ప్రభాతవార్త*

నేటితో... పది పరీక్షలు ముగిసిన సందర్భంగా... గాంధీనగర్ గురుకుల పరీక్ష కేంద్రంలో పరీక్షల అనంతరం విద్యార్థులకు ఎం ఈ వో గుమ్మడి లక్ష్మీ నారాయణ అవగాహన కల్పించారు.పదిలో ఉత్తీర్ణత



సాధించిన ప్రతి విద్యార్థి... ఇంటర్, ఆ పై చదువుల్లో రాణించి ఉన్నతులుగా జీవితంలో స్థిరపడాలని సూచించారు. జీవితంలో పదో తరగతి.. తొలి మెట్టు... ఇక్కడ పట్టు తప్పకుండా.. ముందుకెళ్లాలని, తప్పినా...!! నిరుత్స వాహానికి లోనుకావద్దన్నారు.ముఖ్యంగా మొబైల్ ఫోన్ ఎంత అవసరమో... అంతే ప్రమాదం కూడా ఉందని, అవసరానికి మించి ఉపయోగించడం అలవాటు చేసుకోవద్దన్నారు ఇంటర్ తో పదే గురుల పాఠశాలలు, పాలిటెక్నిక్... ప్రతి దానికి ధరకస్తూ చేసుకోవాలని చెప్పారు.కొత్తగూడ కానిస్టేబుల్ ప్రశాంత్ సైబర్ క్రైమ్ నేరాలపై అవగాహన కల్పించారు, కార్యక్రమంలో సీ ఆర్ పి ఉపేందర్ ఉన్నారు.

## యుపిఎస్ విధానంపై నిరసన

*గూడూరు, ఏప్రిల్ 2, ప్రభాతవార్త*

కేంద్ర ప్రభుత్వం యుపిఎస్ విధానాన్ని వెనక్కు తీసుకొని పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని మండలంలోని వివిధ ఉపాధ్యాయ సంఘాలు డిమాండ్ చేసాయి. ఈమేరకు బుధవారం మండలంలోని వివిధ ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలల ప్రాంగణాల్లో ఉద్యోగులు, ఉపాధ్యాయులు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేసారు. తమ డిమాండ్లతో కూడిన ప్లకార్డులను ప్రదర్శించారు. గత ఎన్నికల్లో హామీ ఇచ్చిన విధంగా రాష్ట్ర ప్రభుత్వం కూడా పాత పెన్షన్ విధానాన్నే సాధ్యమైనంత త్వరలో అమలు చేయాలని డిమాండ్ చేసారు. గతంలో కేంద్ర ప్రభుత్వం అమలు చేసిన ఎన్‌పిఎస్ విధానం కన్నా ఇప్పుడు అమలులోకి తెచ్చిన యుపిఎస్ విధానం ఎంతో నష్టదాయకంగా ఉందని ఆరోపించారు. మండలంలో నిర్వహించిన ఈ నిరసన కార్యక్రమం పిఆర్టీయు, టిపిటిఎఫ్, డిటిఎఫ్, టిఎస్‌యుటిఎఫ్, టియుటిఎఫ్ మండలశాఖల ఆధ్వర్యంలో కొనసాగింది.



## మహనీయుల జయంతి వేడుకలు నిర్వహించాలి

*గూడూరు, ఏప్రిల్ 2, ప్రభాతవార్త*

ఈ ఏప్రిల్ మాసంలో జన్మించిన మహనీయుల జయంతి వేడుకలను ప్రజలు ఘనంగా జరుపుకోవాలని సామాజిక అధ్యయన వేదిక రాష్ట్ర అధ్యక్షుడు పార్నంది రామయ్య విజ్ఞప్తి చేసారు. ఈమేరకు బుధవారం గూడూరులోని అంబేద్కర్ సెంటర్‌లో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన



మాట్లాడారు. బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతులు, తమ సామాజిక సేవల ద్వారా ప్రజలకు మేలు చేసి వారి బాగు కోసం తమ జీవితాలను అంకితం చేసిన మహనీయులు పలువురు ఈ మాసంలోనే జన్మించి అమరులయ్యారని, అలాంటి వారిని స్మరించుకోవడం పౌరులుగా మన భాధ్యత అని, వారి జయంతి, వర్ధంతులను క్రమం తప్పకుండా జరుపుకోవాలని కోరారు. ఈనెల 3న ఛత్రపతి శివాజీ జయంతి, 5న బాబు జగ్జీవన్‌రామ్ జయంతి, 11న మహాత్మ జ్యోతిరావుపూలే జయంతి, 14న భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతులు ఉన్నాయని, ఈ జయంతి ఉత్సవాలను తమ సామాజిక అధ్యయన వేదిక ఆధ్వర్యంలో గూడూరు మండలంలో నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మోకాళ్ల వెంకన్న, చంచ బాలయ్య, ఉపాధ్యాయులు ప్రభాకర్, రఘు పాల్గొన్నారు.

## సిఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేత

*కేసముద్రం, ఏప్రిల్ 2, ప్రభాతవార్త*

మండలంలోని తాళ్లపూసపల్లి గ్రామానికి చెందిన పలువురికి సిఎంఆర్ఎఫ్ ద్వారా మంజూరైన ఆర్థిక సహాయ చెక్కులను మానుకోట ఎమ్మెల్యే డాక్టర్ మురళీనాయక్ బుధవారం అందజేసారు. ఈమేరకు




మహబూబాబాద్‌లోని ఆయన క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి హాజరైన లబ్ధిదారులు ఈ చెక్కులను అందుకున్నారు. గ్రామానికి చెందిన దొంతబోయిన కొమురయ్యకు రూ.60వేలు, తుమ్మ మల్లయ్యకు రూ.48వేలు, బయ్య వెంకన్నకు రూ.30వేలు సిఎంఆర్ఎఫ్ ద్వారా మంజూరయ్యాయి. ఈ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో కాంగ్రెస్‌పార్టీ మండల అధ్యక్షుడు అల్లం నాగేశ్వర్‌రావు, తాళ్లపూసపల్లి గ్రామశాఖ అధ్యక్షుడు నరేటి కొమురయ్య, శీలం యాకయ్య, కాలేరు వెంకన్న, రాచర్ల రాములు, తీగల దశరథం పాల్గొన్నారు.

## అమీనాపురంలో సన్నబియ్యం పంపిణి ప్రారంభం

*కేసముద్రం, ఏప్రిల్ 2, ప్రభాతవార్త*

మండలంలోని అమీనాపురం గ్రామంలో బుధవారం సన్నబియ్యం పంపిణి కార్యక్రమాన్ని డిసిసి ఉపాధ్యక్షుడు అంబటి మహేందర్‌రెడ్డి లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్‌పార్టీ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలన్నింటినీ అమలు చేస్తున్నదన్నారు. రేషన్ దుకాణం విషయంలో అమీనాపురం గ్రామస్తులు గత కొన్ని సంవత్సరాలుగా ఎదుర్కొంటున్న ఇబ్బందుల విషయాన్ని మహబూబాబాద్ ఎమ్మెల్యే మురళీనాయక్ దృష్టికి తీసుకుపోగా ఆయన



సానుకూలంగా స్పందించారని, త్వరలో సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారని మహేందర్‌రెడ్డి తెలిపారు. సన్నబియ్యం పంపిణీ కార్యక్రమాన్ని కార్డుదారులు సద్వినియోగం చేసుకోవాలని




## ఉద్యమాలతోనే తమ హక్కులను సాధించుకునేందుకు

## ఆదివాసీలు సిద్ధం కావాలి : తుడుందెబ్బ

*కొత్తగూడ ఏప్రిల్ 02 ప్రభాత వార్త*

తెలంగాణ రాష్ట్రము లోని ఆదివాసీలు తమ అస్తిత్వం ను,కోల్పోయి బ్రతుకు జీవుడా అంటూ అభివృద్ధి కి దూరంగా,ప్రభుత్వ, సంక్షేమ పథకాలకు నోచుకోకుండా,ఆదివాసీ నిరుద్యోగ యువత కు ఉద్యోగ కల్పన,ఉపాధి,లేక పోవడంతో,తీవ్ర మనో వేదనకు గురౌ తున్నారని,రాష్ట్రము లోని ఆదివాసీల భూములు వలస వాదుల,ఆదీనం అక్రమంగా దోపిడీ కి గురైన విధానము ను గిరి గ్లాని కమీషన్ రిపోర్ట్ తేట



తెల్లం చేసిన విషయం,ప్రభుత్వాలకు తెలిసినా ఆదివాసీల పై దోపిడీ చేసిన వర్గాలకే ప్రభుత్వాలు రాజకీయ పార్టీలు, వంతపాడు తున్నాయని,ఐదవ షెడ్యూల్ ప్రాంతంలో ప్రత్యేకంగా స్వయం పాలన అధికారం అమలులో ఉందనే స్నిజ తెలిసినా పాలకులు తమ రాజకీయ అధికారం కోసం ఆదివాసీలను అణిచి వేసే ధోరణి తో ఆదివాసీల పై,కుట్ర పూరిత విధానాలు అనుసరించి చొర బాటుదారుల తో ఆదివాసీ ప్రాంతం ను చిన్నా భిన్నం చేస్తూ ఆదివాసీ ల మనుగడ కు తీవ్ర ఆటంకం కల్గిస్తున్న భూర్జవ రాజకీయ పార్టీలు,వలసవాద గిర్గనేతరుల,భారీ నుండి ఆదివాసీలను కాపాడు కునేందుకు, ఆదివాసీ హక్కుల పోరాట సమితి తుడుందెబ్బ,రాష్ట్ర మహాసభ లను ,కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా,కెరమెరి మండలం, కొమురం భీమ్ యుద్ధ భూమి అయిన జోడేన్ ఘాట్ లో భారీ ఎత్తున నిర్వహించడం జరుగుతుంది, ఈ రాష్ట్ర మహాసభల కు వక్తలుగా తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ఉద్యమ నేత ఎం ఎల్ సీ ప్రొఫెసర్ ఆచార్య కోదండరాం, ఓయూ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కాశిం, విశ్రాంత ప్రొఫెసర్ హరగోపాల్ లు హాజరై ప్రసంగిస్తారాని,ఈ మహా సభల విజవంతం కోసం తుడుందెబ్బ రాష్ట్ర,జిల్లా మండల ముఖ్య నాయకత్వం హాజరై విజయవంతం చేయాలనీ తుడుందెబ్బ రాష్ట్ర కో కన్వీనర్ ఆగబోయిన రవి, బుధవారం మండలంలో ని గ్రామ పంచాయితీ అవరణం లో జిల్లా అధ్యక్షులు కుంజ నర్సింగ రావు అధ్యక్షతన జరిగిన సమావేశం లో పిలుపునిచ్చారు. ఈ సమావేశం లో అల్లెం జంపయ్య,సిడం రమేష్,సిద్దబోయిన లక్ష్మీ నారాయణ,సతీష్,లుపాల్గొన్నారు.

## సైబర్ మోసాల పట్ల అవగాహన సదస్సు

*గంగారం ఏప్రిల్ 02ప్రభాతవా*

సైబర్ జాగరుకత దివస్ సందర్భంగా మడగూడెం గ్రామ యువతకు మరియు గంగారం కేజీబీవీ విద్యార్థినులకు సైబర్ మోసాల పట్ల అవగాహన కార్యక్రమం గంగారం ఎస్ ఐ రవికుమార్ బుధవారం మడగూడెం లో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ రవికుమార్ మాట్లాడుతూ, బెట్టింగ్ యాప్ ల ద్వారా ఎంతో మంది యువత లక్షల రూపాయలను పోగొట్టుకొని అప్పులపాలై బలవన్మరణాలకు పాల్పడుతున్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ బెట్టింగ్ యాప్ ల జోలికి పోవద్దని అపరిచితులకు ఓటీపీలు చెప్పవద్దని, అనుమానస్పద లింకులపై క్లిక్ చేయవద్దని, గుర్తింపు లేని యాప్ ల ద్వారా లోన్లు తీసుకోవద్దని, ఎవరైనా పోలీసులమని చెప్పి వీడియో కాల్ ద్వారా సంప్రదించి డిజిటల్ అరెస్టు గురించి మాట్లాడినట్లయితే లేదా మీకు సంబంధించిన పార్సెల్ లో డ్రగ్స్ ఉన్నాయని బెదిరించిన యెడల వారు నకిలీ పోలీసులనీ గుర్తించాలన్నారు గుర్తుతెలియని వ్యక్తులు ఏ విధంగా సంప్రదించినా ఎట్టి పరిస్థితిలో వారికి ఆన్లైన్ ద్వారా డబ్బులు చెల్లించవద్దు ఎవరైనా సైబర్ మోసాలకు గురైనట్లయితే వెంటనే టోల్ ఫ్రీ నెంబర్ 1930 కు కాల్ చేసి లేదా www.cybercrime.gov.in పోర్టల్ ద్వారా ఫిర్యాదు చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది,విద్యార్థులు,పాల్గొన్నారు



# సన్నబియ్యం పేదలకు వరం

**నిరుపేదలందరికి సన్నబియ్యం పంపిణీ**

**మంత్రి సీతక్క**

ప్రభాతవార్త, వెంకటాపూర్(రామప్ప):



నిరుపేద కుటుంబాలకు సన్న బియ్యం అందే విధంగా దేశంలోనే మొట్టమొదటిసారిగా తెలంగాణ రాష్ట్రంలో పంపిణీ చేయడం హర్షణీయమని మంత్రి సీతక్క అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సన్న బియ్యం పథకాన్ని బుధవారం మండల కేంద్రంలో రాష్ట్ర పంచాయితీరాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవిచందర్ లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ఉగాది, రంజాన్ శుభ సందర్భంగా రాష్ట్రంలోని రేషన్ షాపులలో సన్నబియ్యం అందించే ప్రక్రియను ప్రారంభించిందని, ప్రభుత్వం ఇప్పుడు సన్నబియ్యం పంపిణీతో నిరుపేదలకు ఆపన్న హస్తం అందిస్తోందని, ఆర్థికంగా ఇబ్బందులు ఎదురవుతున్నా కాంగ్రెస్ మేనిఫెస్టో అభయ హస్తంలో ఇచ్చిన ఒక్కో హామీని నెరవేరుస్తోందని, అందులో భాగంగా ఇప్పుడు పేదలందరూ తృప్తిగా భోజనం చేసేలా దేశంలోనే తొలిసారిగా రేషన్ షాపులలో సన్నబియ్యం పంపిణీ ప్రారంభించిందని అన్నారు. అనంతరం కల్యాణలక్ష్మి, షాది ముబారక్ చెక్కులను 36 మంది లబ్ధిదారులకు అందించారు. ఈ కార్యక్రమంలో డిసిఎస్ఓ షా ఫైజల్ హుస్సేని, డిఎండిసి ఎస్ఓ రాంపతి, ప్రజా ప్రతినిధులు, తహసిల్దార్ గిరిబాబు, లబ్ధిదారులు, తదితరులు పాల్గొన్నారు.

# పేదల సంక్షేమం లక్ష్యంగా పథకాల అమలు

**- రేషన్‌షాపుల ద్వారా సన్నబియ్యం పంపిణీ దేశంలోనే ప్రథమం**

**- ఎమ్మెల్యే కడియం శ్రీహరి**

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :



పేదల సంక్షేమమే లక్ష్యంగా కాంగ్రెస్‌పార్టీ పథకాలు అమలు చేస్తుందని, ఇందులో భాగంగానే రాష్ట్రంలోని అన్ని రేషన్‌దుకాణాల్లో సన్నబియ్యం పంపిణీ దేశంలోనే ప్రథమం అని స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. బుధవారం, జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని ప్రధాన సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా, అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్‌తో కలిసి ఎమ్మెల్యే కడియం శ్రీహరి రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న సన్న బియ్యం పంపిణీ పథకంపై విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దేశంలో ఎక్కడాలేని విధంగా మొదటిసారిగా రాష్ట్రంలోని రేషన్ లబ్ధిదారులకు సన్నబియ్యం పంపిణీని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి గత నెల30 (ఉగాది రోజున) ప్రారంభించారని గుర్తుచేశారు. రాష్ట్రంలో మొత్తం 90లక్షల రేషన్ కార్డుదారులు ఉన్నారని, వాటి ద్వారా 2కోట్ల 81 లక్షల 50వేల మంది లబ్ధిదారులకు సన్న బియ్యం పంపిణీ చేయనున్నామని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం పేదల సంక్షేమమే లక్ష్యంగా, ప్రతి నిరుపేదకు కడుపునిండా నాణ్యమైన సన్న బియ్యం అందించాలనే సంకల్పంతో ఈ పథకాన్ని అమలు చేస్తోందని వివరించారు. అలాగే ఈ పథకం పక్కదారి పట్టకుండా, ఎటువంటి అవినీతి, అక్రమాలకు తావులేకుండా అత్యంత జాగ్రత్తగా వ్యవహరించాలని, ప్రతీఒక్క లబ్ధిదారులు ఈ సన్న బియ్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలోని 335రేషన్ దుకాణాల ద్వారా 1,61,264అన్ని రేషన్ కార్డుల లబ్ధిదారులకు 3,151మెట్రిక్ టన్నుల సన్నబియ్యాన్ని పంపిణీ చేస్తున్నట్లు వెల్లడించారు. ఎక్కడా కూడా ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా తగిన చర్యలు తీసుకున్నామని తెలిపారు. అంతకుముందు స్టేషన్‌ఘనపూర్, జాఫర్గఢ్, చిల్పూర్, రఘునాథపల్లి మండలాల వారీగా పలువురు లబ్ధిదారులకు ఈ సందర్భంగా సన్న బియ్యాన్ని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా, అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్‌తో కలిసి ఎమ్మెల్యే కడియం శ్రీహరి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓలు గోపీరాం, వెంకన్న, ఇంఛార్జి డీసీఎస్ఓ ఇర్ఫాన్ అహ్మద్ ఖాన్, డీఎం సీఎస్ హతీరాం, తహసీల్దార్లు వెంకటేశ్వర్లు, సరస్వతి, శంకరయ్య, అధికారులు, లబ్ధిదారులు, రేషన్ డీలర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

## బియ్యం పంపిణీలో అవకతవకలకు పాల్పడితే చర్యలు తప్పవు

**- అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్**

నర్మెట, ఏప్రిల్ 2 ప్రభాతవార్త :



ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా బడుగు బలహీన వర్గాలకు అందిస్తున్న సన్న బియ్యాన్ని మండలంలోని హనుమంతపూర్ లో అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్ బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అవకతవకలకు పాల్పడితే చర్యలు తప్పవని లబ్ధిదారులందరికీ సన్నబియ్యాన్ని అందించాలని అన్నారు. కార్యక్రమంలో తాసిల్దార్ కెవి. రామానుజాచార్యులు, ఎంపీడీవో అరవింద్ చౌదరి లక్ష్మయ్య విజయలక్ష్మి, రజిత, కృష్ణమూర్తి, బోలి ఉమారాణి, నాయకులు రాజమైన లక్ష్మీనారాయణ, వంగభూపాల్ రెడ్డి, జయరాం వీరేశం, కాల్వ అశోక్, పగడాల నరసయ్య, ప్రజ్ఞాపురం శ్రీధర్, బండి అశోక్, సంఘీ మల్లేశం, ఎదునూరు సత్తయ్య, వల్లాల లక్ష్మయ్య, అంజయ్య, మేక సారయ్య తదితరులు పాల్గొన్నారు.

## విధులపట్ల అప్రమత్తంగా ఉండాలి

**- ఏసీపీ పండరి చేతన్ నితిన్**

నర్మెట, ఏప్రిల్ 2 ప్రభాతవార్త :

విధులపట్ల సిబ్బంది అప్రమత్తంగా ఉంటూ బాధ్యతగా మెదలాలని ఏసిపి పండరి చేతన్ నితిన్ అన్నారు. నర్మెట పోలీస్ స్టేషన్‌ను ఏసీపీ బుధవారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా స్టేషన్ పరిసరాలను రికార్డులను పరిశీలించి సీఐ అబ్బయ్య, ఎస్ఐ నైనాల నగేష్ లకు పలుసూచనలు చేశారు. అనుమానితులను, రౌడీషీటర్లను, మాదక ద్రవ్యాల క్రయవిక్రయాలపై ప్రత్యేకంగా నిఘ ఏర్పాటు చేసి ఉంచాలని, విజిబుల్ పోలీసింగ్ నిర్వహించాలన్నారు. ఆస్తి నేరాలు జరగకుండా, ఆన్లైన్ మోసాలు, బెట్టింగ్‌లపట్ల, మాధక ద్రవ్యాల వినియోగంతో కలిగే అనర్థాల పట్ల ప్రజలకు, ముఖ్యంగా యువతకు అవగాహన కల్పించాలని సూచించారు.




## పదవీ విరమణ అనంతరం కుటుంబ సభ్యులతో ఆరోగ్యాన్ని కాపాడుకుంటూ ఆనందంగా గడపాలి

**జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే**

ప్రభాతవార్త, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో



ప్రతి ప్రభుత్వ ఉద్యోగికి ఉద్యోగ పదవి విరమణ తప్పనిసరి అని, పదవి విరమణ అనంతరం కుటుంబ సభ్యులతో ఆనందంగా గడపాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే అన్నారు. బుధవారం సుదీర్ఘకాలం పోలీసు శాఖకు సేవలందించి పదవి విరమణ పొందుతున్న ఎస్సై పోరిక లాల్ సింగ్ ను జిల్లా పోలీసు కార్యాలయంలో ఎస్పీ పూలమాల శాలువాతో సత్కరించి బహుమతులు ప్రధానం చేసి అభినందించారు. ఈ సందర్భంగా ఎస్పి మాట్లాడుతూ...ఎలాంటి రిమార్కులు లేకుండా సర్వీసును పూర్తి చేసి పదవి విరమణ పొందడం అభినందనీయమని తెలిపారు. కుటుంబానికి దూరంగా ఉంటూ ఎన్నో రకాల త్యాగాలతో పాటు ప్రజలకు సేవలు అందించడం ఎంతో గర్వకారణం అన్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలో 1987 వ సంవత్సరంలో లాల్ సింగ్ పోలీసు కానిస్టేబుల్ గా జిల్లా పోలీసు వ్యవస్థలోకి అడుగుపెట్టి దాదాపు 38 సంవత్సరాల పాటు పోలీసు వ్యవస్థకు సేవలు అందించారని, శాంతి భద్రతల పరిరక్షణలో తనవంతు పాత్రను పోషించడం జరిగిందని ఎస్పీ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పి బోనాల కిషన్, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు నగేష్, రత్నం పోలీస్ అధికారుల సంఘం నేత యాది రెడ్డి, పదవి విరమణ పొందుతున్న పొందిన ఎస్సై లాల్ సింగ్ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న వర్ధంతి

**- సర్దార్‌సర్వాయి పాపన్నగౌడ్ నేటితరానికి ఆదర్శం**

**- ఎమ్మెల్యే శ్రీహరి, జిల్లాకలెక్టర్ రిజ్వాన్‌బాషా**

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :

సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ నేటి తరానికి ఆదర్శమని స్టేషన్‌ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. బుధవారం జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని ప్రధాన సమావేశ మందిరంలో వెనుకబడిన తరగతులశాఖ ఆధ్వర్యంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ నేపథ్యంలో జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా, అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్‌తో కలిసి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే కడియం శ్రీహరి హాజరై సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ దౌర్జన్యాలకు వ్యతిరేకంగా తిరుగుబాటు చేసి తనకంటూ ఒక సైన్యాన్ని ఏర్పాటు చేసుకొని పోరాడిన యోధుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని, ఎక్కడైనా అన్యాయం జరిగితే గొంతెత్తి మాట్లాడాలని, పెత్తనం చెలాయించే వ్యవస్థను ప్రశ్నించాలనే గొప్ప సందేశాన్ని మానవాళికి అందించారన్నారు. సర్దార్ సర్వాయి పాపన్న చేసిన పోరాటం పటిమ మరువలేనిదని, ఆయన ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని తెలిపారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జనగామ జిల్లాకు చెందిన వారు కావడం ఎంతో గర్వకారణం అన్నారు. జనగామ జిల్లాలోని రఘునాథపల్లి మండలం, ఖిలాషాపూర్ గ్రామంలో జన్మించిన సర్వాయిపాపన్న బడుగు బలహీనవర్గాల అభ్యున్నతికి పాటుపడిన మహనీయుడు అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పద్మ శ్రీ అవార్డు గ్రహీత సమ్మయ్య, బీసీ సంక్షేమ అధికారి రవీందర్, ఆర్డీఓలు గోపీరాం, వెంకన్న, వివిధ శాఖల జిల్లా అధికారులు, బీసీ సంఘం నాయకులు, కలెక్టరేట్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



## ప్రజాస్వామ్యాన్ని రక్షించుకోవడానికి రాహుల్ గాంధీ జై బాపు, జై భీమ్,జై సంవిధాన్ నినాదం

### అంబేద్కర్ పై అమిత్ షా చేసిన వ్యాఖ్యలు దేశ సమాజం క్షమించదు

### చెల్పూర్ లో జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ పాదయాత్రలో ఎమ్మెల్యే గండ్ర

గణపురం ఏప్రిల్ 2 ప్రభాతవార్త



రాజ్యాంగంపై ప్రజల్లో అవగాహన పెంచడమే లక్ష్యంగా పనిచేయాలని ప్రజాస్వామ్యాన్ని రక్షించుకోవడానికి రాహుల్ గాంధీ జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ నినాదానికి పిలుపునిచ్చారని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. బుధవారం మండలం చెల్పూర్ లో జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ పాదయాత్రలో ముఖ్య అతిథిగా భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్ అయిత ప్రకాష్ రెడ్డి ఇతర కాంగ్రెస్ ముఖ్య నేతలతో కలిసి పాల్గొన్నారు. ముందుగా గాంధీ, అంబేద్కర్ చిత్రపటాలకు పూల మాల వేశారు. అనంతరం పీఏసీఎస్ కార్యాలయం నుండి బస్టాండ్ కూడలిలోని గాంధీ విగ్రహం వరకు పాదయాత్రగా చేరుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ మన దేశ రాజ్యాంగం అమలులోకి వచ్చి 75 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా రాజ్యాంగ విలువలపై ప్రజల్లో అవగాహన పెంచడమే లక్ష్యంగా ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. నేడు పేద, బలహీన వర్గాల ప్రజల ఆకాంక్షలు నెరవేరటం లేదని, ప్రధానికి పేద ప్రజల కంటే బడా బాబులు ముఖ్యమన్నారు. రాజ్యాంగం కేవలం ఒక పుస్తకం కాదని, అంబేద్కర్, గాంధీ, పూలే లాంటి గొప్ప వాళ్ళ ఆలోచనలతో కూడిన ఒక పవిత్ర గ్రంథమన్నారు. పార్లమెంట్ సాక్షిగా రాజ్యాంగాన్ని బీజేపీ పార్టీ అణగదొక్కాలని చూస్తుందన్నారు. అమిత్ షా అంబేద్కర్ ను పార్లమెంట్ సాక్షిగా అవమానించారన్నారు. గ్రామ,మండల స్థాయిలో ఈ కార్యక్రమాన్ని ప్రజల్లోకి తీసుకువెళ్లాలని కోరారు. గాంధీ అంబేద్కర్ ఆశయాలను సిద్ధాంతాలను దేశంలో అమలు చేయాల్సిన సమయం వచ్చిందన్నారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రేపాక రాజేందర్ సొసైటీ అధ్యక్షులు గండ్ర సత్యనారాయణ రెడ్డి కన్నెబోయిన కుమార్ యాదవ్ కాంగ్రెస్ జిల్లా నాయకులు గాజర్ల అశోక్ గౌడ్, మాజీ ఎంపీపీ కావటి రజిత రవిదర్ బ్లాక్ కాంగ్రెస్ నాయకులు వెంపటిభువన సుందర్, మాజీ జెడ్పీటీసి ముత్యాల రాజయ్య, కొత్త వెంకన్న, పొనగంటి మలహల్ రావు, జెట్టి కనకరాజు, తదితర కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## భారత రాజ్యాంగాన్ని పరిరక్షించుకోవాలి



దుగ్గొండి, ఏప్రిల్ 2, ప్రభాతవార్త

భారత రాజ్యాంగాన్ని పరిరక్షించుకోవాలని వరంగల్ పార్లమెంట్ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ అన్నారు. మండల కేంద్రంలో బుధవారం జైబాపు, జైభీమ్, జైసంవిదాన్, కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం పాదయాత్రను నిర్వహించి వెంకటాపురం గ్రామంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర కార్యక్రమం దేశమంతా చేపట్టాలన్నారు. ప్రతి ఊరు, ప్రతి గడప గడపకు జై బాపూజి జైభీమ్‌లు నినాదం చేయాలన్నారు. స్వతంత్య్ర సమరయోధుల త్యాగ ఫలితమే ప్రతి ఊరు గడపకు తీసుకెళ్లాలన్నారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట నియోజకవర్గ రాజ్యాంగ పరిరక్షణ కోఆర్డినేటర్ కూచన రవళిరెడ్డి, వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు కర్నాటి పార్వతమ్మ, నర్సంపేట

## ముగిసిన పదో తరగతి పరీక్షలు

### -విద్యార్థులకు ఒత్తిళ్ల నుండి విముక్తి

### -ఊపిరి పీల్చుకున్న అధికారులు

నల్లబెల్లి, ఏప్రిల్ 2, ప్రభాతవార్త



బుధవారంతో పదో తరగతి పరీక్షలు ముగియడంతో విద్యార్థులు కేరింతలతో గంతులు వేశారు. విద్యార్థులకు పరీక్షల ఒత్తిడి ముగిసిందని ప్రశాంతంగా పరీక్షల నిర్వహణ జరిగిందని అధికారులు ఊపిరి పీల్చుకున్నారు. మండలంలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో 354 మంది తెలుగు ఇంగ్లీష్ మీడియాలలో పరీక్షలకు హాజరుకాగా వీరికి మండల కేంద్రంలోని రెండు పరీక్షా కేంద్రాలను జిల్లా విద్యాధికారి సూచన మేరకు ఏర్పాటు చేసి పరీక్షలు నిర్వహించామని మండల విద్యాధికారి అనురాధ పేర్కొన్నారు. పరీక్షా కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా స్థానిక పోలీసులు ప్రత్యేక బందోబస్తు నిర్వహించినట్లు ఎస్ఐ వీ గోవర్ధన్ పేర్కొన్నారు. బుధవారంతో పదో తరగతి పరీక్షలు ముగియడంతో విద్యార్థులు తమ ఉన్నత చదువులపై, ఏయే రంగాలలో రాణించేందుకు బాటలు వేసుకోవాలని ఉపాధ్యాయులు, వివిధ శాఖల అధికారులు విద్యార్థులకు సూచించారు. మొత్తానికి పదో తరగతి పరీక్షలు ప్రశాంతంగా ముగిసాయి.

## నిరుపేదలకు వరం సన్నబియ్యం

### -మార్కెట్ చైర్మన్ పాలాయి

చెన్నారావుపేట, ఏప్రిల్ 2, ప్రభాతవార్త



సన్నబియ్యం కార్యక్రమం నిరుపేదలకు వరం లాంటిదని నర్సంపేట మార్కెట్ కమిటి చైర్మన్ పాలాయి శ్రీనివాస్ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సన్నబియ్యం పంపిణి కార్యక్రమం మండలంలోని లింగాపురం గ్రామంలో బుధవారం చేపట్టారు. ఈ మేరకు నర్సంపేట మార్కెట్ కమిటి చైర్మన్ ఆర్డీవో ఉమారాణితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో అధికారంలో ఉన్న ప్రభుత్వాలు పేదల కోసం ఇలాంటి కార్యక్రమం చేయలేదన్నారు. ప్రజల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని కాంగ్రెస్ ప్రభుత్వం పలు సంక్షేమ పథకాలు అమలు చేస్తుందన్నారు. ఈ కార్యక్రమాన్ని ప్రజలు వినియోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల స్పెషల్ ఆఫీసర్ డా.బాలకిషన్, తహసీల్దార్ ఫణికుమార్, ఎంపిడివో శ్రీవాణి, కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు పార్వతమ్మ, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ తప్పెట రమేష్, గ్రామ పార్టీ అధ్యక్షులు మచ్చిక కుమారస్వామి, రాంబాబు, మాదాటి కుమారస్వామి, అంబిరెడ్డి శంకరయ్య, దూదయ్య, పల్నాటి రమేష్, రెవిన్యూ ఇన్స్పెక్టర్ రషీద్ తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి బిఆర్ఎస్ నాయకుల పరామర్శ

చెన్నారావుపేట, ఏప్రిల్ 2, ప్రభాతవార్త

మండలంలోని ఖాదర్‌పేట గ్రామంలో మృతుని కుటుంబాన్ని బిఆర్ఎస్ నాయకులు పరామర్శించారు. గ్రామానికి చెందిన కేశపాక నర్సయ్య ఇటీవలే మృతిచెందారు. ఈ మేరకు నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి ఆదేశాల మేరకు బిఆర్ఎస్ నాయకులు బాధిత కుటుంబానికి అండగా నిలిచారు. గ్రామ పార్టీ అధ్యక్షుడు చింతం మహేందర్ ఆధ్వర్యంలో కుటుంబాన్ని పరామర్శించి 50 కిలోల బియ్యాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో సొసైటి వైస్ చైర్మన్ పెండ్లి మల్లయ్య, ఎరుకుల రాజ్‌కుమార్, పెండ్లి రాజశేఖర్, సింగిరెడ్డి ప్రతాప్, గూడ కుమారస్వామి, కూస శ్రీను, సింగిరెడ్డి రాజ్‌కుమార్, కూస రాజు, తోటకూరి రాజేష్, కూస మదు, తుమ్మలపల్లి అనిల్, తదితరులు పాల్గొన్నారు.

## కేంద్రం ప్రభుత్వం ద్వారానే సన్నబియ్యం పంపిణి

చెన్నారావుపేట, ఏప్రిల్ 2, ప్రభాతవార్త



కేంద్రంలోని ప్రధానమంత్రి నరేంద్రమోడి ద్వారానే పేద ప్రజలకు సన్నబియ్యం అందుతున్నాయని బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు దామెరుప్పుల రాజశేఖర్ అన్నారు. ఈ మేరకు జిల్లా అధ్యక్షుడు గంట రవికుమార్ ప్రధాన కార్యదర్శి డా.గోగుల రాణా ప్రతాప్‌రెడ్డి ఆదేశాల మేరకు మండల కేంద్రం చెన్నారావుపేటలో బుధవారం బిజెపి మండల కమిటి ఆధ్వర్యంలో ప్రధాని నరేంద్రమోడి చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెండు రోజులుగా సన్నబియ్యం అందిస్తున్న రాష్ట్ర ప్రభుత్వం హామి ఇచ్చినట్లు గొప్పలు చెప్పుకుంటుందన్నారు. బియ్యం కేంద్రానివి సోకులు రాష్ట్రానివన్నారు. ప్రధాని నరేంద్రమోడి అన్ని వర్గాల ప్రజల సంక్షేమానికి కట్టుబడి ఉన్నారన్నారు. అలాంటిది రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలు నెరవేర్చక గొప్పలు చెప్పుకుంటుందన్నారు. వాస్తవ విషయాలు ప్రజలు గమనిస్తున్నారన్నారు. ఇలానే రానున్న రోజుల్లో పేద ప్రజల కోసం మరిన్ని సంక్షేమ కార్యక్రమాలు అమలవుతాయన్నారు. ఈ కార్యక్రమంలో బూత్ అధ్యక్షులు కోరె రాకేష్, సీనియర్ నాయకులు వనపర్తి మల్లయ్య, మామిడాల రమేష్, దామెరుప్పుల పెద్ద శ్రీను, చిన్న శ్రీను, రాజ్‌కుమార్, అమృనాయక్, లక్ష్మినర్సయ్య, ఉప్పలయ్య, నారాయణ, సంతోష్, నరేష్, చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.

## పాపయ్యపేటలో ఎక్తాభారత్ శ్రేష్ట భారత్

చెన్నారావుపేట, ఏప్రిల్ 2, ప్రభాతవార్త



మండలంలోని పాపయ్యపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో బుధవారం ఘనంగా ఎక్తా భారత్, శ్రేష్ట భారత్ నిర్వహించారు. హర్యానా సంస్కృతిని, జానపద కథలను ప్రతిబింబించేలా వేద కాలం నాటి సాంస్కృతిక సాంప్రదాయాలను విద్యార్థులకు వివరించారు. ఈ సందర్భంగా పలు అంశాలపైన ఇద్యార్థులు సాంస్కృతిక ప్రదర్శనలు నిర్వహించారు. అనంతరం ఇంచార్జి హెచ్ఎం కృష్ణమూర్తి మాట్లాడుతూ ప్రపంచంలో భిన్నత్వంలో ఏకత్వం మనదేశంలోనే ఉందన్నారు. తరతరాలుగా వస్తున్న ఆచార సంప్రదాయాలను కాపాడుకుంటూ ఐక్యతను చాటుకోవాలన్నారు. దీనిపై విద్యార్థులు అవగాహన పెంచుకోవడం ఎంతో మంచిదన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వెంకటరమణారావు, సిహెచ్ హరి, బిక్షపతి, షహీద, శ్రీనివాస్, మధుబాబు, నర్సింహరాములు, అనిత, తదితరులు పాల్గొన్నారు.

## మనస్తాపంతో వ్యక్తి మృతి

నెక్కొండ, ఏప్రిల్ 2, ప్రభాతవార్త

మనస్థాపం చెందిన ఓ వ్యక్తి పురుగుల మందు తాగి మృతిచెందిన సంఘటన మండలంలోని గొట్లకొండ గ్రామంలో బుధవారం చోటు చేసుకుంది. బానోతు సక్రు(67) తన భార్య సంవత్సరం క్రితం మృతిచెందగా తీవ్ర మనోవేదనకు గురై పురుగుల మందు తాగి మృతిచెందినట్లు బాదితుని పెద్ద కుమారుడు బానోతు సుమన్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ మహేందర్ తెలిపారు.

## అంబర్ ప్యాకెట్లు అమ్మితే చర్యలు

దుగ్గొండి, ఏప్రిల్ 2, ప్రభాతవార్త

అంబర్ అమ్మితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని దుగ్గొండి ఎస్ఐ నీలోజు వెంకటేశ్వర్లు అన్నారు. మండలంలోని వెంకటాపురం గ్రామంలో బుధవారం స్థానిక పోలీసులు పెట్రోలింగ్ చేయుచుండగా బొమ్మగాని రమేష్ ఇదే గ్రామానికి చెందిన కందకట్ల రాము కిరాణం షాపులో తనిఖీ చేయగా అంబర్, గుట్కా ప్యాకెట్లు దొరికాయన్నారు. నిందితులను అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేయడం జరిగిందన్నారు.

## సన్నబియ్యం పంపిణీతో పేదలకు లబ్ధిచేకూరుతుంది

**- జిల్లా కలెక్టర్ షేక్‌రిజ్వాన్‌బాషా**

*జనగామ టౌన్, ఏప్రిల్ 2 ప్రభాతవార్త :*



సన్న బియ్యం పంపిణీ ద్వారా పేదలకు మరింత లబ్ధి చేకూరుతుందని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ పేర్కొన్నారు. బుధవారం, జనగామ మండలంలోని అడవికేశ్వాపూర్ గ్రామ పంచాయతీ పరిధిలో గల రేషన్ దుకాణం, అదేవిధంగా జిల్లా కేంద్రంలోని గుండ్లగడ్డలో గల రేషన్ దుకాణాలలో ఏర్పాటు చేసిన సన్న బియ్యం పంపిణీ ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా హాజరై ప్రారంభించారు. అలాగే లబ్ధిదారులకు సన్నబియ్యాన్ని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రేషన్ కార్డు కలిగి ఉన్న ప్రతి నిరుపేదకు లాభం చేకూర్చే విధంగా సన్నబియ్యం పంపిణీ పథకం కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించిందన్నారు. ప్రభుత్వం పంపిణీ చేసే ఫోర్టిఫైడ్ రేషన్ బియ్యంలో అత్యధిక విలువ గల పోషకాలు, విటమిన్లు కలిగి ఉంటాయని తెలిపారు. రేషన్ కార్డు లబ్ధిదారులకు ఒక్కొక్కరికి 6కిలోల చొప్పున ప్రభుత్వం ఉచితంగా అందజేస్తుందన్నారు. ఈ సన్న బియ్యాన్ని ప్రజలంతా వినియోగించుకోవాలని కలెక్టర్ కోరారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ హుస్సేన్, ఇంఛార్జి డీసీఎస్‌ఓ ఇర్ఫాన్ అహ్మద్ ఖాన్, రేషన్ డీలర్లు ఎల్లయ్య, అబ్బాస్, డీటీ సీఎస్ శ్రీనివాస్, రేషన్ డీలర్ అసోసియేషన్ సభ్యులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## హెచ్‌సీయు భూముల వేలం ఆపాలి

*జనగామ టౌన్, ఏప్రిల్ 2 ప్రభాతవార్త :*

హెచ్‌సీయు భూములను వేలం వేయడం సిగ్గుచేటని, దానిని వెంటనే నిలిపివేయాలని ఏబీవీజీ జనగామ జిల్లా కన్వీనర్ తోట హృతిక్ అన్నారు. ఏబీవీపీ జనగామ శాఖ ఆధ్వర్యంలో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జనగామ జిల్లా కన్వీనర్ తోట హృతిక్ మాట్లాడుతూ ప్రతిష్టాత్మకమైన యూనివర్సిటీలను కాపాడుకుని తీర్చిదిద్దాల్సిన ప్రభుత్వమే ఈరోజు యూనివర్సిటీల భూములను వేలం వేయడం సిగ్గుచేటని అన్నారు హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూముల వేలన్ని ఏబీవీపీ తీవ్రంగా ఖండిస్తుందని అన్నారు. ఆ యొక్క యూనివర్సిటీ భూముల్లో ఎన్నో జీవరాసులు ప్రకృతిలో నివసిస్తున్నాయని, వాటిని రక్షించుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వానికి ఉందనే విషయాన్ని మరిచిపోయి రాబందుల్ల యూనివర్సిటీ భూముల పైబడి రాత్రులు వందల బుల్డోజర్స్ దింపి చెట్లను నరికేస్తున్నారన్నారు. విద్యార్థులు విద్యార్థి సంఘాలు శాంతియుతంగా భూములను కాపాడుకోవాలని నిరసన తెలుపుతుంటే విచక్షణ రహితంగా వారిపై లాఠీచార్జీలు చేసి విచ్చలవిడిగా అరెస్టులకు పాల్పడుతున్నారని అన్నారు ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం ఆ యొక్క భూముల వేలాన్ని వెనక్కి తీసుకోవాలని అన్నారు. లేనియెడల ఏబీవీపీ ఆధ్వర్యంలో రాబోయే రోజుల్లో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సాయి, గణేష్, సాగర్, రోహిత్ తదితరులు పాల్గొన్నారు.




## చేనేత కార్మికులకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం

*బచ్చన్నపేట, ఏప్రిల్ 2 ప్రభాతవార్త :*



చేనేత కార్మికులకు అండగా నిలుస్తున్న ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమని తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కామర్తపు మురళి అన్నారు. బచ్చన్నపేటలో పద్మశాలి సంఘం రాష్ట్ర నాయకులు గుర్రపు బాలరాజు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో అయన మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ఒక్కొక్కటిగా నెరవేరుస్తుందని, 33కోట్ల రుణమాఫీ, జియోట్యాగ్ ఉన్న మగ్గానికి 24వేల రూపాయలు ఇన్సెంటివ్ రూపంలో అందిస్తుందని అయన తెలిపారు. గతంలో 57సంవత్సరాల వరకే చేనేత కార్మికులకు జీవిత బీమాఉండేదని, ప్రస్తుతం చేనేత వృత్తిలో కొనసాగుతున్న 90సంవత్సరాల కార్మికులకు కూడా జీవిత బీమా కల్పిస్తుందన్నారు. కార్మికుల అభ్యర్థన మేరకు సహాయకులకు తిఫ్ట్ ఫండ్ పెంచే ఆలోచన ప్రభుత్వం చేస్తున్నదని అయన తెలిపారు. త్వరలోనే యారల్ డిపో పోచంపల్లిలో కాని, జనగామలో కానీ ఏర్పాటు చేసే ఆలోచనలో ప్రభుత్వం ఉందన్నారు. ఈసందర్బంగా బచ్చన్నపేటకు వచ్చిన రాష్ట్ర అధ్యక్షునికి పద్మశాలి సంఘం నేతలు గుర్రపు బాలరాజు ఆధ్వర్యంలో శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం నాయకులు మచ్చ నరేందర్, మంగళంపెల్లి కృష్ణమూర్తి, బేతి కృష్ణమూర్తి, గణపురం నగేష్, కుడికాల లక్ష్మణ్, రాపెల్లి వెంకటేష్, మామిడాల పాండు, తడ్కపల్లి విటోభా, కొండా హరికృష్ణ, వల్లాల శ్రీనివాస్, గణపురం వెంకటేష్, పాము రమేష్, వేముల రాములు, గోలి శ్రీహరి, గోలి నర్సింహులు, వేముల సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## గడ్డిమందు తాగి మహిళ ఆత్మహత్య

*నర్మెట, ఏప్రిల్ 2 ప్రభాతవార్త :*



గడ్డి మందుతాగి మహిళ ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన నర్మెట మండలంలోని వెల్దండలో మంగళవారం రాత్రి చోటుచేసుకుంది. ఎస్ఐ నగేష్ తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన అసిరెడ్డి కవిత (40) భర్త శ్రీనివాస్ రెడ్డి మద్యానికి బానిస కావడంతో విరక్తి చెంది సోమవారం సాయంత్రం తమ వ్యవసాయ బావి వద్దగల గడ్డి మందును తాగి ఆత్మహత్యకు పాల్పడింది. విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు హైదరాబాద్‌కు తరలించగా చికిత్సపొందుతూ మంగళవారం సాయంత్రం మృతిచెందింది. మృతురాలికి ఇద్దరు కుమారులు. మృతురాలి తండ్రి ప్రతాపరెడ్డి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు ఎస్ఐ నగేష్ తెలిపారు.

## ఉచిత సన్నబియ్యం పంపిణీ ప్రారంభం

*తరిగొప్పుల, ఏప్రిల్ 2 ప్రభాతవార్త :*

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఉచిత సన్న బియ్యం పథకాన్ని బుధవారం మండలపరిధి నర్సాపూర్ గ్రామంలోని రేషన్ దుకాణం 15లో చేర్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నల్ల నాగుల శ్వేత ప్రారంభించి లబ్ధిదారులకు సన్నబియ్యం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ సీఎం రేవంత్‌రెడ్డి తీసుకున్న ఈ నిర్ణయంతో సామాన్య ప్రజలకు ఆర్థికభారం తగ్గుతుందని, ఈపథకం ద్వారా అర్హతగల కుటుంబాలకు నాణ్యమైన సన్నబియ్యం ఉచితంగా అందుతుందని, దీనికి ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ యం. నాగేశ్వర చారి, కార్యదర్శి రాజశేకర్, డీలర్ ఫోరమ్ మండల అధ్యక్షుడు సామెల్, గుంటి కిష్టయ్య, అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.



## సర్దార్‌సర్వాయి పాపన్నకు నివాళులర్పించిన ఎమ్మెల్యే

*పాలకుర్తి, ఏప్రిల్ 2 ప్రభాతవార్త :*



సర్దార్ సర్వాయి పాపన్న చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో బహుజన విప్లవ వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతిని బుధవారం పాలకుర్తి నియోజకవర్గం కేంద్రంలోని క్యాంపు కార్యాలయంలో నిర్వహించారు. ఈసందర్భంగా జరిగిన కార్యక్రమానికి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి హాజరై పాపన్న చిత్రపటానికి పూలమాలేసి సేవలను కొనియాడారు. కార్యక్రమంలో ట్రస్ట్ చైర్మన్ మూల వెంకటేశ్వర్లు గౌడ్, కాంగ్రెస్‌మండల అధ్యక్షుడు కుమారస్వామి, బ్లాక్ అధ్యక్షుడు సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## నేడు బీఆర్ఎస్ నియోజకవర్గ సన్నాహక సమావేశం

*రఘునాథపల్లి, ఏప్రిల్ 2 ప్రభాతవార్త :*



ఈనెల 27వ తేదీన వరంగల్ లో జరిగే భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) పార్టీ రజతోత్సవ సభను విజయవంతంగా నిర్వహించేందుకు స్టేషన్ ఘనపూర్ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య అధ్యక్షతన స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ సన్నాహక సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందని జనగామ వ్యవసాయ మార్కెట్ మాజీ వైస్ చైర్మన్, బిఆర్ఎస్ మండల కోఆర్డినేటర్ ముసిపట్ల విజయ్ తెలిపారు. నేడు (గురువారం) బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం, జనగామ జిల్లా కార్యాలయంలో ఉదయం 11గంటలకు జరుగు ఈసమావేశానికి స్టేషన్ మాజీ ప్రజాప్రతినిధులు, పార్టీ ప్రతినిధులు, పార్టీ శ్రేణులు, మహిళా నాయకులు, మహిళలు, అన్ని గ్రామాల కమిటీలు, యువకులు, సోషల్ మీడియా వారియర్స్ తదితరులు విధిగా పాల్గొనగలరని తెలిపారు.

## రాజీవ్ యువవికాస్ పథకానికి ఆఫ్‌లైన్‌లో కూడా దరఖాస్తు చేసుకోవచ్చు

*తరిగొప్పుల, ఏప్రిల్ 2 ప్రభాతవార్త:*



తెలంగాణ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రాజీవ్ యువ వికాస్ పథకంలో భాగంగా దరఖాస్తులు ఆన్లైన్‌లో గత కొన్ని రోజులుగా తీసుకోవడం జరుగుతుంది. ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవడంలో సమస్యలు తలెత్తిన వారు సంబంధించిన సర్టిఫికెట్లతో మాన్యువల్‌గా కూడా ఎంపీడీవో ఆఫీస్‌లో దరఖాస్తు చేసుకోవచ్చని స్థానిక ఎంపీడీవో దేవేందర్ రెడ్డి బుధవారం ఒక ప్రకటనలో తెలియజేశారు.

## శ్రీపాద స్మారక వాలీబాల్ టోర్నమెంట్ విజేతలకు బహుమతులు ప్రధానం...

**పాల్గొన్న దుద్దిళ్ళ శ్రీను బాబు**

*మహాదేవపూర్, ఏప్రిల్ 02, ప్రభాతవార్త*

మహాదేవపూర్ మండలం అంబటిపల్లి గ్రామంలో శ్రీపాద స్మారక జిల్లా స్థాయి వాలీ బాల్ టోర్నమెంట్ రాష్ట్ర యువజన కాంగ్రెస్ నాయకులు, అంబటిపల్లి మాజీ సర్పంచ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం జరిగింది. ఈ టోర్నమెంట్ లో 40 జట్లు పాల్గొన్నాయి. టోర్నమెంట్ ఫైనల్ మ్యాచ్ అంబటిపల్లి, దమ్మూరు టీం లు తలపడగా ఈ టోర్నమెంట్ లో విజేత గా దమ్మూరు జట్టు విజయం సాదించగా అంబటిపల్లి టీం ద్వితీయ బహుమతి గెలుచుకున్నారు. గెలుపొందిన టీం సభ్యులకు శ్రీపాద ట్రస్ట్ చైర్మన్ దుద్దిళ్ళ శ్రీను బాబు చేతుల మీదగా బహుమతులు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమములో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కోట రాజబాబు, మాజీ జడ్పీటీసీ రాజిరెడ్డి, డివిజన్ యూత్ అధ్యక్షులు చీమల సందీప్, రాష్ట్ర మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు ఆంగోత్ సుగుణ, ఎస్సి సెల్ అధ్యక్షులు లేతకారి రాజబాబు, సీనియర్ నాయకులు గుడాల శ్రీనివాస్, కట్కూ్రి అశోక్, మహిళా అధ్యక్షురాలు బందెల సత్తమ్మ మరియు క్రీడాకారులు పాల్గొన్నారు.

## గంగమ్మతల్లి ఆలయ నిర్మాణానికి విరాళం

మరిపెడ,ఏప్రిల్2,(ప్రభాతవార్త):



మండలంలోని రాంపురం గ్రామంలో యాదవ సంఘం కమిటీ ఆధ్వర్యంలో చేపట్టిన గంగమ్మతల్లి ఆలయ నిర్మాణానికి జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ గుడిపూడి నవీన్‌రావు రూ.30వేల ఆర్థికసాయం అందజేశారు. ఈ సందర్భంగా నవీన్‌రావును యాదవ సంఘం కమిటీ సభ్యులు అభినందించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నరేష్, చంద్రశేఖర్, శ్రీకాంత్, లింగయ్య, కొమ్ము లింగయ్య, ఉప్పలయ్య, ఐలయ్య, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఓపెన్ పదొవ, ఇంటర్ పరీక్షలకు పకడ్బందీగా నిర్వహించాలి

### -జిల్లా అధనపు కలెక్టర్ కె.వీరబ్రహ్మచారి

మహబూబాబాద్ బ్యూరో,ఏప్రిల్2,(ప్రభాతవార్త):



తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటి పదొవ తరగతి, ఇంటర్మీడియెట్ ఓపెన్ పరీక్షలు ఈ నెల 20 నుండి 26వరకు జరిగే థియరి, 26నుండి మే 3వ తేదీ వరకు జరిగే ప్రాక్టికల్స్ పరీక్షలను సమర్థవంతంగా నిర్వహించాలని జిల్లా అధనపు కలెక్టర్ కె.వీరబ్రహ్మచారి అన్నారు. బుధవారం ఐడిఓసిలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ పదొవ తరగతి ఓపెన్ పరీక్షలు పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల, జెడ్పిహెచ్ఎస్ జమాండ్లపల్లి, తొర్రూరు జెడ్పిహెచ్ఎస్ స్కూల్లో పరీక్షలు నిర్వహించనున్నట్లు అదేవిధంగా ఇంటర్మీడియెట్ పరీక్షలు అనంతారం మోడల్ స్కూల్, జెడ్పిహెచ్ఎస్ బాలికల ఉన్నత పాఠశాల, తొర్రూరులోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పరీక్షలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ పరీక్షా కేంద్రాల్లో కనీస మౌలిక సదుపాయాలు కల్పించాలన్నారు. పరీక్ష కేంద్రాల వద్ద 144సెక్షన్ అమల్లో ఉంటుందని, పరీక్ష కేంద్రానికి ఎలాంటి ఎలక్ట్రానిక్ పరికరాలకు అనుమతి లేదన్నారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పరీక్షలను సజావుగా నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తిచేయాలన్నారు. ఈ సమావేశంలో డిఈవో రవీందర్‌రెడ్డి, ఇంటర్మీడియెట్ అధికారి మదార్, వైద్యఆరోగ్యశాఖ అధికారి రవి, ఆర్టీసి డిపో మేనేజర్ శివప్రసాద్, పోలీస్, పోస్టల్, విద్యుత్, మున్సిపల్ అధికారులు, పరీక్షల విభాగం సూపరింటెండెంట్ వినోద్, భరత్ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ వర్గీకరణ బహిరంగ సభను విజయవంతం చేయండి

### -తుడుందెబ్బ మండల అధ్యక్షుడు అలెం కృష్ణ

బయ్యారం,ఏప్రిల్2,(ప్రభాతవార్త):

తుడుందెబ్బ ఆధ్వర్యంలో ఏప్రిల్ 17న ఇల్లందులో జరిగే ఎస్సీ వర్గీకరణ బహిరంగ సభకు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని తుడుందెబ్బ మండల అధ్యక్షుడు అలెం కృష్ణ పిలుపునిచ్చారు. బుధవారం సంబంధిత కరపత్రాలను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతాల్లో నివసించే 30తెగలకు న్యాయం జరగాలంటే ఎస్టీ తెగల వర్గీకరణ జరిగితేనే ఆదివాసీలు విద్యా, ఉద్యోగ, రాజకీయ పరంగా అభివృద్ధి సాధిస్తారని లేనియెడల అనేక రకాలుగా ఇబ్బందులు పడుతూ కనుమరుగయ్యే పరిస్థితి నెలకొందన్నారు. బయ్యారం మండలంలో అన్ని గ్రామాల ప్రజలు పెద్దఎత్తున తరలివచ్చి ఎస్సీ వర్గీకరణ బహిరంగ సభను విజయవంతం చేయాలన్నారు. తుడుందెబ్బ రాష్ట్ర ఉపాధ్యక్షులు కన్నయ్య, సూర్ణపాక వెంకటరత్నం, జిల్లా అధ్యక్షుడు చీమల శివకుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి చీమల గోపాల్, జిల్లా ఉపాధ్యక్షులు శేషయ్య తదితరులు పాల్గొన్నారు.



## పదోన్నతి ఉపాధ్యాయులకు శిక్షణ

మహబూబాబాద్ రూరల్,ఏప్రిల్2,(ప్రభాతవార్త):



జిల్లావ్యాప్తంగా పదొన్నతి పొందిన ఉపాధ్యాయులకు ఈనెల 3,4తేదీల్లో జిల్లాస్థాయి శిక్షణ ఇవ్వనున్నట్లు జిల్లా విద్యాశాఖ అధికారి రవీందర్‌రెడ్డి తెలిపారు. జిల్లాలో 566మంది పదొన్నతి పొందారన్నారు. ఈ శిక్షణలో ప్రధానోపాధ్యాయులకు నాయకత్వ లక్షణాల పెంపు, పాఠశాల నిర్వహణ, పరిపాలన, అకాడమిక్, మధ్యాహ్న భోజన నిర్వహణ తదితర అంశాలపై రిసోర్స్ పర్సన్లచే శిక్షణ ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. తరగతి గదిలో ఎదుర్కొనే సవాళ్లను అధిగమించడానికి ఈ శిక్షణ ఎంతగానో దోహదపడుతుందన్నారు. జిల్లాలోని రెండు పాఠశాలల్లో శిక్షణ ఏర్పాటు చేశామని, ఉపాధ్యాయులు తమకు సంబంధించిన పాఠ్యపుస్తకాలతో శిక్షణకు హాజరుకావాలని తెలిపారు.

## ఫలించిన జర్నలిస్టుల కృషి

### -బయ్యారంలో సూపర్ లగ్జరీ బస్టాప్ మంజూరు



బయ్యారం,ఏప్రిల్2,(ప్రభాతవార్త):

గోదావరి ఖని నుండి భద్రాచలం వెళ్లే సూపర్ లగ్జరీ బస్సును బయ్యారంలో ఆపాలని రాష్ట్ర రవాణశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌ను ఇటీవల బయ్యారం మండలానికి చెందిన స్టేట్ బ్యూరో జర్నలిస్టు చిక్కుల శ్రీనివాస్, గొట్టిముక్కల చంద్రశేఖర్‌లు వినతిపత్రం అందజేశారు. దీని ఫలితంగా బయ్యారంలో సూపర్ లగ్జరీ బస్సు ఆపాలని ఆర్టీసి ఎం.డి సజ్జనార్‌కు మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదేశాలు జారీచేయగా సూపర్ లగ్జరీ బస్సును నిలిపే స్టేజిలో బయ్యారం పేరును చేర్చడం జరిగింది. బుధవారం నుండి బయ్యారంలో సూపర్ లగ్జరీ బస్సు ఆగుతుందని ప్రయాణికులు సద్వినియోగం చేసుకోవాలని జర్నలిస్టులు తెలిపారు.

## జూలూరుపాడు లో వ్యవసాయ మార్కెట్‌ను నెలకొల్పాలని ఎంఎల్ఏ కి వినతి

జూలూరుపాడు, ఏప్రిల్ 2 - (ప్రభాతవార్త):

మండల కేంద్రంలో శాశ్వత వ్యవసాయ మార్కెట్ను నెలకొల్పాలని సిపిఐ ఎంఎల్ న్యూ డెమొక్రసీ జూలూరుపాడు మండల కమిటీ ఆధ్వర్యంలో బుధవారం వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్‌కి వినతి పత్రాన్ని అందజేశారు అనంతరం మండల కార్యదర్శి వల్లోజి రమేష్ మాట్లాడుతూ... శాశ్వత మార్కెట్ లేకపోవడం వలన ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన అన్నారు. గతంలో ప్రభుత్వం 10 ఎకరాల స్థలం కూడా మార్కెట్ కోసం కేటాయించిందని మార్కెట్ స్థలంలో శాశ్వత మార్కెటు నెలకొల్పి రైతులని ఆదుకోవాలని వారన్నారు ఇక్కడ మార్కెట్ లేకపోవడం వలన బినామీలు తక్కువ రేటుకు కొనుగోలు చేసుకుని ఎక్కువ లాభాలు హరిస్తున్నారు కావున 35 వేల పైగా జనాభా కలిగిన ఈ మండలంలో శాశ్వత మార్కెట్ అవసరమని వారన్నారు ఈ వ్యవసాయ మార్కెట్ నెలకొల్పకపోతే సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ దశల వారి ఆందోళన చేస్తుందని వారు ప్రకటించారు.అనంతరం ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ ఈ నెల చివరి వరకు మార్కెట్ ఏర్పాటయ్యాలా చూస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మండల నాయకులు గోపి,కల్తీ బాబు,సీతయ్య,సురేష్,జాటోత్ నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

## హెచ్‌సీయూ భూముల వేలాన్ని వెంటనే నిలిపి వేయాలి

### - బీఆర్ఎస్ పార్టీ నాయకులు లకావత్ గిరిబాబు

జూలూరుపాడు, ఏప్రిల్ 2 - (ప్రభాతవార్త):

ప్రభుత్వ ఆదాయం కోసం విద్యార్థుల భవిష్యత్తును ఆగం చేయవద్దని, హెచ్‌సీయూ ప్రతిష్టను దెబ్బ తీసేలా కాంగ్రెస్ ప్రభుత్వం కుట్రలు పన్నుతుందని, ప్రభుత్వ తీరుపై వైరా నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ నాయకులు లకావత్ గిరిబాబు గారు ఆగ్రహం వ్యక్తం చేశారు. హెచ్సీయూ భూములను అమ్మాలని అనుకోవడం దుర్మార్గమైన చర్యయని, భూముల అమ్మకం నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలన్నారు. వర్సిటీ ప్రాంగణంలో జేసీబీలతో చెట్లను కూల్చివేసి నేలను చదును చేసేందుకు పాల్పడ్డారని, అడ్డువచ్చిన విద్యార్థులపై ఇష్టారాజ్యంగా దాడులు చేయడంపై దారుణమన్నారు. వేలం వేయాలనే నిర్ణయాన్ని వెంటనే నిలిపివేయాలని లేదంటే పోరాటాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

## సన్న బియ్యం పంపిణీతో పేదల నుండి హర్షాతిరేకాలు వ్యక్తం

### - రాష్ట్ర మార్కెఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల

### - జగన్నాథపురంలో రేవంత్ రెడ్డి, మంత్రుల ఫ్లెక్సీకి పాలాభిషేకం

పాల్వంచ టౌన్, ఏప్రిల్ 2 - (ప్రభాతవార్త):

తెలంగాణాలోని కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజలకు ఉచితంగా సన్న బియ్యం పంపిణీతో హర్షాతిరేకాలు వ్యక్తం అవుతున్నాయని రాష్ట్ర మార్కెఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంఎస్ మాజీ చైర్మన్, పాల్వంచ సొసైటీ అధ్యక్షులు కొత్వాల శ్రీనివాసరావు అన్నారు.బుధవారం పాల్వంచ మండలం పరిధిలోని జగన్నాథపురం గ్రామంలోని చౌకదుకాణంలో జరుగుతున్నా సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని కొత్వాల పరిశీలించారు. సన్న బియ్యం పొందిన మహిళా లబ్ధిదారులతో కొత్వాల మాట్లాడారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ల ఫ్లెక్సీకి సన్న బియ్యం లబ్ధిదారులు, కాంగ్రెస్ నాయకులు పాలాభిషేకం చేశారు. గ్రామంలో ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ... సన్న బియ్యం పంపిణి పథకం కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకిచ్చే గొప్ప వరం అని కొత్వాల అన్నారు. ప్రజలందరూ సన్న బియ్యం పంపిణి పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని కొత్వాల కోరారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొండం వెంకన్న, సొసైటీ మాజీ డైరెక్టర్ చౌగాని పాపారావు, పట్టణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పైడిపల్లి మహేష్, కాంగ్రెస్ నాయకులు వెంకటేశ్వర్లు, గంధం నర్సింహారావు, భూక్యా గిరి ప్రసాద్ నాయక్, కందుకూరి రాము, కాపర్తి వెంకటాచారి, పిండి రామిరెడ్డి, తాళ్లూరి షణ్ముఖా చారి, అజ్మీరా రమేష్ నాయక్, ఉండేటి శాంతివర్ధన్, మాలోత్ చంద్రు, ధర్మపురి ప్రసాద్, ధర్మసోత్ బిచ్చా, బోడా లచ్చు, బూరుగడ్డ ఖాదర్ బాబు, సోని, అరుణ, భద్రమ్మ, మాలోత్ చెవిలో, మాలోత్ విజయ, ధర్మసోత్ వీరి, భూక్యా మంగమ్మ, గోరిమియా, జల్లారపు రాములమ్మ, ఎనిగండ్ల నిర్మల, తదితరులు పాల్గొన్నారు.

## పదవి విరమణ అనంతరం ప్రతి ఒక్కరూ సమాజ సేవకు పాటుపడాలి: కొత్వాల

పాల్వంచ టౌన్, ఏప్రిల్ 2 - (ప్రభాతవార్త):

ఉద్యోగుల పదవి విరమణ పొందిన అనంతరం ప్రతి ఒక్కరూ సమాజ సేవకు పాటుపడాలని రాష్ట్ర మార్కెఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంఎస్ మాజీ చైర్మన్, పాల్వంచ సొసైటీ అధ్యక్షులు కొత్వాల శ్రీనివాసరావు అన్నారు.తెలంగాణా ట్రాన్స్కోలో సబ్ ఇంజనీర్ గా పనిచేసి పదవి విరమణ పొందిన చల్ల వెంకటేశ్వరరావును సన్మానించారు. స్థానిక కేటీపీఎస్‌లో లో 1 – గ్రేడ్ ఫోర్ మెన్ గా పనిచేసి పదవి విరమణ పొందిన ఇమడా బత్తుల వసంతరావుల బుధవారం జరిగిన రిటైర్మెంట్ ఫంక్షన్ లో కొత్వాల పాల్గొన్నారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ మానవసేవే మాధవ సేవ అనీ, సమాజ సేవ చేస్తే మానవ జీవితానికి సార్థకత చేకూరుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు వెంకటేశ్వర్లు, పైడిపల్లి మహేష్, కందుకూరి రాము, ఉండేటి శాంతివర్ధన్, ఎన్‌పీ నాయుడు, తదితరులు పాల్గొన్నారు.



## పేదలందరికీ కడుపునిండా పౌష్టిక ఆహారం అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

### ఇది ప్రజా ప్రభుత్వం పేద ప్రజల మేలు కోరే ప్రభుత్వం

### 31 డివిజన్ కార్పొరేటర్ మామిండ్ల రాజు

ఏప్రిల్ 2, ప్రభాతవార్త బాలసముద్రం :

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పేదలకు సన్నబియ్యం పంపిణీ కార్యక్రమంలో భాగంగా గ్రేటర్ వరంగల్ మున్సిపల్



కార్పొరేషన్ 31వ డివిజన్ పరిధిలోని న్యూ శాయంపేటలో పేద ప్రజలకు సన్న బియ్యం పంపిణీ చేసిన సందర్భంగా స్థానిక కార్పొరేటర్ మామిండ్ల రాజు మాట్లాడుతూకాంగ్రెస్ పార్టీ ఎన్నికల మానిఫెస్టో ఇచ్చిన హామీ మేరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉగాది కానుకగా సన్నబియ్యం పంపిణీ లాంఛనంగా ప్రారంభించారు అని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ పేదలకోసమే ఆలోచిస్తుందని, అందుకే వారి ఆకలి తీర్చేందుకు ఈ పథకాన్ని తేవడం చాలా సంతోషకరమని కార్పొరేటర్ అన్నారు.ఇంత పెద్ద కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి కి, ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క కి ప్రజలు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియ జేసినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్స్ మోహన్ రావు, మాడిశెట్టి శివశంకర్, డివిజన్ అధ్యక్షులు సురేందర్, సీనియర్ నాయకులు కనుకుంట్ల కృష్ణ సత్తు రమేష్, రేషన్ బియ్యం పంపిణీ దారులు వెనుకంటి విజయపాల్, రాసమల్ల రాజు, రాజు యాదవ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## బహుజన వీరుడు, ఓరుగల్లు పోరు బిడ్డ, ఆత్మగౌరవ యుద్ధ ప్రతీక సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్

### మాజీ చీఫ్ విప్, బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షులు శ్రీ దాస్యం వినయ్ భాస్కర్ గారు

ప్రభాతవార్తా సుబేదారి:

బాలసముద్రంలోని బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా కార్యాలయంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతి కార్యక్రమాన్ని బుధవారం రోజున నిర్వహించారు. దక్కన్ గడ్డపై మొదటిసారిగా బహుజన రాజ్యాన్ని స్థాపించిన తొలి బహుజన పోరాటయోధుడు సర్దార్ సర్వాయి పాపన్న అని కొనియాడారు. ఒక సాధారణ కులంలో జన్మించి ఆనాటి సామాజిక వ్యవస్థలోనున్న ఆధిపత్య కులాల అధికారాన్ని, బానిసత్వాన్ని ధిక్కరించి దళిత బహుజనులను రాజ్యాధికారం వైపు నడిపిన తొలి బహుజన రాజు అని అన్నారు. పాపన్న స్ఫూర్తిదాయక పోరాటం ముందు తరాలకు అందించాల్సిన అవసరం ఉంది. కులం, మతం, వర్గం, జాతి, అనే సమాజ విచ్ఛిన్నకర అంశాలను పక్కనపెట్టి బహుజన రాజ్యాధికారం కోసం పోరాడాల్సిన అవసరం ఉంది అని వివరించారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు బొంగు అశోక్ యాదవ్, సోదా కిరణ్, మాజీ కార్పొరేటర్ జోరిక రమేష్, బీఆర్ ఎస్ పార్టీ జనార్దన్ గౌడ్, పులి రజినీకాంత్, సల్వాజీ రవీందర్రావు, ఇమ్మడి లోహిత, రాజు, పున్నం చందర్ రఘు , ఖలీల్ , శ్రీనివాస్, రాజు, జె కే, వసంత్, దేవమ్మ, సంపత్, రామ్మూర్తి తదితరులు పాల్గొన్నారు.



# బిఆర్ఎస్ ఆవిర్భావ రజతోత్సవ సభను విజయవంతం చేయాలి

## -మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి

సంగెం, ఏప్రిల్ 2, ప్రభాతవార్త

ఈ నెల 27న వరంగల్ ఉమ్మడి జిల్లాలోని ఎలుకతుర్తిలో జరిగే బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ రజతోత్సవ మహాసభను విజయవంతం చేయాలని పరకాల నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి పిలుపునిచ్చారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఉద్యమ పోరులో పురుడు పోసుకొని ఆవిర్భవించిన టిఆర్ఎస్ పార్టీ నుండి బిఆర్ఎస్ పార్టీగా ఆవిర్భవించిన బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ వేడుక ఈ నెల 27న హన్మకొండ జిల్లాలోని ఎలకతుర్తి శివారులో జరిగే మహాసభ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి తన నివాసంలో బుధవారం జరిగిన పరకాల నియోజకవర్గంలోని పరకాల, నడికూడ, ఆత్మకూరు, దామెర, గీసుగొండ, సంగెం,వరంగల్ మున్సిపల్ పరిధిలోని 15, 16, 17 డివిజన్లలోని బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకుల సమన్వయ కమిటి నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా చల్లా ధర్మారెడ్డి మాట్లాడుతూ ఈ నెల 27న ఎలకతుర్తి శివారులో జరిగే బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ రజితోత్సవ సభకు భారీ సంఖ్యలో నియోజకవర్గం నుండి పార్టీ కార్యకర్తలు తరలిరావాలని ఈ నెల 3 నుండి ఆయా మండలాల సమన్వయ కమిటి సభ్యులు గ్రామాల్లోకి వెళ్లి సమావేశాలు నిర్వహించాలని గ్రామాల వారిగా పార్టీ శ్రేణులు ఎంతమంది వస్తున్నారో దానిని బట్టి వాహనాల జాబితాను సిద్ధం చేసి పంపాలని పార్టీ ముఖ్య నాయకులకు ఆయన సూచించారు. మహాసభకు వచ్చే వారిని ఎవ్వరిని బలవంతంగా తీసుకురావద్దని వారే స్వచ్ఛందంగా రావాలని ఎవరి బెదిరింపులకు బయపడాల్సిన అవసరం లేదని కేవలం పార్టీ కార్యకర్తలే కాకుండా ఎవరైన రావచ్చున్నారు. 15 నెలల కాలంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల్లో వచ్చిన వ్యతిరేకతకు బయపడి స్థానిక సంస్థల ఎన్నికలకు ముందుకు పోవడం లేదని స్థానిక సంస్థల ఎన్నికలు ఎప్పుడు వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వానికి బుద్ధి చెప్పడానికి ప్రజలు సిద్దంగా ఉన్నారని ఆయన విమర్శించారు. బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు మరికొద్ది కాలం ఒపికతో సమన్వయం పాటిస్తే మళ్లీ వచ్చే పాలన మనదే అని గ్రామాల్లో పట్టణాల్లో పార్టీ బలోపేతం కోసం పనిచేసే ప్రతి కార్యకర్తకు రాభోయే భవిష్యత్తులో మంచి పురోగతి ఉంటుందని ఆయన పార్టీ శ్రేణులకు సూచనాలు చేశారు. ఈ కార్యక్రమంలో సంగెం మండల మాజీ జడ్పిటిసి గూడ సుదర్శన్‌రెడ్డి, జిల్లా నాయకులు నిమ్మగడ్డవ వెంకటేశ్వర్లు, మాజీ ఎంపిపిలు చొల్లేటి వీరాచారి, దొనికెల మల్లయ్య, నాయకులు కక్కెర్ల సదానందం, దిలీప్‌రావు తదితర నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## భారత రాజ్యాంగ పరిరక్షణ మనందరి బాధ్యత గ్రామస్తులతో ప్రతిజ్ఞ చేయించిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

రాయపర్తి ప్రభాతవార్త మార్చి 2

గ్రామస్థులతో ప్రతిజ్ఞ చేపించిన పాలకుర్తి శాసన సభ్యురాలు శ్రీమతి యశస్విని రెడ్డి. దేశ ప్రజలందరూ భారత రాజ్యాంగ పరిరక్షణలో భాగస్వామ్యమవ్వాలి. రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి పౌరుడి పై ఉంది.ఈ ఉద్దేశ్యంతో, ఏఐసీసీ మరియు పీసీసీ ఆదేశాల మేరకు రాయపర్తి మండలం కాట్రపల్లి గ్రామం నుండి బురహాన్ పల్లి గ్రామం వరకు "జై బాపు, జై భీమ్, జై సంవిధాన్" రాజ్యాంగ పరిరక్షణ సన్నాహ సమావేశం మరియు పాదయాత్ర కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమాన్ని పాలకుర్తి శాసనసభ్యురాలు గౌరవనీయ శ్రీమతి యశశ్విని రెడ్డి. మరియు వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు శ్రీమతి ఎర్రబెల్లి స్వర్ణ ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభించారు.పాదయాత్ర కాట్రపల్లి గ్రామం నుండి భురహాన్ పల్లి వరకు కొనసాగగా, ప్రజలు, మహిళలు కోలాట నృత్యాలతో ఘన స్వాగతం పలికారు. కిలోమీటర్ల మేర సాగిన ఈ పాదయాత్ర "భారత రాజ్యాంగాన్ని పరిరక్షించుకుందాం, దేశాన్ని పరిరక్షించుకుందాం" అనే నినాదాలతో విజయవంతంగా ముగిసింది.ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశశ్విని రెడ్డి మాట్లాడుతూభారత రాజ్యాంగ అమలుకు 75 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా, పార్లమెంట్ సాక్షిగా కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా అంబేద్కర్‌ను అవమానించే విధంగా చేసిన వ్యాఖ్యలకు నిరసనగా జై బాపు, జై భీమ్ కార్యక్రమం నిర్వహిస్తున్నామని తెలియజేశారు. రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన నాటి నుంచి చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు తెలియజేయాలన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయాన్ని సాధించేందుకు రాజ్యాంగ పరిరక్షణ కార్యక్రమాన్ని సమర్థవంతంగా ఉపయోగించుకోవాలని పిలుపు నిచ్చారు.చేతిలో గాంధీ, అంబేద్కర్ చిత్ర పటం పట్టుకొని పాదయాత్రలో పాల్గొన్న ప్రజలందరికీ ఎమ్మెల్యే గారు కృతజ్ఞతలు తెలియజేశారు. భారత రాజ్యాంగం ప్రపంచంలోనే ఆదర్శంగా నిలిచిన గొప్ప రాజ్యాంగమని, దానిని పరిరక్షించాల్సిన బాధ్యత ప్రతి పౌరుడిపైనా ఉందని గుర్తు చేశారు. రాజ్యాంగ పరిరక్షణకు అన్ని వర్గాల ప్రజలు ముందుకు రావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, బ్లాక్ మండల నాయకులు, స్థానిక ప్రజలు, వివిధ గ్రామ శాఖ అధ్యక్షులు, యువజన నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## జాగా ఉండి.... డబ్బుల్లేనోళ్ళు .. ఇందిరమ్మా !పునాదెలా నిర్మించాలి !

(పరకాల ప్రభాత వార్త)

వయసులో ఉన్న సమయంలో కాయ కష్టం చేసి సొంతింటి కలలు కన్నారు. పైసా పైసా కూడా పెట్టి ఇల్ల అడుగు జాగా తీసుకున్నారు. దిన దినం అవసరాలు, కుటుంబ భారంతో చేసిన కాయ కష్టం కుటుంబ పోషణకే సరిపోనీ పరిస్థితి. ఇందిరమ్మ ఇల్లు వచ్చిందనే సంతోషం కన్న పునాదులు నిర్మించుకుంటే మొదటి విడతగా రూ లక్ష తక్షణమే విడుదల చేస్తామని ప్రభుత్వం మెలిక పెట్టడంతో నిరుపేదలకది శరా ఘాతంగా పరిణమించింది. చేతిలో చిల్లి గవ్వలేని తాము ఇల్లు నిర్మించుకోవాలని తర్జన పర్జనకు లోన వుతున్నారు. పునాది నుండి పై కప్పు దాకా ఇంటి నిర్మాణానికి ప్రభుత్వమే పునాదుల నిర్మాణానికి ముందస్తుగానే నిధులు విడుదల చేయాలని అభాగ్యులు కోరుతున్నారు. ఎవరిని అడిగిన అప్పు ఇచ్చే పరిస్థితి లేదని తిరస్కరిస్తున్నారు. అలాంటి దుర్భర పరిస్థితులలో ఇంటి నిర్మాణ పనులు ప్రారంభం చేయడం సాధ్యమయ్యే పని కాదని వాపోతున్నారు. ఖాళీ స్థలంలో ప్రభుత్వమే ఇందిరమ్మ ఇల్లు నిర్మించి ఇవ్వాలని అభ్యర్థిస్తున్నారు. గత టిఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన డబుల్ బెడ్ రూమ్ పథకముల ఖాళీ జాగాలో ఇల్లు నిర్మించి ఇవ్వాలని పలువురు కోరుతున్నారు. అలాంటి నిర్ణయం తీసుకొని పక్షంలో ఇందిరమ్మ ఇల్లు పథకం నీరు గారి పోయే అవకాశాలు మెండుగా కనిపిస్తున్నాయి. ప్రజా పాలన గ్రామసభల్లో ఎంపికైన లబ్ధిదారులకు సొంత ఇంటి కల నెరవేరేలా ప్రభుత్వం నిర్ణయం తీసుకోకపోతే పథకం వ్యర్థంగా మిగిలిపోయేలా ఉందని పలువురు అభిప్రాయ పడుతున్నారు.

## బాలల గ్రంథాలయానికి పుస్తకాలను అందచేసిన ఉపాధ్యాయురాలు సుమలత

ప్రభాతవార్త హన్మకొండ విద్యా విభాగం విద్య ఏప్రిల్ 2:

అంతర్జాతీయ బాలల పుస్తక దినోత్సవం సందర్భంగా బుధవారం నాడు పబ్లిక్ గార్డెన్ లోని బాలల గ్రంధాలయానికి ఉపాధ్యాయురాలు వెలిదండి సుమలత విలువైన పుస్తకాలను అందజేశారు. పిల్లల్లో పఠనాశక్తి శక్తిని కలిగించడం వారితోపాటు పెద్దల్ని కూడా బాలసాహిత్యం వైపు ఆకర్షించడం అంతర్జాతీయ బాలల పుస్తక దినోత్సవం లక్ష్యం. 1967 నుంచి



ఏటా ఏప్రిల్ 2న అంతర్జాతీయ బాలల పుస్తక దినోత్సవం జరుపుతున్నారు. బాలలకు ఉపయోగపడే పుస్తకాలను బుధవారం నాడు బాలల గ్రంధాలయం లైబ్రేరియన్ గడ్డం సమ్మయ్య కు సుమలత అందజేయడం జరిగినది. ఈ సందర్భంగా లైబ్రేరియన్ సమ్మయ్య మాట్లాడుతు విలువైన పుస్తకాలను గ్రంథాలయానికి అందజేసినందుకు అభినందిస్తూ, గ్రంథాలయాలకు పుస్తకాలను బహూకరించడం అనేది మంచి సంప్రదాయం అన్నారు. రాష్ట్రపతి అవార్డు గ్రహీత పరికిపండ్ల వేణు మాట్లాడుతు తల్లిదండ్రులు పిల్లలకు ఇవ్వగలిగిన అమూల్యమైన ఆస్తి మంచి పుస్తకం అన్నారు. పుస్తకం అమ్మలా లాలిస్తుంది, నాన్నలా ఆదరిస్తుంది, గురువులా తీర్చిదిద్దుతుంది, చదివే మెదళ్లకు పదును పెడుతుంది. కథల పుస్తకాలు పిల్లల్లో ఏకాగ్రత, సృజనాత్మకతను పెంపొందిస్తే, మహానుభావుల విజయ గాథలు, ఆత్మకథలు వ్యక్తిత్వ వికాసానికి దోహద పడతాయన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో దళిత బహుజన ఫ్రంట్ జిల్లా అధ్యక్షులు మాదాసి సురేష్, ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ మెంబర్ చుంచు రాజేందర్, ప్రముఖ న్యాయవాది కలకోటి మహేందర్, సామాజిక కార్యకర్త గొడిశాల హరినాథ్, జిల్లా కార్యదర్శి చుంచు నరేష్ పాల్గొన్నారు.

## సజావుగా ముగిసిన పదవ తరగతి పరీక్షలు

వేలేరు ఏప్రిల్ 2 ప్రభాతవార్త.

వేలేరు మండలంలోని పదవ తరగతి పరీక్షలు నిర్వహిస్తున్న కేంద్రంలో



సజావుగా ముగిసిన పదవ తరగతి పరీక్షలు పిల్లలు వారి భవిష్యత్తు ఊహాగానాలతో బయటికి ఆనంద ఉత్సవాలతో బయటికి రావడం జరిగింది. భవిష్యత్తు కార్యక్రమాలను ఒకరు ఇండ్లకు తరలి వెళ్లారు. ఒకరి ఆటోగ్రాఫ్లు ఒకరు తీసుకోవడం. తిరిగి మళ్లీ ఎప్పుడు కలుస్తామో అని బాధను కూడా వెలిబుచ్చినట్టుగా అనిపించింది.

## ఆర్ట్స్ కళాశాల డిగ్రీ పరీక్షలు ప్రారంభం!

ఎడ్యుకేషన్ కేయూ, ఏప్రిల్ 2 ప్రభాతవార్త :

హనుమకొండ సుబేదారిలోని కాకతీయ విశ్వవిద్యాలయం ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల లో బిఏ, బీకాం, బీఎస్సీ నాలుగవ, ఆరవ సెమిస్టర్ పరీక్షలు బుధవారం నుండి ప్రారంభమయ్యాయి. పరీక్షల నిర్వాణ విధానాన్ని ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య. సుంకరి జ్యోతి, పరీక్షల నియంత్రణ అధికారి డాక్టర్ సుధీర్, అధ్యాపకుడు డాక్టర్ సాయి చరణ్ పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మాట్లాడుతూ డిగ్రీ సెమిస్టర్ పరీక్షల నిర్వహణలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని చర్యలు చేపట్టామని, పరీక్షలు రాసే విద్యార్థులకు అన్ని రకాల మౌలిక వసతులు కల్పించామన్నారు. ఈ పరీక్షలు మధ్యాహ్నం రెండు గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు నిర్వహించబడుతున్నాయని ప్రిన్సిపల్ జ్యోతి తెలిపారు.



## వరంగల్ లారీ ఓనర్స్ అసోసియేషన్ ధర్నా చేపట్టారు

వరంగల్ కలెక్టరేట్ ఏప్రిల్ 2 ప్రభాతవార్త :

వరంగల్ ఓరుగన్ను లారీ ఓనర్స్ అసోసియేషన్ నర్సంపేట రోడ్డు గొర్రెకుంట ధర్మారం ఉన్న లారీ యజమానులు అందరూ తిజూతినిత్ర ( వి దీ ళి ) ఫెర్టిలైజర్ సంస్థ ముందు రోడ్డుపై లారీలను ఆపి ధర్నా చేయడం జరిగింది. ఈ ధర్నాలో సుమారు 100 మంది లారీ యజమానులు పాల్గొన్నారు.ఓరుగల్లు లారీ ఓనర్స్ అసోసియేషన్ లో గత తొమ్మిది నెలల నుండి ఎన్నికలు జరగనివ్వకుండా లారీ అసోసిషన్లో అనేక సమస్యలతో సతమతమవుతూ అసోసియేషన్ కు చెందిన 20 మంది లారీ యజమానులు ఎన్నికలు నిర్వహిస్తే ఓడిపోతామన్న ఉద్దేశంతో ఓరుగల్లు లారీ అసోసియేషన్ లో ఉన్నటువంటి వారికి సంబంధించిన లారీలను తీసుకొని వేరే అసోసియేషన్ పెట్టుకుంటామని లారీలు తీసుకొని గత 30వ తారీకు రోజున వెల్లి వీరికి గల స్థానికంగా ఉన్న నాయకుల అండదండతో కాంట్రాక్టర్లకు ఫోన్లు చేసి బెదిరించి మా యూనియన్ కు రావలసిన లోడ్లను ఈ 20 మందికి ఇచ్చి ఎక్కువ మోతాదులో దీనిపై ఆధారపడి జీవనం సాగిస్తున్న లారీ యజమానుల పొట్ట కొట్టి వారికి ఈరోజు వ్యాగిన్ వస్తే లారీ అసోసియేషన్ కు చెప్పవలసిన ఫెర్టిలైజర్ లోడ్లను ఈ 20 మందికి చెప్పి సుమారు 250 లారీలు ఉన్న లారీ యజమానులను నానా ఇబ్బందులు పెడుతుంటే ఈరోజు వారి లారీలు లోడ్లు నింపుకొని వస్తుంటే ఆవేజ్ ఫెర్టిలైజర్ లిమిటెడ్ నర్సంపేట రోడ్డు గొర్రెకుంట ధర్మారం వద్ద లారీలను ఎక్కడికక్కడే ఆపివేసి ధర్నా చేశారు అంతలోనే పోలీసులు వచ్చి నచ్చచెప్పి మేము మాట్లాడతాము అని తెలిపారు ఈ ఒక్క పూటకు ఆగండి అని వాళ్ళు మాకు చెప్పారు కావున దీని మీడియా ద్వారా మేము తెలియజేసేది ఏమనగా గత తొమ్మిది నెలల నుండి అధికార నాయకులు మేము వారితో పార్టీలో పని చేయలేదన్న ఉద్దేశంతో మమ్ములను గత తొమ్మిది నెలల నుండి నానా ఇబ్బందులకు గురి చేస్తున్నారు కావున పత్రిక ద్వారా దయచేసి మా సమస్యను అర్థం చేసుకొని ఎవరైనా మాకు సహాయం చేస్తారు మా జీవితాలు బాగు చేస్తారని పత్రిక ద్వారా కోరుతున్నాము. ఈ కార్యక్రమంలో ఓరుగల్లు లారీ ఓనర్స్ అసోసియేషన్ మరియు లారీ యజమానులము పాల్గొన్నారు

## వేగవంతంగా సన్నబియ్యం పంపిణీ

### కేంద్రాలను ప్రారంభించిన ప్రణవ్..

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం భారతదేశంలో మరెక్కడ లేని విధంగా దారిద్రరేఖకు దిగువన ఉన్న పేద, మధ్యతరగతి ప్రజలందరికి దొడ్డుబియ్యాన్ని పక్కనపెట్టి, ప్రజలు మూడు పూటల భోజనం చేయాలన్న సదుద్దేశంతో రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ప్రజల కోసం ఉగాది పర్వదినాన ప్రారంభించిన సన్నబియ్యం పంపిణీ పథకాన్ని హుజురాబాద్ నియోజకవర్గంలోని ఐదు మండలాల పరిధిలో గ్రామాగ్రామాన శరవేగంగా పంపిణీ చేస్తున్నట్లు ప్రణవ్ బాబు అన్నారు. బుధవారం జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని కేశవపూరంలో సన్నబియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించగా, మండలంలోని మడిపల్లి, వావిలాల, హుజురాబాద్ మండలంలోని పోతిరెడ్డిపేట గ్రామాలలో సన్నబియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మడిపల్లిలో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజాసంక్షేమానికి కట్టుబడి ఉందని, ఉచిత సన్నబియ్యం పథకం ద్వారా ప్రభుత్వంపై యేట 23వందల కోట్ల పైచిలుకు భారం పడుతుందని, అయినప్పటికి ప్రజాసంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని, ఎన్నికల మ్యానిఫెస్టోలో పెట్టిన ప్రతి అంశానికి కట్టుబడి ఉందని ప్రణవ్ అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దేశిని కోటి, పొనగంటి మల్లయ్య, గూడెపు సారంగాపాణి, మొలుగూరి సదయ్య, బొంగోని వీరన్న, ఎర్రబెల్లి రాజేశ్వర్‌రావు, సుంకరి రమేష్, సాయిని రవి, పాతకాల అనిల్, అంబాల రాజు, ఎర్రం సతీష్ రెడ్డి, రావికంటి రాజులతో పాటు మహిళలు వందలాది మంది కాంగ్రెస్ కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## శ్రీరామనవమి ఉత్సవాలకు మున్సిపల్ నిధులతో ఉత్సవాలను ఏర్పాటు చేయండి

హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:

ఈనెల 6వ తేదీ ఆదివారం రోజున హుజురాబాద్ పట్టణంలో జరిగే శ్రీరామ నవమి ఉత్సవాలకు మున్సిపాలిటి ఆధ్వర్యంలో నిధులు మంజూరు చేస్తూ ఏర్పాట్లు చేయాలని మున్సిపల్ కమిషనర్ కే. సమ్మయ్యకు టిఆర్ఎస్ నాయకులు, మాజీ కౌన్సిలర్లు వినతి పత్రం అందజేశారు. ప్రతి ఏడాది మాదిరిగానే శ్రీరామనవమి ఉత్సవాలను విజయవంతంగా నిర్వహించడానికి ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఉండేందుకు అన్ని ఏర్పాట్లు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు ప్రతాప తిరుమల్ రెడ్డి, తోట రాజేంద్రప్రసాద్, అపరాధ ముత్యం రాజు, నాయకులు గందె శ్రీనివాస్, అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డికి రుణపడి ఉంటాం

### కాంగ్రెస్ పార్టీ అద్యక్షులు అంబాల రమేష్

ప్రభాత వార్త ఎల్కతుర్తి

మండలములోని ఇంద్రనగర్ గ్రామములో ఉచిత సన్నబియ్యం పంపిణీలో హాజరై మాట్లాడుతూతెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఉచిత సన్న బియ్యం పంపిణీ కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర



ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి రాష్ట్ర పౌర సరఫరా శాఖ మంత్రివర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి రాష్ట్ర రవాణా శాఖ మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ గౌడ్ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి వర్యులు బట్టి విక్రమార్క ఆదేశాల మేరకు చౌక ధరల దుకాణం దగ్గర ఉచిత సన్న బియ్యం పంపిణీ చేశామని గ్రామ శాఖ అద్యక్షులు ఆంబలా రమేష్ అన్నారు ఈ కార్యక్రమములో అధ్యక్షులు అంబాల రమేష్ తో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు కడారి సుధాకర్ బొంకురి రమేష్(ఢిల్లీ) కడారి ఎల్లయ్య కడారి మహేష్ శంకనపల్లి చంద్రం మాడుగుల నరసయ్య మహిళా కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## లాభాల బాటలో ది కరీంనగర్ సహకార కేంద్ర బ్యాంక్....

ప్రభాత వార్త ఎల్కతుర్తి

మండల కేంద్రంలో ఉన్న ది కరీంనగర్ సహకార బ్యాంక్ 2024 25



ఆర్థిక సంవత్సరం లో ఎల్కతుర్తి బ్రాంచి ఒక కోటి నలభై లక్షలు రూ లాభాలు వచ్చిందని. కరీంనగర్ జిల్లా బ్యాంకు వందకోట్ల 20 లక్షల లాభాలు రావడం జరిగింద నీ దీనికిగాను బుధవారం రోజున ఎల్కతుర్తి బ్రాంచ్ లో బ్రాంచ్ మేనేజర్ స్రవంతి కేక్ కట్ చేసి అభినందనలు తెలిపినారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ శ్రీపతి రవీందర్ గౌడ్ ఫీల్డ్ ఆఫీసర్ ప్రవీణ్ సొసైటీ సీఈఓ తిరుపతి బ్యాంక్ అధికారులు సురేష్ అశోక ఖాతాదారులు పాల్గొన్నారు.

## రజితోత్సవ సభను విజయవంతం చేయండి

### బి ఆర్ ఎస్ పార్టీ పిలుపును ఇచ్చిన మండల ఇంచార్జ్ ఇటబోయిన భూపతి రాజు వేలేర్

ఏప్రిల్ 2 ప్రభాతవార్త.

ఈనెల 27న వరంగల్లో జరిగే టిఆర్ఎస్ పార్టీలో జరిగే రజితోత్సవ మహాసభలను విజయవంతం చేయాలి మండల ఇంచార్జ్ ఇటపోయిన భూపతి రాజు టిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలకు పిలుపునిచ్చారు వేలేరు మండలంలోని గ్రామం మల్లీ కుదుర్లలో చాడా సరిత నివాసంలో ఏర్పాటు చేసిన టిఆర్ఎస్ పార్టీ కార్యకర్తల సన్నాహక ఈ సందర్భంగా టిఆర్ఎస్ పార్టీ ఆవిర్భవించిన 25 వసంతాల సందర్భంగా రజితోత్సవ మహాసభలను వరంగల్లో జరగనున్న నేపథ్యంలో వేలేరు మండలంలోని టిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు శ్రేణులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయగలరని కోరారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ శ్రేణులు కాగిత మాధవరెడ్డి మేకల రవి జానీ గోవింద సురేష్ తదితరులు పాల్గొన్నారు



## రాజీవ్ యువ వికాసం పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి

### జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి మేన శ్రీను

పరకాల ఏప్రిల్ 2 (ప్రభాత వార్త)

యువత స్వయం ఉపాధి కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన రాజీవ్ యువ వికాసం పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి మేన శ్రీను తెలిపారు. బుధవారం పరకాల మండల పరిషత్ కార్యాలయం లో ఏర్పాటు చేసిన హెల్ప్ డెస్క్ ను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేసి ఎంపీడీఓ పెద్ది ఆంజనేయులు అభినందించారు. ఈ సందర్భంగా శ్రీను మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న రాజీవ్ యువ వికాసం పథకం ద్వారా ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనారిటీ, ఈబీసీ,ఈ డబ్ల్యూ ఎస్ వర్గాలకు చెందిన నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి అవకాశాలు కల్పించనున్నట్లు తెలిపారు. అర్హులైన అభ్యర్థులు ఓబి ఎంఎంఎస్ పోర్టల్ ద్వారా ఆన్‌లైన్ దరఖాస్తు చేసుకోవాలన్నారు. పథకాల వివరాలు పోర్టల్‌లో పొందుపర్చబడినందున, దరఖాస్తుదారులు జాగ్రత్తగా పరిశీలించి తమ అర్హతకు అనుగుణంగా పథకాన్ని ఎంచుకోవాలన్నారు.ఈ పథకానికి గ్రామీణ ప్రాంతాల్లో ఆదాయం రూ.1.50 లక్షల లోపు, పట్టణ,మున్సిపాలిటీల్లో రూ.2.00 లక్షల లోపు ఉండా లన్నారు.వ్యవసాయేతర పథకాలకు 2155 సంవత్సరాలు, వ్యవసాయ సంబంధిత పథకాలకు 2160 సంవత్సరాలు వయస్సు పరిమితిగా ఉండగా, ఒక రేషన్ కార్డు కలిగిన కుటుంబంలో ఒక్కరికి మాత్రమే దరఖాస్తు చేసే అర్హత ఉంటుందని తెలిపారు. ఒంటరి మహిళలు, వితంతువులు, వికలాంగులకు ఈ పథకం అమలులో ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వబడుతుందని అన్నారు. దరఖాస్తుదారులు ఆధార్ కార్డు,రేషన్ కార్డు, ఆదాయ ధృవీకరణ పత్రం,కుల ధృవీకరణ పత్రం, పాన్ కార్డు,పాస్‌పోర్ట్ సైజు ఫోటో, వ్యవసాయ సంబంధిత పథకాల కోసం పట్టా పాసు పుస్తకం, దివ్యాంగుల కోసం సదరం, దరఖాస్తుదారుని మొబైల్ నంబర్ వంటి అవసరమైన ధృవపత్రాలు ఉండాలని సూచించారు. స్వయం ఉపాధికి ప్రభుత్వ రాయితీతో పాటు బ్యాంకు రుణం అందుబాటులో ఉంటుందని తెలిపారు. యూనిట్ ధర 50వేల రూపాయల లోపు ఉంటే 100 శాతం రాయితీ, రూ.50 వేల ఒక్క రూపాయి,1లక్ష రూపాయల వరకు 90శాతం రాయితీ, 10శాతం బ్యాంకు రుణం,1 లక్ష నుండి 2లక్షల రూపాయల వరకు 80 శాతం, రాయితీ, 20 శాతం బ్యాంకు రుణం, 2 లక్షల నుండి 4 లక్షల రూపాయల వరకు 70శాతం రాయితీ, 30శాతం బ్యాంకు రుణం లభిస్తుందని తెలిపారు. మైనర్ ఇరిగేషన్ పథకాల కోసం బ్యాంకు రుణం లేకుండా 100 శాతం రాయితీ అందుబాటులో ఉంటుందని తెలిపారు. దరఖాస్తును ఓబిఎంఎంఎస్ పోర్టల్ నుంచి డౌన్‌లోడ్ చేసుకుని అవసరమైన ధృవపత్రాలతో మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారికి లేదా మున్సిపల్ కమిషనర్ కు సమర్పించాలన్నారు. మండల పరిషత్ కార్యాలయానికి తొలి సారి వచ్చిన డీఆర్డీఓను పరకాల మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయ, ఈజీఎస్ సిబ్బంది పుష్పగుచ్ఛం అందజేసి శాలువతో ఘనంగా సన్మానించారు .ఈ కార్యక్రమంలో పరకాల ఆర్డీవో డాక్టర్ కే నారాయణ డిఆర్డీఓ ఏఎ శ్రీనివాస్ రెడ్డి పర్యవేక్షకులు శైలశ్రీ ఏపీఓ ఇందిర పాల్గొన్నారు.



## రజిని కుమార్ కుటుంబానికి పార్టీ అండగా ఉంటుంది

హసన్ పర్తి, ఏప్రిల్ 2, ప్రభాతవార్త.

హసన్ పర్తి మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు బండి రజని కుమార్ కుటుంబానికి అన్నివేళలా పార్టీ ఎండగా ఉంటుందని మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి పేర్కొన్నాడు. ఇటీవల అనారోగ్యంతో మరణించిన బండి



రజనీకుమార్ మాతృమూర్తి బండి సారమ్మ చిత్రపటానికి బుధవారం నివాళులర్పించిన అనంతరం ఆయన మాట్లాడారు. రజనీ కుమార్ తెలంగాణ ఉద్యమం మొదటి నుంచి పార్టీ కార్యక్రమాలను దిగ్విజయంగా నిర్వహించిన సందర్భాలను ఆయన గుర్తు చేసుకున్నారు. రజిని కుమార్ శించిన వారిలో సుదర్శన్ రెడ్డి వెంట స్థానిక సంస్థల ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి, తక్కల్లపల్లి రవీందర్ రావు, కేతిరెడ్డి వాసుదేవ రెడ్డి, వై సతీష్ రెడ్డి, బుల్లి కొండ వీరేందర్, నయీమ్, రవి, బి ఆర్ ఎస్ వి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శరత్, కేయూ అధ్యక్షులు శరత్, ఇంచార్జ్ జెట్టి రాజేందర్ తదితరులు ఉన్నారు.

## రాయపర్తి మండలంలో కొలనపల్లి గ్రామంలో వాటర్ షెడ్ యాత్ర ప్రారంభోత్సవం

### కార్యక్రమంలో పాల్గొని ప్రారంభించిన పాలకుర్తి శాసన సభ్యులు శ్రీమతి యశస్విని రెడ్డి

.రాయపర్తి ఏప్రిల్ 2 (ప్రభాత వార్త)

.రాయపర్తి మండలంలోని కొలనపల్లి గ్రామంలో వాటర్ షెడ్ యాత్ర ప్రారంభోత్సవ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో పాలకుర్తి శాసనసభ్యురాలు గౌరవనీయ శ్రీమతి యశస్విని రెడ్డి గారు ముఖ్య అతిథిగా పాల్గొని యాత్రను ప్రారంభించారు..పాఠశాల ప్రాంగణంలో మొక్కలు నాటిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి గారు..పర్యావరణ పరిరక్షణ భాగంగా పాఠశాల ప్రాంగణంలో మొక్కలు నాటిన ఎమ్మెల్యే గారు, విద్యార్థులకు పచ్చదనాన్ని అందించాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ.. వాతావరణ సమతుల్యత నీటి సంరక్షణ మాత్రమే కాకుండా పర్యావరణ పరిరక్షణ కూడా ఎంతో కీలకమని, మొక్కలు నాటడం ద్వారా వాతావరణ సమతుల్యత సాధించవచ్చని వివరించారు..పరిశుభ్రత మరియు ఆరోగ్యం: పాఠశాల పరిసరాలను హరితమయంగా మార్చడం ద్వారా విద్యార్థులకు ఆరోగ్యకరమైన వాతావరణం అందించవచ్చని తెలిపారు..

నీటి సంరక్షణ ప్రాధాన్యత:

భూసారం పెంపొందించి వ్యవసాయాన్ని మెరుగుపరిచే లక్ష్యంతో వాటర్ షెడ్ ప్రాజెక్టులను ముందుకు తీసుకెళ్లడం ఎంతో అవసరమని పేర్కొన్నారు..ప్రజల భాగస్వామ్యం: ప్రతి గ్రామంలో ప్రజల సహకారంతో నీటి వనరులను సమర్థవంతంగా వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు..చెట్ల పెంపకం: మొక్కలు నాటడం ద్వారా భవిష్యత్ తరాలకు మంచి పర్యావరణాన్ని అందించవచ్చని, ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని సూచించారు..1079 మంది లబ్ధిదారులకు వడ్డీలేని రుణాలు – రూ. 2 కోట్లు 9 లక్షల 27 వేల చెక్కుల పంపిణీ..రాయపర్తి మండలంలోని మహిళలకు ఆర్థిక సహాయంగా 1079 మంది లబ్ధిదారులకు వడ్డీలేని రుణాలను రూ. 2 కోట్లు 9 లక్షల 27 వేల చెక్కుల రూపంలో అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి గారు మాట్లాడుతూ.. స్వయం సహాయ సంఘాల (శీజీట్బి) అభివృద్ధికి మద్దతు: గ్రామీణ ప్రాంతాల్లో మహిళల ఆర్థిక స్థితిగతులను మెరుగుపరిచేందుకు వడ్డీలేని రుణాలు అందించడం ముఖ్యమని పేర్కొన్నారు..

ఆర్థిక స్వావలంబన:

స్వయం సహాయ సంఘాల ద్వారా మహిళలు స్వయం సమృద్ధి సాధించేందుకు ఈ రుణాలు ఎంతగానో ఉపయోగపడతాయని తెలిపారు..వ్యాపార, ఉపాధి అవకాశాలు: లబ్ధిదారులు ఈ నిధులను వ్యాపారం లేదా ఇతర స్వయం ఉపాధి అవకాశాల కోసం సద్వినియోగం చేసుకోవాలని సూచించారు..సహకారం మరియు ప్రోత్సాహం: ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల గురించి మహిళలకు అవగాహన పెంచడం, వీటిని సమర్థవంతంగా వినియోగించుకోవడం ఎంతో అవసరమని సూచించారు..ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, అధికారులు, గ్రామ పెద్దలు, రైతులు, విద్యార్థులు, వివిధ శాఖల అధికారులు, యువ నాయకులు పాల్గొని, పర్యావరణ పరిరక్షణ, నీటి సంరక్షణ, మహిళా సాధికారతపై అవగాహన కల్పించారు..



## పేదలకు సన్నబియ్యం పంపిణీ చారిత్రాత్మక నిర్ణయం

### 14వ వార్డు మాజీ కౌన్సిలర్ మార్క ఉమాదేవి రఘుపతి గౌడ్

పరకాల ఏప్రిల్ 2 (ప్రభాత వార్త)

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా దేశ చరిత్రలోనే మొదటిసారి రేషన్ కార్డు కలిగిన ప్రతి ఒక్కరికి సన్న బియ్యం పంపిణీ చారిత్రాత్మక నిర్ణయమని పరకాల మున్సిపల్ 14వ వార్డు మాజీ కౌన్సిలర్ మార్కా ఉమాదేవి రఘుపతి గౌడ్ అన్నారు. బుధవారం 14వ వార్డులోని రేషన్ దుకాణంలో సన్న బియ్యం పథకాన్ని మైనార్టీ సెల్ మాజీ అధ్యక్షుడు



మమ్మద్ అలీ అధ్యక్షతన ప్రారంభించారు. తొలుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు, పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించారు. అనంతరం మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీసుకున్న నిర్ణయాన్ని యావత్ తెలంగాణ ప్రజలు హర్షిస్తున్నారని నాడు ఇందిరాగాంధీ ఆహార భద్రత చట్టం తీసుకువచ్చి ప్రజా పంపిణీ వ్యవస్థను పటిష్టం చేశారని, నేడు రాష్ట్ర ప్రభుత్వం కూడా అదే బాటలో సన్న బియ్యం పంపిణీ చేసి ప్రజల మనలను పొందుతుందన్నారు .పేదలు తినే సన్న బియ్యం మీద రాజకీయం చేసే బిజెపి బీఆర్ఎస్ పార్టీలు వారి ప్రభుత్వాలు ఉన్నప్పుడు ఎందుకు పంపిణీ చేయలేదో ప్రజలకు చెప్పాలన్నారు. బిజెపి నాయకులు దేశవ్యాప్తంగా ఈ పథకాన్ని అమలు చేసే విధంగా ప్రధానమంత్రి మోడీని కోరాలని డిమాండ్ చేశారు. సమీప భవిష్యత్తులో తొమ్మిది రకాల నిత్యావసర సరుకులను కూడా ప్రజా పంపిణీ వ్యవస్థలో రేషన్ డీలర్ల ద్వారా అందించే కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం తీసుకోబోతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో 14 వ వార్డు ఇందిరమ్మ కమిటీ సభ్యులు అమీనా,కొక్కిరాల స్వాతి,విజయ్,అశోక్, ఎండి నజియ,పాల్గొన్నారు.

## హెచ్ సి యు భూముల జోలికొస్తే ఊరుకునేది లేదు.

### బిఆర్ఎస్వి రాష్ట్ర నాయకులు కొమ్ముల శివ.

శాయంపేట, ఏప్రిల్ 2, (ప్రభాతవార్త)

హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూముల జోలికొస్తే ఊరుకునేది లేదని బిఆర్ఎస్వి రాష్ట్ర నాయకులు కొమ్ముల శివ అన్నారు. బుధవారం బిఆర్ఎస్వి ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్ కూడలి వద్ద ఆ సంఘం నాయకులతో కలిసి నిరసన కార్యక్రమం చేపట్టారు.ఈ సందర్భంగా కొమ్ముల శివ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూములను ప్రైవేట్ కార్పొరేటు కంపెనీలకు అప్పచెప్పే ప్రయత్నం చేస్తున్నారన్నారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం సెంట్రల్ యూనివర్సిటీ , భూముల అమ్మకం ఆలోచన మానుకొని హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ విద్యార్థులకు క్షమాపణలు చెప్పి ఆ భూముల జోలికి వెళ్లకుండా ఉండాలన్నారు. లేదంటే రాష్ట్ర వ్యాప్తంగా ఉన్నటువంటి అన్ని యూనివర్సిటీలలో జిల్లా కేంద్రాలలో పెద్ద ఎత్తున ఉద్యమాలు చేస్తామని ఈ సందర్భంగా వారు రాష్ట్ర ప్రభుత్వాన్ని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారిని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు మైలారం గ్రామం మాజీ సర్పంచ్ అరికెళ్ల ప్రసాద్, కూతాటి రమేష్, బిఆర్ఎస్ యూత్ జిల్లా నాయకులు పెద్దిరెడ్డి కృష్ణారెడ్డి బిఆర్ఎస్వి జిల్లా నాయకులు, అరికిల్ల వెంకట్, తట్ల సాయి, దైనంపల్లి రాజేష్, శశి మెందు నితిన్ పాల్గొన్నారు.



## అంగన్వాడి సెంటర్లకు జల దానం....

ప్రభాత వార్త ఏల్కతుర్తి

మండలంలోని దామెర గ్రామంలో ఇటీవల మృతి చెందిన సాతురి పాపవ్వా జ్ఞాపకార్థం వారి కుమారులు సాతురి రాజమోళి సాతురి చంద్రమోళి ఆధ్వర్యంలో మంచినీటి కుండాలను అంగన్వాడి పిల్లలకు దానం చేసినట్లు వారు తెలిపారు ఈ సందర్భంగా బాలవికాస కోఆర్డినేటర్లు మాట్లాడుతూ దానాలలో మహాదానం అన్నదానం నీటి దానం చేయడము మంచిదని అన్నారు ఈ కార్యక్రమంలో రమా, రూప అంగన్వాడి టీచర్ ప్రేమలత. ఆయా లలిత పిల్లలు మరియు తల్లులు ఉన్నారు..